


# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 183 | వెల : 4 | గురువారం 19 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# పీఎం-కిసాన్ 20వ ఇన్‌స్టాల్‌మెంట్

## ఖాతాల్లో డబ్బులు పడాలంటే ఇలా చేయాల్సిందే..

**న్యూ ఢిల్లీ :** దేశంలోని రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన . రైతులకు పంట పెట్టుబడి సహాయాన్ని అందించేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్రం ఈ పథకానికి రూపకల్పన చేసింది. ఏడాదికి ఆరు వేల రూపాయలను రైతుల ఖాతాలో వేస్తోంది. విడతకు రూ.2 వేలు చొప్పున ఏడాదిలో మూడు సార్లు అందిస్తోందిఇప్పటి వరకు 19 విడతల్లో రూ.2 వేల చొప్పున కోట్లాది మంది రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఇక, 20వ విడత పీఎం-కిసాన్ నిధుల విడుదలకు సమయం ఆసన్నమైంది. ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో రైతుల ఖాతాల్లో డబ్బులు వేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఇప్పటివరకు 20వ విడత పీఎం-కిసాన్ నిధుల విడుదల తేదీ గురించి అధికారిక ప్రకటన రాలేదు. అయితే



జూన్ 20వ తేదీన రైతుల ఖాతాల్లోకి 20వ విడత పీఎం-కిసాన్ నిధులు జమ అవుతాయని సమాచారం.మరి, ఈ 20వ విడత పీఎం-కిసాన్ నిధులు అందుకోవాలంటే రైతులు తప్పనిసరిగా రెండు పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. అందులో మొదటిది తప్పనిసరిగా ఇ-కేవైసీ పూర్తి చేసి ఉండడం. రెండోది బ్యాంక్ ఖాతాతో ఆధార్ నంబర్ లింక్ చేసుకుని ఉండడం. ఈ రెండు పనులు పూర్తి చేయడంలో విఫలమైతే పీఎం-కిసాన్ డబ్బులు అందుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. కాబట్టి, సాధ్యమైనంత త్వరగా ఈ రెండు పనులను పూర్తి చేసుకోవాలని రైతులకు అధికారులకు సూచిస్తున్నారు.

# మీ శ్రమ నాకు తెలుసు

## : డిప్యూటీ సీఎం భట్టి

**ఖమ్మం,:** విద్యుతసిబ్బంది పడిన శ్రమను తాను కళ్లారా చూశానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కఅన్నారు. బుధవారం ఖమ్మంలో ఎలక్ట్రికల్ అంబులెన్స్‌లను ఆయన, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వరదలు వచ్చిన సమయంలో ధైర్య సాహసాలతో విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి అప్పటికప్పుడు స్తంభాలు ఎక్కి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని గుర్తు చేశారు. అప్పుడే వారి శ్రమను తాను కళ్లారా చేశానని పేర్కొన్నారు.విద్యుత్ ఉద్యోగులకు రూ.కోటిల బీమా ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి నిత్యం శ్రమిస్తూనే ఉంటానని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.కోటి బీమా చేయించామని తెలిపారు. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని



కొందరు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని అన్నారు. ముందుచూపుతో ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయగలిగేది కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. గత ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి కోసం ఏ పరిశ్రమను నెలకొల్పిన దాఖలాలు లేవని, తాము అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్లతో పంప్డ్ స్టోరేజీ, సోలార్ ప్రాజెక్టులన ఏర్పాటు చేశామని అన్నారు.

# ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి ఢిల్లీ పర్యటనక వెళ్లనున్నారు. గురువారం ఢిల్లీలో ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్ తో రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి కీలక భేటీలో పాల్గొంటారని సమాచారం. అలాగే ఏఐసీసీ పెద్దలను కలిసి పెండింగ్ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవ చ్చింది. గురు, శుక్రవారాలు రెండు రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్నట్లు తెలియవచ్చింది. అలాగే పార్టీ అధిష్టానాన్ని, పలువురు కేంద్ర మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి కలుస్తారు.ఎన్‌జీవోను నడిపిస్తున్న టోనీబ్లెయిర్..టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ) అనే ఎన్‌జీవోను నడిపిస్తున్నారు. ఇది అనేక దేశాల్లో పనిచేస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తన భేటీలో టోనీబ్లెయిర్‌తో



పలు విషయాలపై చర్చించనున్నట్లు సమాచారం. కాగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూడా టోనీబ్లెయిర్‌తో సమావేశమవుతారని తెలియవ చ్చింది.చాలా సార్లు ఢిల్లీ పర్యటనకు ..రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఏడాదిన్నరలో చాలా సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్ళివచ్చారు. వివిధ సందర్భాల్లో అధిష్టానం పెద్దల్ని కలిసి మంతనాలు జరిపారు. కాగా ఈ మధ్య తాజాగా ఢిల్లీ వెళ్ళి వచ్చాక రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని ఆయనను దగ్గరగా గమనిస్తున్నారు అంటున్నారు. ఇంకా చెప్పాలంటే.. కొత్త బలం వచ్చినట్టు ఒదని, కాన్ఫిడెన్స్ లెవల్స్ కూడా పెరిగా యని చెప్పుకుంటున్నారు. గడిచిన 18 నెలలుగా.. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో ఎవరేం చేసినా.. ఏం మాట్లాడినా చూసీ ఉన్నారు. కేబినెట్ మంత్రుల మీద రకరకాల ఆరోపణలు వచ్చి నా.. అంత సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపిం చడంలేదు. కానీ, ఇప్పుడు ఆయన వైఖరి చూస్తుంటే.. అదంతా గతం. ఇక మీదట అలాంటివేవీ నడవవ్ అన్నట్టుగా ఉందని అనుకుంటున్నారు.

### 21న జేఎన్టీయూలో ఎప్ సెట్ అడ్మిషన్లపై పై అవగాహన సదస్సు




**హైదరాబాద్, జూన్ 18:** ఇంజినీరింగ్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నేపథ్యంలో విద్యార్థుల సందేహాలను తీర్చేందుకు ఈ నెల 21న కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో ఎప్ సెట్ పై అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి, జేఎన్టీయూలు సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించనున్నాయి. ఉదయం 10 గంటలకు సాయంత్రం వరకు ఈ సదస్సు కొనసాగుతుంది. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి ఈ సదస్సును ప్రారంభిస్తారని ఉన్నత విద్యామండ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తెలిపారు.

# గోల్కొండ బోనాలు

## వైభవంగా నిర్వహిస్తాం.

**హైదరాబాద్** మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్: ఆషాఢమాసంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభం కానున్న గోల్కొండ బోనాల ఉత్సవాలను ప్రభుత్వం తరుఫున ఘనంగా నిర్వహిస్తామని రవాణా శాఖామంత్రి హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం గోల్కొండ పోర్టులో జరిగిన కార్యక్రమంలో బోనాలపై పలు శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి తొలి బోనాల పండగ ప్రారంభమవుతుందని, ప్రభుత్వం తరుఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాలకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి) నిధులు కేటాయించారని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రముఖ దేవాలయాల అమ్మవార్లకు ప్రభుత్వం తరుఫున పట్టు వస్త్రాలను సమర్పిస్తామని మంత్రి తెలిపారు. నెలరోజుల పాటు జరిగే ఈ బోనాల ఉత్సవాల్లో గోల్కొండ కోటకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్నిశాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆయన



సూచించారు. మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు వారికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ శ్రీలత, గోల్కొండ బోనాల ఆలయ కమిటీ ఛైర్మన్ చంటిబాబు, ఫిష్ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, సౌత్‌వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్, తహసీల్దార్లు జ్యోతి, అహల్య, తదితరులు పాల్గొన్నారు

# ఆ ముక్క ట్రంప్ చెప్పాలె

## ప్రధానిని నమ్మేదెవరు..? : సంజయ్ రౌత్

**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్రమోదీ పై ఉద్ధవ్ థాకరే వర్గం శివసేనపార్టీ నాయకుడు సంజయ్ రౌత్ మరోసారి విమర్శలు గుప్పించారు. భారత్-పాకిస్థాన్ వివాదంలో థర్డ్‌పార్టీ జోక్యాన్ని అంగీకరించబోమని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్‌లో చెప్పినట్లు తాజాగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.దీనిపై సంజయ్ రౌత్ స్పందించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తన జోక్యంతోనే సద్దుమణిగాయని డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే 17 సార్లు చెప్పారని, లేదని ట్రంప్‌తో ప్రధాని ఫోన్‌లో చెప్పారంటే వ్యక్తంచేశారు. మోదీ తనతో మాట్లాడారు, భారత్-పాక్ వివాదంలో థర్డ్ పార్టీ జోక్యం వద్దన్నారు, ఈ అంశంపై ఇప్పటివరకు తాను చేసిన వ్యాఖ్యలను వాపస్ తీసుకుంటున్నాను అని ట్రంప్ చెప్పాలన్నారు.ప్రధాన మోదీ



మాటలను ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. భారత్-పాకిస్థాన్ వివాదంలో థర్డ్ పార్టీ జోక్యాన్ని భారత్ ఎన్నడూ అంగీకరించలేదని, ఇక ముందు కూడా అంగీకరించబోదని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఫోన్‌లో చెప్పారని, వారి మధ్య అరగంటపాటు ఫోన్ సంభాషణ జరిగిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

# రైతుల పక్షాన

## మరో పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం

**హైదరాబాద్ :** తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు.రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను



నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కార్యాచరణ పై చర్చించనున్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు.

### దేశంలో 6,483కి పడిపోయిన యాక్టివ్ కేసులు

# 113కి పెరిగిన మరణాలు

**న్యూ ఢిల్లీ,** దేశంలో కరోనా వైరస్ కేసులు తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా 300కిపైనే నమోదవుతున్న కేసులు ఇప్పుడు 200లోపే వెలుగు చూస్తున్నాయి. దీంతో క్రియాశీల కేసులు కూడా భారీగా తగ్గాయి.కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. గత 24 గంటల్లో 163 మందికి పాజిటివ్‌గా తేలింది.



అత్యధికంగా ఢిల్లీలో నిన్న ఒక్కరోజే 65 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత రాజస్థాన్‌లో 51 కేసులు వెలుగు చూశాయి. ప్రస్తుతం దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 6,483కి పడిపోయింది. అత్యధికంగా కేరళలో 1384 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1105, పశ్చిమ బెంగాల్‌లో 747, కర్ణాటకలో 653, ఢిల్లీలో 620 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. నిన్న ఒక్కరోజే కరోనా కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్రలో ఇద్దరు, ఢిల్లీ, కేరళలో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 113కి పెరిగింది.

# ప్రారంభమైన టెట్ పరీక్షలు




**హైదరాబాద్,** పాఠశాల విద్యాశాఖ నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష నేటి నుంచి ప్రారంభమయ్యాయి 30 వరకు నిర్వహించనున్న టెట్ పరీక్షకు పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల్లో 66 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, అన్ని ఏర్పాట్లు పూర్తచేశామని టీజీటెట్ చైర్మన్ర్‌పర్సన్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు.నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1బీ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 వరకు టెట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392 మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# తెరుచుకోని డోర్ 40 నిమిషాల

## పాటూ విమానంలోనే ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం

**ఛత్తీస్‌గఢ్** విమానాల్లో సాంకేతిక సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఢిల్లీ నుంచి రాయ్‌పూర్‌వచ్చిన ఇండిగో విమానం సమస్య తలెత్తింది. విమానం ల్యాండ్ అయినా డోర్ మాత్రం తెరుచుకోలేదు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో విమానంలో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం, పలువురు ప్రముఖులు ఉన్నట్లు తెలిసింది.ఇండిగో సంస్థకు చెందిన 6%జు%-6312 విమానం ఢిల్లీ నుంచి రాయ్‌పూర్ చేరుకుంది. రాయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యింది. అయితే, ల్యాండింగ్ అనంతరం సాంకేతిక సమస్య తలెత్తింది. విమానం తలుపు తెరుచుకోకుండా మొరాయించింది. దీంతో దాదాపు 40



నిమిషాల పాటు ప్రయాణికులు, సిబ్బంది అందులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలో విమానంలో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ ఛత్తీస్‌గఢ్ ఎమ్మెల్యే చతురి నాద్, మేయర్ మీనాల్ చౌబే ఉన్నారు. ఈ ఘటనతో విమానంలో గందరగోళ పరిస్థితి తలెత్తింది. ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# రేషన్ కార్డుదారులకు అలర్ట్

**హైదరాబాద్** తెలంగాణలో రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం.. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నసంగతి తెలిసిందే. ఈ ఏడాది నుంచే అనగా.. 2025 ఏప్రిల్ 1నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ సర్కార్ ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని పేద కుటుంబాలలోని ఒక్కో వ్యక్తికి.. నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల.. రాష్ట్రంలోని పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడమేకాక.. వాటి ధర కూడా గణనీయంగా దిగి వచ్చేందుకు అవకావం ఉందని ప్రభుత్వం భావించింది.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు.. రేషన్ ఒకేసారి ఇస్తున్నారు. మూడు నెలలకు కలిపి 18 కిలోల సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. మూడు నెలల రేషన్



ఒకేసారి ఇస్తుండటం వల్ల ఎక్కువ పరిమాణంలో సన్న బియ్యం పంపిణీ అవుతున్నాయి. అయితే కొందరు వ్యక్తులు వారి రేషన్ కార్డు ద్వారా వచ్చిన సన్న బియాన్ని అమ్ముకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో అధికారులు కీలక సూచనలు చేశారు. ఎవరైనా సన్నబియ్యం అమ్ముకుంటే.. వారి రేషన్ కార్డు రద్దు చేస్తాం అని తెలిపారు. ఖమ్మం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆ వివరాలు..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

**మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో జిల్లా ఎస్పీ సుధీర్**

## రాంనాథ్ కేకన్ ఆదేశాలు మేరకు పోలీస్ కళాజాత కార్యక్రమం నిర్వహించారు

**మహబూబాబాద్ జిల్లా** ఈ.. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ప్రజలు హాజరుకాగా మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. కురవి ఎస్ఐ సతీష్ పర్యవేక్షణలో జరిగిన ఈ..కార్యక్రమంలో కానిస్టేబుల్ లు కాశీరామ్, బాబు, కళాజాత సిబ్బంది పాల్గొన్నారు



# 'రైతు భరోసా'.. ఎల్లుండి వరకే ఛాన్స్!



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ) రైతులకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న రైతు భరోసా పథకాన్ని మరింత విస్తృతం చేసింది.ఇటీవల భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది. జూన్ 5 లోపు భూముల రిజిస్ట్రేషన్ పూర్తయిన వారు అర్హులుగా పరిగణించబడతారు. ఈ నిర్ణయం ద్వారా కొత్తగా భూములు పొందిన వర్గాలకు భారీగా లాభం చేకూరనుంది. దరఖాస్తు విధానం మరియు గడువురైతు భరోసా కోసం అర్హులైన వారు ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు కోసం సంబంధిత ఏఈవో వద్ద రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, బ్యాంక్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లతో కలిసి హాజరై, పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. అధికారికంగా నమోదు పూర్తయ్యే?టు వారికి పథకం కింద నిధులు అకౌంట్లలో జమ అవుతాయి. ఈ గడువు తరువాత కొత్త దరఖాస్తులు పరిగణలోకి తీసుకునే అవకాశాలు తగ్గే అవకాశం ఉంది ఇప్పటికే 3,902 కోట్లు జమఇప్పటికే రైతు భరోసా పథకం కింద 51.70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,902 కోట్లు జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆర్థిక స్థిరతను పెంచేందుకు తీసుకున్న కీలక చర్యగా చెబుతున్నారు. భవిష్యత్‌లో కూడా పథకం అమలు పారదర్శకంగా కొనసాగించేందుకు ప్రభుత్వం అవసరమైన మార్గదర్శకాలను రూపొందించనుంది. మరికొద్ది రోజులు మాత్రమే గడువు ఉండటంతో, అర్హులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# మూత్రశాలకు వెళ్తానన్నాడు రూ. 22 లక్షలు తీసుకుని పారిపోయాడు



**హుజూరాబాద్** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని మణప్పురం ఫైనాన్స్ సంస్థ ఒక భారీ మోసానికి గురైంది. బంగారం తాకట్టు నుంచి విడిపించుకోవాలంటూ నమ్మించి, ఓ వ్యక్తి రూ. 22.46 లక్షలు తీసుకుని పారిపోయిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది.సైదాపూర్ మండలం జాగిరిపల్లి గ్రామానికి చెందిన నెల్లి కృష్ణ అనే వ్యక్తి బంగారం తాకట్టు నుంచి విడిపించుకోవాలంటూ మణప్పురం ఫైనాన్స్‌ను ఆశ్రయించాడు. అతని మాటలు నమ్మిన సంస్థ మేనేజర్, మరో ఉద్యోగి కలిసి అతడితో రుణ బ్యాంకుకు వెళ్లారు. అక్కడ రుణాన్ని చెల్లించేందుకు సంస్థ ఉద్యోగులు రూ. 22 లక్షలకుపైగా కృష్ణకు అందజేశారు. అయితే, డబ్బులు తీసుకున్న కృష్ణ మళ్లీ ఫైనాన్స్‌లో రుణం తీసుకుంటానంటూ అక్కడికి వచ్చి,మూత్రశాలకు వెళ్తున్నాను అన్నాడు. తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. కృష్ణ కనిపించకపోవడంతో సంస్థ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం, ఇంకా కేసు నమోదు కాలేదు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా విచారణ కొనసాగుతోంది అన్నారు. ఈ ఘటనతో ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం స్పష్టమవుతోంది. కృష్ణ గతంలో కూడా ఇలాంటివే మోసాలు చేసినట్టు సమాచారం. పోలీసులు లోతుగా విచారిస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకం కలిసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ:** హనుమకొండ జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషన రేట్ కార్యాలయంలోని పోలీస్ కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూం ర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## భక్తుల సౌకర్యార్థం అలిపిరి టోల్ ప్లాజా పునరుద్ధరణ : టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు



**తిరుమల,18జూన్**
తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆధునిక సౌకర్యాలతో అలిపిరి టోల్ ప్లాజా ను పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు తెలిపారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో అలిపిరి చెక్ పాయింట్ పునరుద్ధరణ, భద్రత పెంపుపై టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో బుధవారం సమీక్ష నిర్వహించారు.ముందుగా అలిపిరి టోల్ ప్లాజా వద్ద ఆధునిక సౌకర్యాలు, పటిష్ట భద్రత తదితర అంశాలపై జిఎంఆర్ గ్రూప్‌కు చెందిన రాక్సా సంస్థ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. భక్తుల చెకింగ్, లగేజీ స్కానింగ్ కి ప్రస్తుతం తీసుకుంటున్న సమయం, దాని వల్ల వస్తున్న సమస్యలపై అధికారులతో చర్చించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా వేగంగా వాహనాలు, లగేజీ స్కానింగ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని జీఎంఆర్ అనుబంధ సంస్థ అయిన రాక్సా సంస్థ ప్రతినిధులకు ఈవో సూచించారు. అలిపిరి చెక్ పాయింట్ వద్ద చెకింగ్ సమయాన్ని తగ్గించేందుకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక పరిష్కార మార్గాలను సూచించాలని కోరారు. టిటిడి విజిలెన్స్ విభాగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని భక్తుల లగేజీ, వాహనాల స్కానింగ్ లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఈవో ఆదేశించారు. కొన్ని ముఖ్యాంశాలు: తనిఖీ సమయంలో క్రాస్ ఓవర్‌లను నివారించేందుకు చర్యలు ఉన్న లగేజ్ స్కానర్‌ల స్థానంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్కానర్లు ఏర్పాటు లగేజ్ స్కానింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు లగేజ్ స్కానర్‌లను పెంచాలి... పాటు భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక భద్రతా అంశాల ప్రతిపాదనలు సూచించాలని రాక్సా ప్రతినిధులను ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో రాక్సా సీఈవో శ్రీ అమిత్ దార్, టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీ కృష్ణ, సీఈ శ్రీ సత్యనారాయణ, ఈఈ శ్రీ వేణు గోపాల్, ఐటీ జీఎం శ్రీ శేషారెడ్డి, వీజీవోలు శ్రీమతి సదా లక్ష్మి, శ్రీ రామ్ కుమార్, శ్రీ సురేంద్ర మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా నెలవారీ నేర సమీక్షపై సమావేశం



**సురక్షిత సమాజం కోసం కీలక ఆదేశాలు జారీ చేసిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్...**



**నల్లగొండ జిల్లా 18 జూన్ ( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా సమగ్ర నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా పోలీస్ హెడ్ కోటర్ లో ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీసు అధికారులను ఉద్దేశించి బహుళ రంగాలపై తగు చర్య తీసుకోవాలని గట్టిగా పిలుపునిచ్చారు.కేసుల త్వరిత పరిష్కారం కోసం తీవ్రమైన నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పెండింగ్‌లో ఉన్న అన్ని దర్యాప్తు కేసులను త్వరగా క్లియర్ చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.ఎఫ్ఐఆర్ నుండి ఛార్జ్ షీట్ వరకు నాణ్యమైన దర్యాప్తు అవసరాన్ని వివరించారు.చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, జూదం మరియు చట్టవిరుద్ధమైన పిడిఎస్ బియ్యం రవాణాను అరికట్టడంపై అధిక ప్రాధాన్యత తీసుకోవాలని,చట్టాలను అతిక్రమించి పదే పదే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే పాత నేరస్థులపై అవసరమైతే పీడి యాక్టు లాంటి కఠినమైన కేసులు నమోదు చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్ట మరియు శాఖ పరమైన నిబంధనలను ఎదుర్కొంటారని అధికారులను హెచ్చరించారు.సైబర్ నేర అవగాహనపైన విద్యార్థులు మరియు పౌరులకు సైబర్ బెదిరింపుల గురించి అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు.ఆన్‌లైన్ మోసానికి గురైన బాధితులు 1930 లేదా సైబర్ క్రైమ్.గో.ఇన్ ద్వారా నివేదించాలని సూచించారు.అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించాలని, స్పష్టమైన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, రహదారి కనపడటకు అడ్డంకులు ఉన్న పొదలను కత్తిరించాలని మరియు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లను సైతం ఏర్పాటు చేయాలని సూచనలు చేయడం జరిగింది.మద్యం సేవించి వాహనాలు నడపడం,అతి వేగం మరియు మైనర్లు వాహనాలను నడపడం వంటివి కార్యక్రమాలను అరికట్టాలని,కమ్యూనిటీ మరియు విలేజ్ పోలీసింగ్ ఆచరణ పై గ్రామ పోలీసులు ప్రతి రోజు స్థానికులతో కలిసి పనిచేయాలని ప్రజా భద్రతపై అవగాహన పెంచాలని అలాగే కమ్యూనిటీ పోలీసింగ్ చొరవల కింద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనుటకు సంబంధిత యాజమాన్యంతో చర్చించి నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించడం జరిగింది.మెరుగైన నిఘా గస్తీ పైన సంబంధిత పోలీసింగ్‌ను పెంచాలని,పదే పదే నేరాలకు అలవాటు పడిన నేరస్థులను పర్యవేక్షించాలని అలాగే దొంగతనం,బహిరంగ మద్యపానం, జూదం వంటి నేరాలను కఠినమైన అప్రమత్తతతో ఎప్పటికప్పుడు నిరోధించాలని అధికారులకు సూచించట్టం జరిగింది.నేరాలను అదుపులో పెట్టడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, న్యాయవ్యవస్థతో సహకరించాలని త్వరిత పారదర్శకతో భాధితులకు న్యాయం అందించాలని తెలియచేస్తూ పోలీసు సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలతోపాటుగా ప్రతిస్పందన ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పీ సంబంధిత తన కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలను జారీ చేయడం జరిగింది.

# సేవా భూషణ్ అవార్డు అందుకున్న పెనుగొండ రామచంద్రరావు

**త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి**
**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**



**హైదరాబాద్** లోని చిక్కడపల్లి నందు త్యాగరాయ గాన సభ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ప్రజా హితం కోసం పనిచేసే వారిని గుర్తించి మంచికి పట్టం కడుతున్న కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సీఈఓ యువి రత్నం మరియు జాతీయ కార్యక్రమాల కో ఆర్డినేటర్ శ్రీమతి ధనశీ ఉషారాణి ఆధ్వర్యంలో విజయవాడ ఆశిష్ స్టూడియోస్ వ్యవస్థాపకులు శ్రీమతి సత్య స్వాతి మరియు సూర్య ల సమన్వయంతో సినీ సంగీత విభావరి నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంతో విశిష్టమైన విషయాలకు సంబంధించి సేవా తత్పురుషులకు సంస్కృతిక సేవా కార్యక్రమాల ఎన్నికలో తాము చేసిన సమాజ సేవలను సేకరించి అందులో ఉత్తములకు అవార్డులు ప్రధానం చేసే కార్యక్రమంలో భాగంగా కరోనా సమయంలో విస్సన్నపేట కు చెందిన పెనుగొండ.రామచంద్రరావు ఎన్ టి ఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మరియు తిరువూరు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ అయినటువంటి వ్యక్తిగా మానవ సేవే మాధవ సేవ అని తలచి కరోనా సమయంలో కరోనా సోకి ఆపదలో ఉన్నవారిని గుర్తించి వారికి అన్ని తానై తన ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా కుటుంబానికి దూరంగా ఉండి అనేక రకాలుగా సేవలు అందించిన విషయాన్ని తెలుసుకున్న తెలుగు కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ సీఈఓ యువి రత్నం మరియు సర్వ సభ్యుల కమిటీ వారు పెనుగొండ రామచంద్రరావు కి సేవా భూషణ్ అవార్డుతో సత్కరించి అవార్డుతో పాటు షీల్డ్ జ్ఞాపిక ప్రశంసా పత్రాన్ని అంగరంగ వైభవంగా జాతీయ కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ద్వారా సిఈఓ యూ.వి రత్నం చేతుల మీదుగా జాతీయ కన్వీనర్ మరియు అవార్డు కమిటీ డైరెక్టర్ శ్రీమతి ధనశ్రీ ఉషారాణి, సినీనటి శ్వేతా బసవరాజ్,అతిరధ మహారథుల సమక్షంలో సేవా భూషణ్ అవార్డు అందించటం జరిగింది ఈ సందర్భంగా అవార్డు కమిటీ సీఈవో యు.వి రత్నం మాట్లాడుతూ సహృదయులకు సరైన సత్కారం చేయటం సంతోషంగా ఉందని అలాగే రాజకీయ నేపథ్యం ఉన్న పెనుగొండ రామచంద్రరావు కేంద్ర ప్రభుత్వం బీజేపీ లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని ఇలాంటి వారికి అత్యంత ప్రతిష్టాత్మకమైన సేవా భూషణ్ అవార్డు రావటం అనేదు సమంజసమని కొనియాడారు,అంతే కాకుండా కార్యక్రమంలో విశిష్ట అతిథులు ప్రముఖ అతిథులు సినీ ప్రముఖులు వివిధ రంగాలలో నిష్ణాతులైన ఉన్నత హోదాలలోని వారు మాట్లాడుతూ పెనుగొండ కు ప్రశంసల జల్లు కురిపించారు,అనంతరం. పెనుగొండ రామచంద్రరావు మాట్లాడుతూ ఇంతటి గొప్ప పురస్కారం అందుకుంటాను అని కలలో కూడా ఊహించలేదని నాకున్నంతలో మంచి చేయటలోనే తృప్తి ఉందని,మానవ జీవితంలో శాశ్వతమైనది ఒక్క మంచి మాత్రమే అంతకు మించిన సంపద మానవాళికి ఏమి ఉండదని మానవ సేవలోనే జగత్తుకు మోక్షం ఉంటుందని తుది శ్వాస విడిచే వరకు మానవ సంబంధాలతో మంచిని కాంక్షిస్తూ జీవిస్తానని ఇది మా తల్లిదండ్రుల నుండి వచ్చిన వారసత్వ సంపద అని నాకు చేదోడు వాదోడుగా ఉండి నన్ను ముందుకు నడిపించిన నా భార్య పిల్లల సహకారం కూడా మెండుగా ఉందని ఈ రోజు ఈ సేవా భూషణ్ అవార్డు అందించిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సిఈఓ యూ.వి రత్నం కి కృతజ్ఞతలు ధన్యవాదాలు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిరధ మహారథులకు నా కుటుంబం తరపునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తూ వారి తరపున ప్రతి ఒక్కరికీ పాదాభివందనాలు తెలియచేసారు.

# కార్మికుల సంక్షేమం కేవీపిఎస్ ధ్యేయం అందరి సమిష్టి కృషి వల్లే అఖండ విజయం



**సదాశివపేట :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పెద్దాపూర్ ఎం ఆర్ ఎఫ్ కార్మికుల ఆధ్వర్యంలో ఘన సన్మానం ఎం ఆర్ ఎఫ్ కె వీ పి ఎస్ కార్మికసంఘం అధ్యక్షులు కొత్త గొల్ల శేఖర్ కార్మికుల సంక్షేమం కోసం నిరంతర%శీ% పోరాటం చేయు ఏకైయిక కార్మిక సంఘం కె విపి ఎస్ కార్మిక సంఘం అధ్యక్షులు కొత్త గొల్ల శేఖర్ అన్నారు. మంగళవారం పెద్దాపూర్ ఆర్ ఆర్ ఆర్ వెంచర్ లో ఎం ఆర్ ఎఫ్ కార్మికులు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయాన మాట్లాడుతూ ఎం ఆర్ ఎఫ్ పరిశ్రమ లో ఎనిమిది కార్మిక యూనియన్ సంఘాలు ఒక్కటాయి గెలుపు కోసం పోరాటం చేసిన కార్మికులు కె వీ పి ఎస్ ట్రైగర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. పేర్కొన్నారు. పరిశ్రమ స్థాపి%శీ%చిన నాటి నుంచి కార్మికుల హక్కుల సాధన కోసం కె వీ పి ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. ఎం ఆర్ ఎఫ్ పరిశ్రమ లో కార్మికులు నిరంతరం తమ రక్తం దార పోసి పరిశ్రమను లాభాల బాట పట్టిస్తున్నారని తెలిపారు. ఇప్పటి కార్మికులు పనికి తగిన వేతనాలు అందడటం లేదని అన్నారు. కార్మికులు హక్కుల కోస%శీ% మంచి వేతనాలు మంచి జీతాల కొస%శీ% నిరంతరం శ్రమిస్తనని పేర్కొన్నారు. ప్రతి బెనిఫిట్స్ అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్మికులు ఎలాంటి అపోహాలకు లోను కావొద్దని సూచి%శీ%చారు. ఈ పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు

**ప్రభుత్వ ఆదేశాలకు లోబడి ప్రైవేటు పాఠశాలలు పనిచేయాలి : విద్యాధికారి పర్వతి సత్యనారాయణ.**





**తూప్రాన్ :** తూప్రాన్ మండల పరిధిలోగల ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి పని చేయాలని, అందుకు వ్యతిరేకంగా వ్యవహరించిన పాఠశాలల పట్ల చర్యలు తీసుకొనుటకు ఉన్నతాధికారులకు సమాచారం అందించడం జరుగుతుందని తూప్రాన్ మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ తెలిపారు. బుధవారం రోజున తూప్రాన్ మండల వనరుల కేంద్రంలో మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ తో సమావేశం నిర్వహించిన సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు పిల్లల ఫీజ్ ల విషయం లో తమ ఇష్టానుసారంగా వ్యవహరించకూడదని విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు ప్రభుత్వం సూచించిన సమయ సారిణి పాటించాలని, ప్రైవేట్ పాఠశాలలు తరగతుల వారిగా విద్యార్థుల నుండి తీసుకుంటున్న ఫీజు వివరాలను కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు. విద్యార్థులకు డబుల్ ప్రమోషన్స్ ఇవ్వడం సరైనది కాదని ఆ విధంగా ఎవరైనా చేసిన సరిదిద్దుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందని, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఈ విషయంలో ప్రిన్సిపల్స్ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు శుద్ధి చేసిన త్రాగునీరు అందేలాగా చర్యలు తీసుకోవాలని, బాల బాలికలకు ప్రత్యేకమైన బాత్రూం సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. విద్యార్థులు డ్రాప్ బాక్స్ లో ఎవరు ఉండకుండా వారి పట్ల శ్రద్ధ తీసుకొని ప్రతి ఒక్కరూ పాఠశాలలో చదువుకునే విధంగా యాజమాన్యం, ప్రిన్సిపాల్ శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని మానసిక, శారీరక వికాసం సమపాళ్లలో ఉన్నప్పుడే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని క్రీడల పట్ల ప్రైవేట్ పాఠశాలలు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం సూచించిన విధంగా క్రీడా పీరియడ్స్ విద్యార్థులకు అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు ముందుగా వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలని సూచించారు. వాహనాలలో విద్యార్థులను గ్రామాల నుండి తీసుకొచ్చే సమయంలో వాహనాల యొక్క భద్రత,డ్రైవర్ల అనుభవం పరిగణలోనికి తీసుకొని, ప్రత్యేక రక్షణ చర్యలు విద్యార్థులకు కల్పించాలని మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ సూచించారు. సమావేశంలో మండల పరిధిలో గల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్, మండల వనరుల కేంద్రం సిబ్బంది, సి.ఆర్.పి. లు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవండి.లక్ష్యం చేరుకొండి. టీయూడబ్ల్యూజె రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా





**శంకర్పల్లి :**
మంగళవారం నాడు శంకర్ పల్లి ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు కన్నా ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు అత్యంత నిష్టాతులు ఉంటారని అన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రయివేటు వారి కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతలు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు సౌకర్యాల కల్పనలో తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన రంగారెడ్డి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సలీమ్ పాషా కు ఉపాధ్యాయులు ధన్యవాదాలు అర్షియా, సాలెహా బేగం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి జిలానీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నాయకులు ప్రణయ్ ముదిరాజ్, నరేశ్, శ్రీనివాస్, మహేందర్, వరుణ్, యాసిన్, జయరాం, ఫారూఖ్, అసద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా జిల్లాలోని పలు నియోజకవర్గాల జర్నలిస్టుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. వారందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా రేవంత్ రెడ్డికి లేకపాయె : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసింగ్ కేసుపై ఆర్ఎస్పీ మరోసారి స్పందించారు. ఈ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టడాన్ని మరోసారి తప్పుబట్టారు. పక్కన ఉన్న థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా తెలంగాణ కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి లేకపాయె అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. థాయిలాండ్ దేశం 1.2 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టి ఫార్ములా-1 రేసు తమ దేశానికి తెచ్చుకుంటున్నారు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మీకన్నా 50 సంవత్సరాలు ముందర ఆలోచించారు అని ఇప్పుడైనా మీ చిన్న బుర్రలకు అర్థం ఐతదనుకుంటా. మీ దుష్ట పాలన ఎప్పుడు అంతమైతదా అని తెలంగాణ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## ముంచుకొచ్చిన ఉసూరుమనిపించిన వరుణుడు.. వానల కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు



**హుజూరాబాద్ రూరల్ జూన్ 18 :** ఈ వానకాలం ప్రారంభంలోనే ముందస్తుగానే రుతుపవనాలు వస్తాయని అన్నదాతలు సంతోషపడ్డారు. కానీ గత 20 రోజుల క్రితం రెండుసార్లు చిరుజల్లులు కురవడంతో రైతులు ఆనందంతో దుక్కులు దున్ని పత్తి విత్తనాలు విత్తారు. కానీ ముందుగానే మురిపించిన వరుణుడు కరుణచూపకుండా వెళ్లిపోయాడు. దీంతో పత్తి విత్తనాలు విత్తిన రైతులు వర్షం కోసం మొగులువైపు దిగాలుగా ఎదురుచూస్తున్నారు. డివిజన్లో లక్ష 10వేల ఎకరాల సాగుకు సిద్ధంహుజురాబాద్ డివిజన్‌లోని ఐదు మండలాల్లో సుమారుగా లక్షా పదివేల ఎకరాల్లో వివిధ పంటల సాగుకు రైతులు సమయత్తమయ్యారు. దీనిలో సుమారు 70 వేల ఎకరాల్లో వరి పంట, 38వేల ఎకరాల్లో పత్తి, మరికొన్ని ఎకరాల్లో ఇతరాత్ర పంటలు వేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రోహిణి కార్తిలోనే 60000 ఎకరాల్లో సుమారుగా సన్నరకం నార్లు పోసినట్లు తెలిసింది. నార్లు ఇప్పటికే ఏపుగా పెరిగాయి. వర్షం కోసం పత్తి రైతుల ఎదురుచూపు20 రోజుల క్రితం పత్తి విత్తనాలు విత్తిన రైతులు వర్షం కోసం మొగులువైపు ఎదురుచూస్తున్నారు. ముందుగా కురిసిన వర్షానికి డివిజన్‌లోని పలు మండలాల్లో సుమారుగా 25 వేల ఎకరాల పైచిలుకే పత్తి విత్తనాలు విత్తారు. అప్పటినుంచి వర్షాలు లేకపోవడంతో విత్తిన పత్తి విత్తనాలు మొలకెత్తలేదు. మరో నాలుగు రోజులలో వర్షాలు కురువకపోతే విత్తనాలు కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతుంది అయితే సమృద్ధిగా వర్షాలు కురిసినప్పుడే మరోసారి దుక్కులు దున్ని విత్తాల్సిన పరిస్థితి వస్తుందని దీంతో అన్నదాతల పెట్టుబడులు పెరిగి అప్పుల పాలు అయ్యే అవకాశం ఉందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి : డాక్టర్ నగేశ్‌నాయక్



**అర్వపల్లి, జూన్ 18 :** పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూర్యాపేట జిల్లా అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు భూక్య నగేశ్‌నాయక్ సిబ్బందికి సూచించారు. నీళ్ల విరేచనాల నియంత్రణపై మండల స్థాయి అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి 0 నుండి 5 సంవత్సరాల మధ్య పిల్లలు ఎవరైనా డైయేరియా బారిన పడితే వారిని గుర్తించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. అలాగే తల్లి పాల ప్రాముఖ్యత గురించి ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీకాంత్, మండల అభివృద్ధి అధికారి గోపి, మండల విద్యాధికారి బాలు నాయక్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయానికి శ్రీ వేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరుకు సిఫార్స్



**తిరుమల :** తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయానికి ) శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరుగా మార్చాలని టీటీడీపాలకవర్గం కేంద్ర విమానయానశాఖకు సిఫార్సు చేయనున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. టీటీడీ ధర్మ కర్తల మండలిలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. తిరుమలకు ఐకానిక్‌గా విమానాశ్రయానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన సందర్భంగా వారి అభ్యర్థన మేరకు బెంగుళూరులోని ప్రధాన ప్రాంతంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఇందుకు కావాల్సిన 47 ఎకరాల స్థలాన్ని కర్ణాటక ప్రభుత్వం కేటాయించగానే ఆలయం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామి కేంద్ర ప్రభుత్వం నుంచి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించేందుకు ముందంకు రావడంతో త్వరలోనే బస్సులను తిరుమలకు తీసుకొస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సీఎస్ఐఆర్ ల్యాబ్‌కు లీజు పద్ధతిలో తెలిపారు. న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక టీటీడీ కళాశాలను ఆధునీకరించనున్నట్లు పేర్కొన్నారు. టీటీడీలోని లెక్చరర్ పోస్టుల భర్తీని నిలిపివేయాలని ఏపీపీఎస్సీకి సిఫార్సు చేయన్నుట్లు వివరించారు. ఇప్పటికే పని చేస్తున్న 200 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ఎలాంటి క్షుద్ర పూజలు జరగడం లేదు : ఎస్ఐ ప్రవీణ్ కుమార్




**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో ఎలాంటి క్షుద్ర పూజలు జరగ లేదని, క్షుద్రపూజలపై వస్తున్న పుకార్లు నమ్మవద్దని కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో కాసిపేట మండల కేంద్రంలో ఇళ్ల ముందు నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, ముగ్గులు వేసి మంత్రాలు చేసినట్లు పెట్టడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ మేరకు ప్రజలు ఎవరు కూడా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దన్నారు. ఎవరైనా రాత్రి పూట మీ ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లయితే ఇలాంటివి చేస్తున్న వారు మీకు ఎవరైనా తెలిసినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని లేదా 100 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వారిపై కఠినమైన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామల్లో పోలీస్ కళా బృందంతో అవగాహనా కల్పిస్తామన్నారు. మూఢ నమ్మకాలతో మానసిక, శారీరక, రుగ్మతలకు గురి కాకుండా ప్రజలలో చైతన్యం తీసుకువస్తున్నామని చెప్పారు.

## పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూన్18 :** పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సంక్షేమ శాఖ పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ బుధవారం కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. టాయిలెట్ లేని అంగన్ వాడీ కేంద్రాల జాబితా సిద్ధం చేసి వెంటనే టాయిలెట్స్ ?నిర్మించాలన్నారు. అంగన్ వాడీ టీచర్లు, సహాయకులు సరిగ్గా పనిచేస్తే ఎక్కువమంది పిల్లలు వస్తారని, పిల్లల హాజరు వివరాలను సూపర్‌వైజర్లు మానిటరింగ్ చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు అక్షరాలు, సంఖ్యల గుర్తింపు, రాయడం వంటి అంశాలలో పురోగతి సాధించాలని, పూర్వ ప్రాథమిక విద్య గురించి ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సంబంధిత పౌష్టికాహారం తప్పనిసరిగా అందేలా చూడాలన్నారు. సఖి సెంటర్ వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి వెళ్లే సీఎంలలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం : ఎమ్మెల్సీ కవిత




**హైదరాబాద్ :** ఢిల్లీకి వెళ్లే ముఖ్యమంత్రుల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. అనేక సార్లు ఢిల్లీకి వెళ్లినా ప్రధాని మోదీతో రేవంత్ రెడ్డి బీసీ బిల్లుపై చర్చించలేదు అని కవిత పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇవాళ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే గ్రామ గ్రామాన వందలాది నామినేషన్లు వేపిస్తాం. ప్రతీ వార్డులో, పంచాయతీల్లో వందలాది బీసీ బిల్లు ఆమోదానికి రేవంత్ రెడ్డి కృషి చేయడం లేదు. బీసీ బిల్లు కోసం తెలంగాణ వికసిత్ యాత్ర పేరిట బీజేపీ యాత్ర చేస్తామనడం విడ్డూరంగా ఉంది. బీసీ బిల్లుకు మద్ధతివ్వకుండా ఎన్ని యాత్రలు చేసినా జూలై పిలుపునిచ్చాం. జూలై 16, 17, 18 తేదీల్లో వేసుకోండి. రైల్ రోకో కార్యక్రమానికి ఆయా కుల సంఘాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ఎస్సీ, ఎస్టీ సంఘాలు కూడా తెలంగాణ జాగృతి ఉద్యమానికి మద్ధతిస్తున్నాయని కవిత తెలిపారు. గోదావరి జలాలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వృధా అవుతున్న గోదావరి నీటిని మన పొలాలకు మళ్లించుకోవాలన్నది కేసీఆర్ ఆలోచన. తుపాకులగూడెం వద్ద నుంచే నదుల అనుసంధాన లింకేజ్ పాయింట్ ఉండాలని కేసీఆర్ వాదించారు. దీని వల్ల తెలంగాణలోని 6 జిల్లాలకు గోదావరి నీరు పుష్కలంగా లభించే అవకాశం ఉంటుంది. పోలవరం నుంచి లింకేజీ ప్రతిపాదనను గతంలోనే జగన్ ప్రతిపాదిస్తే కేసీఆర్ వ్యతిరేకించారు. చంద్రబాబు ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి తెలివిగా గోదావరి - పెన్నా అనుసంధానమని చెప్పి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుంటున్నారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎంగా ఢిల్లీకి పోవడం రావడం తప్పా కనీసం కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడం లేదు. బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి లాలూచి ఏమిటో చెప్పాలి.? . గతంలో చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా లేఖలు రాశారు. కోర్టులో కూడా పిటిషన్లు దాఖలు చేశారు. పెంచుకొనివ్వలేదు. నల్లమల పులినని జలదోపిడిని నివారించే విషయంలో పేపర్ టైగర్‌గా మిగిలిపోయారు. బొల్లపల్లిలో 150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే రిజర్వాయర్ వల్ల నల్లమల అడవి మునిగిపోయే ప్రమాదం ఉంది. దీనిపై తెలంగాణ జాగృతి తరపున కోర్టులను ఆశ్రయిస్తా. ముఖ్యమంత్రికి సవాలు చేస్తున్నా%ె% మీరు నిజంగా నల్లమల పులి అడ్డుకోండి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఎందుకు కేంద్రాన్ని అడగడం లేదు. తక్షణమే చేయాలని కేంద్రాన్ని సీఎం డిమాండ్ చేయాలి. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్ని లేఖలు రాసినా ప్రాజెక్టు ఆగదు. ప్రాజెక్టు ఆగాలంటే ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం లొల్లి పెట్టాలి అని కవిత సూచించారు ఆపరేషన్ కగార్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపాలి. ప్రభుత్వాలు ఈ మారణకాండను ఆపాలి.. మావోయిస్టులతో చర్చలు జరపాలి. ఎన్‌కౌంటర్‌లో చెందిన గాజర్ల రవి మృతి పట్ల ఎమ్మెల్సీ కవిత సంతాపం తెలిపారు.

## గ్యారెంటీల పేరుతో ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**జేడీఎస్ రాష్ట్ర యువ అధ్యక్షుడు నిఖిల్**



**బెంగళూరు:** రాష్ట్ర ప్రజల నుంచి అధిక పన్నులు వసూలు చేస్తూ, గ్యారంటీల పేరిట రాష్ట్రాన్ని నిలువు దోపిడీచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని జేడీఎస్ పార్టీ రాష్ట్ర యువఅధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామిఅన్నారు. మంగళవారం పట్టణంలోని ఆంజనేయశెట్టి కల్యాణమండపంలో నిర్వహించిన జేడీఎస్ పార్టీ మిస్డ్‌కాల్ అభియాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ తాలూకాలో నిధులను దుర్వినియోగం చేసి తెలంగాణలో నడిచిన ఎన్నికలకు ఆ నిధులను వాడుకున్న ప్రభుత్వ కాంగ్రెస్ అని అన్నారు. కుమారస్వామి అధికారంలోకి వస్తే పంచరత్న యోజన పథకాలను ఇస్తామన్న హామీలను విమర్శించే హక్కు ఏ పార్టీకి లేదని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి పేరిట మోసం చేస్తూ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగడం సిద్దరామయ్యకు సిగ్గుచేటన్నారు. 2028లో ముచ్చటగా మూడోసారి కుమారస్వామిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రజలు పెట్టుకున్నారని అందుకు మిస్డ్‌కాల్ చివరి నంబరు 2028అని రావడం కూడా అదృష్టమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు రష్మిక, పావగడ తాలూకా అధ్యక్షులు ఈరన్న, గోవిందబాబు, ఎస్కె రెడ్డి, అంజప్ప, జెడీఎస్ నాయ కులు సురేంద్ర, చిన్న మల్లయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు తహీరాబాను, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప సెల్‌ఫోన్ చోరీనిఖిల్ కుమారస్వామి పావగడలో మిస్డ్‌కాల్ అభియాన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పావగడ మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప ఫోన్ చోరీకి గురైంది.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి : సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18) :** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉమ్మడి పెబ్బేరు మండలం ముఖ్యనాయకులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం ఆయన స్వగృహంలో పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలు, ఆయా గ్రామాల నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకొని అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. నమ్మక ద్రోహులకు పార్టీలో స్థానం లేదని, ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మండల అధ్యక్షులు వనం.రాములు, వెంకటస్వామి, కర్రెస్వామి, రంగాపురం. కృష్ణారె డ్డి, పెద్దింటి.వెంకటేష్, దిలీప్ రెడ్డి, జగన్నాథం నాయుడు, పృథ్వీ ్వనాథ్, ఎం.రాజశేఖర్, మాధవ్ రెడ్డి, సత్యారెడ్డి, ఎల్లారెడ్డి, యాం ర్ల.ఆనంద్, వడ్డే.ఈశ్వర్, గోవిందు నాయుడు, వడ్డే.రమేష్, పరమేశ్ నాయి, చిట్యాల.రాము మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రాజోలి రైతులకు కూడా సంకెళ్లు.. బేడీలతో కోర్టుకు అన్నదాతలు



**మహబూబ్‌నగర్ :** అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉంది. లగచర్ల రైతులకు బేడీలు వేసినట్టే.. రాజోలి రైతులకు కూడా సంకెళ్లు వేశారు. రైతన్నల పట్ల రేవంత్ సర్కార్ క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. మహబూబ్‌నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు రైతులకు బేడీలు వేసి తరలించారు. ఈ దృశ్యాలు మీడియాకు చిక్కాయి. ప్రస్తుతం ఆ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పోలీసుల తీరును ఎండగడుతున్నారు ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు. పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన 12 మంది అన్నదాతలపై పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఇవాళ రిమాండ్ ముగియడంతో.. వారిని మహబూబ్‌నగర్ కోర్టు నుంచి అలంపూర్ కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు తీసుకెళ్లారు. అయితే రాజోలి రైతులకు సంకెళ్లు వేసి అలంపూర్ కోర్టులో హాజరు పరచడం.. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నేరస్తుల లాగా రైతులకు బేడీలు వేసి కోర్టులో హాజరుపరచడాన్ని అన్నదాతలు తప్పుబడుతున్నారు. ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లిన 12మంది రైతులకు నిన్ననే బెయిల్ మంజూరైంది. జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయొద్దని పోరాటం చేసిన ఘటనలో 12 మంది రైతులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 4న జైలుకెళ్లిన వీరికి 14 రోజుల తర్వాత కండీషన్ బెయిల్ మంజూరైంది. బెయిల్ వచ్చాక కూడా రైతులకు బేడీలు వేయడం ఎంతవరకు సమంజసం అని బీఆర్ఎస్ నేతలు మండి పడుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఫ్లైవోవర్ పైనుంచి పడిన మామిడి కాయల వ్యాన్.. నలుగురు దుర్మరణం



**ఉత్తరప్రదేశ్** మార్నింగ్ వాక్ కోసం వచ్చినవాళ్లు ఫ్లైవోవర్ కింద నడుస్తున్నారు. తెల్లవారడంతో ఫ్లైవోవర్‌పైన అప్పుడప్పుడే వాహనాల రద్దీ పెరుగుతోంది. ఈ క్రమంలో మామిడి కాయలలోడుతో వచ్చిన ఓ వ్యాన్ అదుపుతప్పి ఫ్లైవోవర్ పైనుంచి దూసుకెళ్లి కింద మార్నింగ్ వాక్ చేస్తున్న వాళ్లపై పడింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు .ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా పోలీస్‌స్టేషన్ ఏరియాలోని షాద్రా ఫ్లైవోవర్ దగ్గర ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే ఆగ్రా పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద మృతుల్లో ముగ్గురు మార్నింగ్ వాకర్స్ కాగా, ఒకరు వ్యాన్ డ్రైవర్ అని పోలీసులు తెలిపారు. వ్యాన్‌లో ఉన్న హెల్పర్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతు న్నాడని చెప్పారు.

## బకాయిలు చెల్లించాలని బడికి తాళం వేసి నిరసన

**దండేపల్లి :** తాను పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గడికొప్పుల విజయ భర్త తిరుపతి పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుత్తేదారు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గడికొప్పుల విజయ వెల్గనూరు ఉన్నత పాఠశాల మన ఊరు- మన బడి పథకంలో పాటు ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా నూతన డైనింగ్ హాల్, టాయిలెట్స్, వాటర్ సంపు, విద్యుత్ మరమ్మతు, ప్రహరీ పనులు చేపట్టారు.దీనికోసం సుమారు రూ. 28 లక్షల ఖర్చు చేశానని కేవలం రూ.5 లక్షల బిల్లు మాత్రమే వచ్చిందని, ఇంకా 23 లక్షల బిల్లులు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని, చేసేదేమీ లేక పాఠశాల గేటుకు తాళం వేసి ఆందోళన చేపట్టినట్టు తెలిపారు. ఈ సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గేటు బయట నిరీక్షించాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ తహసీనుద్దీన్ అక్కడికి చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు




ఆందోళన విరమించారు.అనంతరం పాఠశాల యథావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్- కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు బిల్లులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని, బిల్లులు పెండింగ్‌లో ఉంచుతుందని మండిపడ్డారు. అనంతరం ఎస్ఎంసీ చైర్మన్ విజయ మాట్లాడుతూ రూ.28 లక్షల పనులు అప్పులు తీసుకొచ్చి చేశానని, వడ్డీలు కట్టలేక పోతున్నానని వాపోయింది. అప్పు పత్రాలు చూయిస్తూ కన్నీటి పర్యంతమైంది. జిల్లా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులకు కలిసినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయింది. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోతే చావే శరణ్యమని వాపోయింది.

## అపహరించిన గ్రామస్తులను విడుదల చేసిన మావోయిస్టులు



**కొత్తగూడెం ప్రగతి మైదాన్, జూన్ 18 :** ఇన్‌ఫార్మర్ నెపంతో ముగ్గురిని హతమార్చి, 12 మందిని మావోయిస్టులు అపహరించిన సంగతి తెలిసిందే. అపహరించిన 12 మంది గ్రామస్తులను ఇవాళ ఉదయం విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని పెద్దకొర్మ గ్రామంలో లొంగిపోయిన మావోయిస్టు దినేష్ మడివి బంధువులైన ముగ్గురిని మంగళవారం సాయంత్రం పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో హత్య చేశారు. పెద్దకొర్మ గ్రామానికి చెందిన 12 మందిని మావోయిస్టులు అపహరించారు. ఇదిలా ఉండగా మావోయిస్టులు అపహరించుకు వెళ్ళిన గ్రామస్తులని బుధవారం ఉదయం విడుదల చేసినట్లుగా తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ అధికారులు ధ్రువపరచాల్సి ఉంది

## రామేశ్వరంలో.. ఆలయ ముట్టడికి భక్తుల యత్నం



**చెన్నై:** రామేశ్వరంఆలయం వద్ద స్థానికులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు ఆలయ ముట్టడికి దిగారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామేశ్వరం రామనాథస్వామి ఆలయానికిరోజూ దేశం నలుమూలల నుండి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో స్థానికులు ఆ ఆలయంలో సులువుగా దైవదర్శనం చేయలేకపోతున్నారు. ఈ కారణంగా కొన్ని దశాబ్దాలకు పూర్వమే రామేశ్వరం ఆలయంలో స్థానికులకు ప్రాధాన్యం కల్పించే వారి కోసం ప్రత్యేకంగా క్యూలైన్ ఉండేది.ఆ క్యూలైన్‌లో వెళ్ళి స్థానికులు సులువుగా దర్శనం చేసుకునేవారు. ఈ నేపథ్యంలో ఆ ఆలయానికి డిప్యూటీ కమిషనర్ చెల్లదురై బాధ్యతలు చేపట్టినప్పటి నుండి స్థానికుల క్యూలైన్ తొలగించారు. స్థానికులు ధర్మదర్శనం (సర్వదర్శనం) క్యూలైన్‌లోనే రావాలని ఉత్తర్వు జారీ చేశారు. దీంతో ఆలయ నిర్వాహకులపై స్థానికులు, రాజకీయ పార్టీల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుక ముట్టడించేందుకుఇటీవల రాజీ చర్చలు కూడా జరిగాయి. కానీ ఆలయ అధికారులు గతంలా ప్రత్యేక క్యూలైన్‌లో స్థానికులను అనుమతించే ప్రసక్తే లేదంటూ ప్రకటించారు.ఈ నిర్ణయాన్ని ఖండిస్తూ మంగళవారం ఉదయం రామేశ్వరం నగరంలోని ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ విషయం ముందుగానే తెలుసుకున్న పోలీసులు ఆలయం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో వేల సంఖ్యలో స్థానికులు ఆలయ ప్రధాన ప్రవేశ ద్వారం వైపు దూసుకొచ్చారు. ఆ సందర్భంగా పోలీసులకు, స్థానికులకు మధ్య తొక్కిసలాట జరిగింది. అదే సమయంలో స్థానికులు పోలీసులకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ ప్రదర్శన కారణంగా ఆలయం వద్ద సంఖ్యలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి.

## గద్వాలలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అరెస్ట్



**గద్వాల, జూన్ 18 :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామానికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండీ సుభాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా బాలయ్య, వెంకటేశ్‌లను బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఎర్రవల్లి చౌరస్తాలో అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన పౌర హక్కుల సంఘం నేతలను వెంటనే విడుదల చేయాలని ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ డిమాండ్ చేశారు.పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తున్న రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం నేతలను అడ్డుకోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టులను ప్రజా సంఘాలు, విద్యార్థి, కార్మికకర్షక,మేధావులు ఖండించాలని అన్నారు.

## తమిళనాడు ఏడీజీపీ సస్పెన్షన్.. సుప్రీంకోర్టు సీరియస్ కామెంట్స్



**తమిళనాడు** రాష్ట్రం తిరువళ్లూరు ( జిల్లా కళంబాక్కంకు సంబంధించిన ఓ ప్రేమ వ్యవహారంలో యువకుడి కిడ్నాప్ తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు ఏడీజీపీ జయరామ్ ను అరెస్టు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేసింది.దీనిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఓ సీనియర్ పోలీసు అధికారి విచారణలో పాల్గొన్నందుకు ఆయనను ఎలా సస్పెండ్ చేస్తారంటూ తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే.. కళంబాక్కంకు చెందిన ఓ యువకుడు ఇటీవల తేనికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.కొన్ని రోజుల తర్వాత ఆ యువకుడి 16 ఏళ్ల సోదరుడు కిడ్నాప్ అయ్యాడు. ఈ కిడ్నాప్ వ్యవహారంలో ఏడీజీపీ జయరామ్‌కు సంబంధం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి ఇటీవల విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు ఏడీజీపీని అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దాంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.ఈ క్రమంలో ఏడీజీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అరెస్టైన వారు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఏడీజీపీ హోదాలో ఉన్న తనను అరెస్టు చేశారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వ కౌన్సిల్ వాదనలు వినిపించారు.ఏడీజీపీని కస్టడీలోకి తీసుకుని విచారణ అనంతరం మంగళవారం సాయంత్రమే విడుదల చేశామని ఆయన సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే తనను పోలీసులు విడుదల చేసినప్పటికీ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిందని ఏడీజీపీ వాదించారు. దాంతో సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. ఆయనొక సీనియర్ పోలీసు అధికారి అని, ఆయయను సస్పెన్షన్‌లో పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది.ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఆశ్చర్యం కలిగించాయని వ్యాఖ్యానించింది. ఆ ఉత్తర్వులు నిరుత్సాహ పరిచేలా ఉన్నాయని కోర్టు ఆగ్రహించింది. గురువారం నాటికి ఏడీజీపీపై సస్పెన్షన్‌ను రద్దు చేసి.. ఆ సమాచారాన్ని న్యాయస్థానానికి తెలియజేయాలని ఆదేశించింది.

## విమాన ప్రమాదం నుంచి బతికిన రమేష్ డిశ్చార్జ్..

## సోదరుడి అంత్యక్రియలకు హాజరు



**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఒకే ఒక్క ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేష్ గాయాల నుంచి కోలుకున్నాడు. దీంతో అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ నుంచి అతడ్ని డిశ్చార్జ్ చేశారు. అదే విమాన ప్రమాదంలో మరణించిన రమేష్ సోదరుడు అజయ్ మృతదేహాన్ని డీఎన్ఏ టెస్ట్ ద్వారా గుర్తించారు. లండన్ నుంచి గుజరాత్ చేరుకున్న రమేష్ కుటుంబానికి అప్పగించారు. బుధవారం డయ్యూలో అతడి సోదరుడి మృతదేహానికి అంత్యక్రియలు జరిగాయి. గాయాల నుంచి కోలుకున్న రమేష్ ఇందులో పాల్గొన్నాడు. సోదరుడి పాడే కూడా మోశాడు.కాగా, బ్రిటన్ పౌరసత్వం ఉన్న విశ్వాస్ కుమార్ రమేష్, జూన్ 12న లండన్ వెళ్లేందుకు సోదరుడు అజయ్‌తో కలిసి ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించాడు. అయితే అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన ఆ విమానం కొన్ని క్షణాల్లోనే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలి పేలిపోయింది.మరోవైపు ఎమర్జెన్సీ డోర్‌కు దగ్గరగా 11ఏ సీటులో ఉన్న విశ్వాస్ కుమార్ రమేష్ ఒక్కడే అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. అతడి సోదరుడు అజయ్‌తోపాటు ఆ విమానంలోని మిగతా 229 మంది ప్రయాణికులు,అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ నుంచి అతడ్ని డిశ్చార్జ్ చేశారు. అదే విమాన ప్రమాదంలో మరణించిన రమేష్ సోదరుడు అజయ్ మృతదేహాన్ని డీఎన్ఏ టెస్ట్ ద్వారా గుర్తించారు. 12 మంది సిబ్బందితోపాటు కొందరు మెడికల్ స్టూడెంట్స్, ఇతరులతో సహా 270 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.బుధవారం డయ్యూలో అతడి సోదరుడి మృతదేహానికి అంత్యక్రియలు జరిగాయి. గాయాల నుంచి కోలుకున్న రమేష్ ఇందులో పాల్గొన్నాడు. సోదరుడి పాడే కూడా మోశాడు.కాగా, బ్రిటన్ పౌరసత్వం ఉన్న విశ్వాస్ కుమార్ రమేష్, జూన్ 12న లండన్ వెళ్లేందుకు సోదరుడు అజయ్‌తో కలిసి ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించాడు. అయితే అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన మంటల్లో సజీవ దహనమైన మృతులను డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించి వారి కుటుంబాలకు అప్పగిస్తున్నారు.

## మూత్రానికి వెళ్లొస్తానని చెప్పి

## రూ.22 లక్షల గోల్డ్ లోన్ సంస్థ డబ్బుతో జంప్ జిలానీ



**హుజూరాబాద్, జూన్ 18:** ఓ ప్రబుద్ధుడు ఏకంగా గోల్డ్ లోన్ సంస్థకే టోకరా పెట్టి సినీ ఫక్కీలో రూ.22 లక్షల 50 వేలతో ఉడాయించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. సైదాపూర్ మండలానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల గోల్డ్‌లోన్ సంస్థ కార్యాలయానికి వెళ్లాడు.అక్కడ ఉన్న సిబ్బందితో తాను పట్టణంలోని ఓ ప్రైవేట్ బ్యాంకులో 32 తులాల బంగారం తాకట్టు పెట్టానని.. వాటిని విడిపించడానికి రూ.22 లక్షల 50వేలు అవుతాయని చెప్పాడు. దీని కోసం మీ ఫైనాన్స్ డబ్బులు సర్దితే తాకట్టుపెట్టిన బంగారాన్ని విడిపించి దానిని ఇక్కడ కుదువపెడుతానని నమ్మబలికాడు. కృష్ణ చెప్పిన మాటలు నమ్మిన సదరు గోల్డ్ లోన్ సంస్థ సిబ్బంది సరేనని ఒప్పుకున్నారు.సంస్థ ఉద్యోగులు కృష్ణతో కలిసి డబ్బులు పట్టుకొని బంగారాన్ని విడిపించేందుకు అతడు చెప్పిన బ్యాంకుకు వెళ్లారు. అయితే గోల్డ్ లోన్ సంస్థ ఇచ్చిన డబ్బులపై కన్నేసిన కృష్ణ మార్గమధ్యలో తనకు మూత్రం వస్తుందని చెప్పి వారిని నమ్మించాడు. కృష్ణ మూత్రశాలవైపు వెళ్లినట్లుగా నటించి ఉద్యోగుల కళ్లుకప్పి మొత్తం డబ్బులతో ఉడాయించాడు.మూత్రశాలవైపు నుంచి కృష్ణ ఇంకా తిరిగిరావడం లేదని గమనించిన సిబ్బంది ఎంతకు రాకపోయేసరికి కృష్ణకు ఫోను చేశారు. ఇంకేముంది అతడి ఫోన్ స్విచ్చాఫ్ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన సదరు గోల్డ్ లోన్ సంస్థ ఉద్యోగులు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రాజా హత్యకేసులో వెలుగుచూసిన మరో కొత్తపేరు





**న్యూఢిల్లీ:** మేఘాలయాలో హనీమూన్ కోసం వెళ్లి దారుణ హత్యకు గురైన ఇండోర్ వ్యాపారి రాజా రఘువంశి కేసు మలుపులు తిరుగుతోంది. పోలీసుల దర్యాప్తులో మరో కొత్త పేరు వెలుగుచూసింది. అతన్ని సంజయ్ వర్మ అనే వ్యక్తిగా గుర్తించారు. రాజా-సోనమ్ పెళ్లికి ముందు, పెళ్లి తర్వాత కూడా సంజయ్ వర్మ, సోనమ్ అనేక మార్లు టెలిఫోన్‌లో మాట్లాడుకున్నట్లు గుర్తించారు. పోలీసుల కాల్ డాటా ప్రకారం మార్చి 1వ తేదీ నుంచి మార్చి 25 వరకూ సోనమ్, సంజయ్‌లు 119 సార్లు మాట్లాడుకున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం సంజయ్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంది.మేఘాలయలోని తూర్పు ఖాసి హిల్స్ జిల్లాలో రాజాపై దాడి చేసి హత్య చేశారు. వీ సావ్‌డాంగ్ జలపాతం సమీపంలో అతని మృతదేహాన్ని విసిరేశారు. పది రోజుల తర్వాత అతని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, రాజా హత్య కోసం కిరాయికి మాట్లాడుకున్న వ్యక్తుల్లో ఒకరైన విశాల్ సింగ్ చౌహాన్ ఒక కొడవలి వంటి పదునైన ఆయుధంతో రాజాపై దాడి చేశాడు. మే 11: రాజా, సోనమ్‌ల పెళ్లి ఇండోర్‌లో జరిగింది.మే 21: షిల్లాంగ్‌కు జంటగా వచ్చారు.మే 22: షిల్లాంగ్‌లోని కీటింగ్ రోడ్డులో స్కూటీ అద్దెకు తీసుకుని సోహ్రా వెళ్లారు.మే 23: నాన్‌గ్రియట్ గ్రామం సమీపంలో ఇద్దరూ ట్రెక్కింగ్ చేశారు. చివరిసారిగా రాజా కనిపించిన సందర్భం ఇదే.మే 24: సోహ్రారిమ్‌లో స్కూటర్ వదిలేసినట్టు కనుగొన్నారు.జూన్ 2: వీ సావ్‌డాంగ్ జలపాతం సమీపంలోని ఒక లోయలో కుళ్లిపోయిన దశలో ఉన్న రాజా మృతదేహాన్ని కనుగొన్నారు.జూన్ 7-8: నిందితులను అరెస్టు చేయగా, ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో సోనమ్ లొంగిపోయింది.ఆ సమయంలో అక్కడే ఉన్న సోనమ్ తన భర్త రక్తస్రావంతో అరుస్తుండటంతో అక్కడి రాజాను హత్య చేసిన తర్వాత ఆమె తిరిగి అక్కడికి వచ్చింది. ఈ హత్యకు సోనమ్ కుట్ర పన్నడమే కాకుండా దాడికి సంకేతాలు ఇవ్వడంతో పాటు మృతదేహాన్ని డిస్పోజ్ చేసేందుకు కూడా సహకరించింది.వీ సావ్‌డాంగ్ జలపాత ప్రాంతం రిమోట్ ఏరియా కావడంతో ఆ ప్రాంతాన్ని హత్యకు ఎంచుకున్నట్టు పోలీసులు చెబుతున్నారు. నిందితుల్లో ఏ ఒక్కరూ గతంలో ఆ ప్రాంతానికి వెళ్లలేదు. రాజా మృతదేహం కనిపించిన చేటే హత్యకు ఉపయోగించిన రెండో ఆయుధాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. హత్య సమయంలో ఆకాష్ రాజ్‌పుట్ ధరించినట్టు అనుమానిస్తున్న ఒక తెలుపు చొక్కా కూడా అక్కడే దొరికింది.

## బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు



హైదరాబాద్ : బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది, బేగంపేట పోలీసులు.. విమానాశ్రయాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. బాంబ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. ఓ గుర్తు తెలియని దుండగుడి ఫోన్‌కాల్‌తో బేగంపేట పోలీసులు అప్రమత్తమయ్యారు.

## ఘోరం.. బాలికపై సామూహిక
### అత్యాచారం చేసి.. ఆపై చెట్టుకు ఉరేసి..!




ఒడిశా బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, ఆపై ఆమెను చెట్టుకు ఉరేసి చంపిన ఘటన ఒడిశా రాష్ట్రం కియోంఝర్ జిల్లాలోని గోపాల్‌పూంఏరియాలో ఆదివారం చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గోపాల్‌పూర్ ఏరియాలోపి టెంట్‌లపాషీ గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక ఇంటర్మీడియట్ చదువుతోంది. ఆదివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగిరాలేదు. దాంతో అంతా వెతికిన కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకువిచారిస్తున్నారు గోపాల్‌పూర్ ఏరియాలోపి గ్రామ శివార్లలోని పొలాల్లో చెట్టుకు వేలాడుతూ బాలిక మృతదేహం కనిపించింది. ఘటనా ప్రాంతాల్లో లభించిన మొబైల్ ఫోన్, దుస్తుల ఆధారంగా ముగ్గురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురు నిందితులు బాలికకు తెలిసినవారేనని పోలీసుల దర్యాప్తులో తేలింది. బాలిక పోస్టుమార్టం నివేదిక వస్తే కేసు దర్యాప్తు సులువయ్యే అవకాశం ఉందని అన్నారు.

## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి : సింగరేణి
### ఆర్జీ 2 ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య



కరీంనగర్ సింగరేణి సంస్థ ఆర్జీ 2 ఏరియాలోని నర్గుండ్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ %-% 2 వ బ్యాచ్ జూన్ 18 నుండి జూన్ 21, 2025 వరకు 4 రోజుల పాటు అధికారులకు ఇన్హౌస్ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య, జనరల్ మేనేజర్ (హెచ్ఆర్డీ) కార్పొరేట్ వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌టర్నల్ ఫ్యాకల్టీ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్, టీం వర్క్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, గోల్ అచీవ్‌మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ ఇవ్వబడుతుంది ."ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మన అధికారులకు తమ వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవడానికి, సమర్థవంతమైన నాయకత్వ నైపుణ్యాలను అలవర్చుకోవడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తున్నాయి. ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీ, కార్మిక సంబంధాల వాతావరణంలో మానవ వనరుల ప్రాభవాన్ని పెంచే కోణంలో ఈ శిక్షణ ఫలదాయకంగా నిలవాలని ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య అన్నారు."వర్క్ ప్లేస్‌లో ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అనేవి ప్రతి అధికారిక పరిపక్వతకు మూలసూత్రాలు. ఈ నాలుగు రోజుల శిక్షణ ద్వారా అధికారులలో ఆత్మవిశ్వాసం పెరిగి, వారంతా తమ విధుల్లో మరింత ఉత్తమంగా రాణించాలని జనరల్ మేనేజర్ (హెచ్ఆర్డీ) కార్పొరేట్ వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం నిమ్స్డి.జవీద్ అక్మల్ హుస్సైనీ, ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో దారుణం.. ఆస్తి కోసం కన్న తండ్రిని చంపిన కొడుకు



రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో దారుణం చోటు చేసుకుంది. ఆస్తి కోసం కన్న తండ్రిని కొడుకు హతమార్చాడు. ఈ విషాదకర సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి పులుమామిడి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జంగయ్యకు కొడుకు శేఖర్ ఉన్నాడు. కాగా, తనకు ఉన్న అర ఎకరం పొలాన్ని అమ్మేస్తామని కొంతకాలంగా తండ్రి జంగయ్యతో కొడుకు శేఖర్ అడిగేవాడు. పొలాన్ని అమ్మేందుకు జగంయ్య అంగీకరించకపోవడంతో శేఖర్ తండ్రిపై కక్ష పెంచుకుని అర్ధరాత్రి తలపై రాయితో కొట్టి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సెటిల్‌మెంట్లకు అడ్డాగా పోలీసు స్టేషన్‌లు
## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



రాజన్న సిరిసిల్ల : కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్‌లో పోలీసులు దూరి సెటిల్‌మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య భౌతికకాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు ఏం చేప్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. మొన్న ఏసీబీ విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైందన్నారు కేటీఆర్. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదేదో ఊహించుకుంటారన్న కేటీఆర్, బయటికి గంభీరంగా కనపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్ధత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అన్నారు కేటీఆర్. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామి ఇచ్చారు. ఈరోజు కుంటయ్యకి జరిగింది రేపు మరొకరికి జరగొచ్చన్న కేటీఆర్, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపు చేయాలన్నారు. ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కేటీఆర్ ప్రార్థించారు. అసలేం జరిగిందంటే..? 'కాంగ్రెస్ నాయకుడు రూ.10 లక్షల విలువైన నా భూమి కబ్జా చేసిండు.. సీఐ, ఎస్సైకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఉల్టా నా మీద నే కేసు పెట్టిన్రు. ఇప్పుడు నాకు ప్లాటు లేదు.. నా బిడ్డ పెండ్లికి ఏమీ మిగల్లేదు. నా చావుకు కాంగ్రెస్ నాయకులే కారణం. నా కుటుంబాన్ని ఆదుకో కేటీఆర్ అన్నా' అంటూ లేఖ రాసి మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య సోమవారం గడ్డిమందు తాగగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుంటయ్యకు భార్య విజయ, కూతుళ్లు భార్గవి (22), దీక్షిత(11) ఉన్నారు. 2019లో ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన సందర్భంగా మద్దతుగా స్థానిక నేతలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. సోమవారం రాత్రి వరకు కుంటయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కుంటయ్య సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా లోకేషన్ గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున గ్రామశివారులోని పొలం వద్ద అపస్మారకస్థితిలో పడి ఉన్న కుంటయ్యను కుటుంబసభ్యులు సిరిసిల్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు గజభీంకార్ రాజన్న, అక్కరాజు శ్రీనివాస్, అడ్డగట్ల భాస్కర్ తదితరులు దవాఖానకు చేరుకుని కుంటయ్యను పరామర్శించారు. కేటీఆర్ సూచనతో మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. తన కూతురు పెండ్లికోసం కొనుగోలు చేసిన భూమిని కబ్జాచేసి తంగళ్లపల్లికి చెందిన గంగ కృష్ణారెడ్డి, మల్యాల నాగరాజు అనే వ్యక్తులు తనను చాలా ఇబ్బందులకు గురి చేసినట్టు కుంటయ్య లేఖలో ప్రస్తావించారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు ఏం చేప్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. అసలేం జరిగిందంటే..?'కాంగ్రెస్ నాయకుడు రూ.10 లక్షల విలువైన నా భూమి కబ్జా చేసిండు.. సీఐ, ఎస్సైకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఉల్టా నా మీద నే కేసు పెట్టిన్రు. ఇప్పుడు నాకు ప్లాటు లేదు.. నా బిడ్డ పెండ్లికి ఏమీ మిగల్లేదు. నా చావుకు కాంగ్రెస్ నాయకులే కారణం. నా కుటుంబాన్ని ఆదుకో కేటీఆర్ అన్నా' అంటూ లేఖ రాసి మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య సోమవారం గడ్డిమందు తాగగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుంటయ్యకు భార్య విజయ, కూతుళ్లు భార్గవి (22), దీక్షిత(11) ఉన్నారు. 2019లో ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన సందర్భంగా మద్దతుగా స్థానిక నేతలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. సోమవారం రాత్రి వరకు కుంటయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కుంటయ్య సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా లోకేషన్ గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున గ్రామశివారులోని పొలం వద్ద అపస్మారకస్థితిలో పడి ఉన్న కుంటయ్యను కుటుంబసభ్యులు సిరిసిల్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు గజభీంకార్ రాజన్న, అక్కరాజు శ్రీనివాస్, అడ్డగట్ల భాస్కర్ తదితరులు దవాఖానకు చేరుకుని కుంటయ్యను పరామర్శించారు. కేటీఆర్ సూచనతో మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. తన కూతురు పెండ్లికోసం కొనుగోలు చేసిన భూమిని కబ్జాచేసి తంగళ్లపల్లికి చెందిన గంగ కృష్ణారెడ్డి, మల్యాల నాగరాజు అనే వ్యక్తులు తనను చాలా ఇబ్బందులకు గురి చేసినట్టు కుంటయ్య లేఖలో ప్రస్తావించారు.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు.. 585 మంది మృతి



ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం రోజురోజుకూ ముదురుతున్నది. గతవారం ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరిట దాడులు ప్రారంభించినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. వరుసగా ఆరో రోజు కూడా ప్రతిదాడులతో ఇరు దేశాలూ విరుచుకుపడుతున్నాయి. ఇక ఇరాన్ సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణువృద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులు కొనసాగిస్తున్నాయి. రాజధాని టెహ్రాన్ ) సహా పలు కీలక ప్రాంతాలు, నగరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ భారీ నష్టాన్ని చవిచూస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో ఇప్పటి వరకూ 585 మంది ప్రాణాలు కోల్పోయినట్లు మానవ హక్కుల సంఘాలు తాజాగా తెలిపాయి. దాదాపు 1326 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. మృతుల్లో 239 మంది టెహ్రాన్ వాసులు కాగా, 126 మంది భద్రతా సిబ్బంది, ఉన్నత అధికారులు ఉన్నట్లు సమాచారంటెహ్రాన్ ఖాళీ చేయండి: ఇజ్రాయెల్ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగర నడిబొడ్డున నివసిస్తున్న దాదాపు 3.30 లక్షల మందిని ఖాళీ చేయాలని ఇజ్రాయెలీ సైన్యం అంతకుముందు పిలుపునిచ్చింది. పశ్చిమాసియాలో అతి పెద్ద నగరాలలో ఒకటైన టెహ్రాన్‌లో దాదాపు కోటి మంది నివసిస్తున్నారు. ఇజ్రాయెల్ జనాభాకు ఇది దాదాపు సరిసమానం. బంకర్ బస్టర్ ఇవ్వండి..ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేసేందుకు తమకు '14వేల కిలోల బంకర్ బస్టర్' బాంబులను ఇవ్వాలని అమెరికాను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కోరినట్టు సమాచారం. ఇరాన్ అణు కేంద్రాలను ఇజ్రాయెల్ టార్గెట్ చేయగా, ఫోర్డో అణు శుద్ధి కర్మాగారాన్ని మాత్ర ధ్వంసం చేయలేకపోయింది. పర్వతప్రాంతాల్లో భూగర్భంలో నిర్మించిన ఈ అణు కేంద్రాన్ని ధ్వంసం చేసేందుకు బంకర్ బస్టర్‌ను వాడాలని ఇజ్రాయెల్ భావిస్తున్నది. అమెరికా వద్ద ఉన్న ఈ బాంబ్‌ను 'ఎంవోపీ'గా పిలుస్తారు. ఇది 200 అడుగుల బలమైన శిలను తుత్తునియలు చేయగలదు. నటాంజ్‌పై దాడి నిజమే: ఐఏఈఏఇరాన్‌లో అత్యంత రహస్యంగా, సురక్షితంగా నిర్వహిస్తున్న అణు స్థావరం నటాంజ్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌పై ఇజ్రాయెల్ అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించింది. భూగర్భంలో అత్యంత లోతులో ఉన్న నటాంజ్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు దాడి చేసినట్లు ఐక్య రాజ్య సమితికి చెందిన అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఏఈఏ) మంగళవారం వెల్లడించింది. భూమి లోపల ఎంతో లోతులో నిర్మించిన ఈ స్థావరాన్ని ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకోవడం ఇజ్రాయెల్‌కు సాధ్యం కాదని గతంలో అనేక దేశాలు భావించాయి. నటాంజ్ యురేనియం శుద్ధి కర్మాగారంలోని భూగర్భ విభాగాన్ని ఇజ్రాయెల్ నేరుగా కొట్టినట్లు తమ వద్ద సమాచారం ఉందని ఐఏఈఏ తెలిపింది.

## 'డబ్బులిచ్చి ఆమెతో ఎవరైనా శృంగారం చేయొచ్చు'
## శాడిస్ట్ భర్తకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరణ




న్యూ ఢిల్లీ, భార్యను సరిగా చూసుకోకపోవడమేగాక పలు విధాలుగా చిత్రహింసలు పెట్టి, ఇతరులతో శృంగారానికి బలవంతం చేసిన భర్తకు బెయిలు ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు (%ణవశ్రీష్ట్రఱ ొఱస్త్రష్ట్రశీబతీ%) నిరాకరించింది. నిందితుడిపై అత్యాచారం, సామూహిక అత్యాచార యత్నం, లైంగిక వేధింపులు, క్రూరమైన ప్రవర్తన, విశ్వాసాన్ని భంగపరచడం లాంటి అభియోగాలు నమోదై ఉన్నందున అతడికి బెయిల్ ఇచ్చేందుకు కోర్టు ససేమిరా అంది. ఇది సాధారణ వైవాహిక వేధింపుల కేసు కాదని నిందితుడి బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ గిరీశ్ కథపాలియా వ్యాఖ్యానించారు. కేసు వివరాల ప్రకారం.. మరిది లైంగికంగా వేధిస్తున్నాడని చెప్పినా భర్త నిర్లక్ష్యం చేసేవాడని, మాట వినకపోతే బ్లేడుతో నా చేతులను గాయపర్చి అలాగే వంట చేయించేవాడని, హొటల్‌కు తీసుకువెళ్లి స్నేహితులతో శృంగారంలో పాల్గొనమని బలవంతం చేస్తే తప్పించుకొని వచ్చానని బాధితురాలు ఫిర్యాదు చేసింది. నిందితుడు తన భార్య ఫొటోలతో నకిలీ ఇన్‌స్టా ఐడీ సృష్టించి.. 'డబ్బులిచ్చి ఎవరైనా శృంగారంలపాల్గొనవచ్చు' అంటూ ఆన్‌లైన్ ఆఫర్ ప్రకటించినట్లు బాధితురాలు కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొంది. ఈ వాంగ్మూలాన్ని పరిగణనలోకి తీసుకొన్న హైకోర్టు నిందితుడికి బెయిలు మంజూరుకు నిరాకరించింది. అతడి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## కుషాయిగూడ సమగ్రాభివృద్ధికి సంక్షేమ సంఘం కృషి : సింగిరెడ్డి మశేఖర్‌రెడ్డి



సంక్షేమ సంఘం కృషి చేస్తుందని సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణిగౌడ్, కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించా ఈ కార్యక్రమంలో అసోసియెషన్ ప్రతినిధులు చల్లా వీరేశం, చిత్తుల కిషోర్‌గౌడ్, కొడకండ్ల యాదయ్య, వాసుదేవ్ ముదిరాజ్, చల్లా ప్రభాకర్, చల్లా వెంకటేశ్, అనిల్‌బాబు, యవపురం రవి, లక్ష్మణ్‌గౌడ్, బాల్‌నర్సింహ్మా, బ్రహ్మాచారి, గోపాల్, చంద్రశేఖర్, శ్రీధర్, వెంకటేశ్‌గౌడ్, దినేష్, క్రాంతి, శంకర్‌గౌడ్, లావణం శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సుదర్శన్, బాలకృష్ణ, సాకేత్‌గౌడ్, రమేశ్ చౌదరి, లక్ష్మణ్, రాజేశ్, బాలరాం చౌదరి, సోనుచౌదరి, రాజుశర్మ, నర్సింహ్మా, శ్రీను, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమవుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకో కుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళ నలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.




# హిందీ బోధన తప్పనిసరి కాదు

**• మరో భాషను ఎంచుకునే అవకాశం ఉంది • హిందీపై వెనక్కి తగ్గిన మహారాష్ట్ర ప్రభుత్వం**

**ముంబై,జూన్ 18:** ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదివే పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. వ్యతిరేకత రావడంతోనే వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అయితే తప్పనిసరి అనే పదాన్ని నోటిఫికేషన్ నుంచి తొలగించింది. ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బుధవారం మహారాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. అందులో 'తప్పనిసరి' అనే పదాన్ని తొలగించింది. హిందీకి బదులు మరో భాషను ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పించింది. అయితే, ఆ భాష నేర్చుకోవాల నుకునే తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. అప్పుడే ఆ సబ్జెక్టు పాఠశాలలో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆ భాషకు సంబంధించిన ఉపాధ్యాయుడి నియామకం కుదరకపోతే ఆన్‌లైన్ ద్వారా తరగతులు జరుగుతాయని వెల్లడించింది. జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. ఈ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలోనే హిందీని తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనిపై 'మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన' అధ్యక్షుడు రాజ్ ఠాక్రేతో పాటు ఉద్ధవ్ ఠాక్రే నుంచి కూడా తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో దీనిపై పోరాడేందుకు ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

# డిఎన్ఎ పరీక్షలతో మృతుల గుర్తింపు



**• గుర్తించిన వారి మృతదేహాల అప్పగింత**

**అహ్మదాబాద్,జూన్ 18:** అహ్మదాబాద్‌లోప్రమాదానికి గురైన ఎయిరిండియా బోయింగ్ విమాన మృతుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. డిఎన్ఎ టెస్టుల ద్వారా గుర్తించిన వారి శరీరీ భాగాలను వారి కుటుంబాలకు అప్పగించారు. విపరీతమైన వేడిలో కాలిన శరీరాలను డెన్ఎ ద్వారా గుర్తించడం కష్టసాధ్యంగా మారినా చివరకు ప్రక్రియను ముగించారు. ప్రమాదం వాటిల్లిన ఐదు రోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు పక్రియ పూర్తయింది. దీనికోసం డీఎన్ఏ పరీక్షలపై ఆధారపడిన విషయం తెలిసిందే. 124 భౌతికకాయాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమీత్ సభర్వాల్‌కు మంగవారం ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తుచేసుకున్నారు. మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచారణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్-787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల 12న బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో.. అందులోని విద్యార్థులు భయాందోళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్ల సాయంతో కిందికి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా.. మరోవైపు నుంచి వీరు కిందికి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయసాయం



# భారత్‌కు పశ్చిమాసియా సెగ

ఉరుము ఉరిమి మంగలంమీద పడిన చందంగా ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య రగిలిన యుద్ధజ్వాలల ప్రభావం పరోక్షంగా భారత్‌పై పడే సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇరాన్- ఒమన్ దేశాలను విభజిస్తూ, పర్షియన్ గల్ఫ్‌కు దారితీసే కీలకమైన హర్మూజ్ జలసంధికి యుద్ధం విస్తరించినట్లు తాజాగా ఆ ప్రాంతంలో మూడు నౌకలు దగ్ధమవడాన్ని బట్టి తెలుస్తోంది. అదే నిజమైతే, భారత్ సహా అనేక దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితి ఎంతో దూరంలో లేదు. అత్యంత ఇరుకైన హర్మూజ్ జలసంధి ద్వారానే పశ్చిమాసియా దేశాలనుంచి ప్రపంచానికి రోజూ కోట్లాది పీపాల చమురు రవాణా అవుతూ ఉంటుంది.పశ్చిమాసియా దేశాలనుంచి భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. యుద్ధ సమయంలో ఈ మార్గం గుండా వెళ్తున్న చమురు ఓడలపై దాడులు చేసి, వైరిపక్షాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించడం కద్దు. నాలుగు దశాబ్దాల కిందట ఇరాన్ ఇరాక్ మధ్య యుద్ధం మొదలైనప్పుడు హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే చమురు ఓడలపై పరసర్పం దాడులు జరుపుకోవడంతో ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకున్న విషయం విస్మరించరాని అంశం. ఇరాన్ ఒమన్ దేశాలను విడదీసే హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. యుద్ధం ముదిరితే ఈ జలసంధిని ఇరాన్ మూసివేసే ప్రమాదం ఉంది. అలాగే ఇరాన్ నుంచి చమురును రవాణా చేసే ఓడలపై ఇజ్రాయెల్ దాడులు చేయనూవచ్చు. దీంతో చమురు అందక అనేక దేశాలు అల్లాడిపోవడం తథ్యం.భారత్‌కు సైతం ఒకప్పుడు ఇరానే అతి పెద్ద చమురు ఎగుమతిదారు. 2019లో అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్ నుంచి చమురు దిగుమతులు తగ్గించుకుని, రష్యా, ఇరాక్, సౌదీ అరేబియాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధిలో దాడులు పెరిగితే చమురు రవాణా స్తంభించిపోయి, ధరలు ఆకాశాన్నంటితే ఆ పరిణామం భారత్‌కూ ప్రమాద హేతువే. మరోవైపు దౌత్యపరంగానూ భారత్ చిక్కుల్లో పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రెండింటిలో ఏదో ఒక దేశాన్ని ఎంచుకోమంటే అది భారత్‌కు ఆత్మహత్యాసదృశమే అవుతుంది. అందుకే ఎప్పటిలాగే తటస్థ వైఖరిని అవలంబిస్తోంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని నిర్ద్వంద్వంగా ఖండించగా, భారత్ మాత్రం దౌత్యపరమైన మార్గాల ద్వారా యుద్ధానికి పరిష్కారం కనుగొనాలంటూ మధ్యేమార్గాన్ని అనుసరించింది.షాంఘై సహకార సంస్థలో ఇరాన్, భారత్ రెండూ సభ్యదేశాలే అయినప్పటికీ భారత్ గోడమీది పిల్లివాటాన్ని ప్రదర్శించడం అనేక విమర్శలకు దారితీసింది. బ్రెజిల్‌లో వచ్చే నెలలో జరగనున్న బ్రిక్స్ సదస్సు కూడా భారత్‌కు సంకటంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. బ్రిక్స్ దేశాల కూటమిలో ఇరాన్‌కు కూడా సభ్యత్వం ఉండటంతో భారత్ పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా మారబోతోంది. ఇరాన్‌ను సమర్ధించడం ద్వారా ఇజ్రాయెల్‌తో విభేదిస్తే అమెరికాతో కోరి కయ్యం తెచ్చుకున్నట్లే అవుతుంది. ఇక, ఇరాన్‌లో భారత్ ఇప్పటికే చేపట్టిన చాబహార్ ఓడరేవు నిర్వహణపై కూడా యుద్ధ మేఘాలు కమ్ముకున్నట్లే కనిపిస్తోంది. ఈ ఓడ రేవు కోసం భారత్ ఇప్పటికే కోట్లాది డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఓడరేవు దెబ్బతింటే, అది భారత్‌కు తీరని నష్టం కలిగిస్తుంది. మరోవైపు ఇరాన్‌లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులను క్షేమంగా స్వదేశానికి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. యుద్ధ నేపథ్యంలో ఇరాన్ గగనతలాన్ని మూసివేయడంతో టెహ్రాన్ నుంచి భూమార్గం ద్వారానే

## మద్నూర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట



**మద్నూర్: జూన్ 18** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మద్నూర్ అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ ఆధ్వర్యంలో ఈసిసి డే కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఇందులో భాగంగా సూపర్వై జర్ మాట్లాడుతూ:- అంగన్వాడి సెంటర్లో ఆట పాట ద్వారా విద్య నేర్పించడం జరుగుతుంది. ప్రైవేట్ స్కూల్ కు దీటుగా అంగన్వాడి సెంటర్లో ఆటపాటలు ద్వారా నేర్పించడం జరుగుతుంది. నూతన విద్యా విధానంలో భాగంగా డ్రాయింగ్ బుక్స్ ,పాటలు, ఆటలు ,కథలు, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి నెలలో నాలుగో శనివారం ఈ సి సి డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పిల్లలకు నేర్పించే ఆటపాటలకు సంబంధించిన విషయాలపై కార్యక్రమంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తో పాటు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, అంగన్వాడి టీచర్ ,అంగన్వాడీ ఆయా ,తల్లులు ,గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని చిన్న ఎక్లేరా గ్రామంలో అదే విధంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరిగింది. అక్షరాభ్యాసం కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది....

## రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

**డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం**



**నారాయణపేట జూన్ 18**
నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులతో పాటు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలకు ఉచితంగా మెడికల్ కిట్స్ పంపిణీ చేసిన ఉప్పల వెంకటేష్...



**కల్వకుర్తి:జూన్ 18,** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని 13వ,14వ, 15వ,22వ వార్డులలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్,తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు సూర్య ప్రకాష్,ఎడ్మ భోజి రెడ్డి,సైదులు గౌడ్,బావండ్ల మధు పాల్గొని గర్భిణీలకు కిట్స్ అందించారు.ఈ కార్య క్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,శేఖర్ గౌడ్,రాకేష్, ఆనంద్,సాయి,సుల్తాన్,మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయి విద్యార్థులను నమోదు చేయాలి




**గార్ల :జూన్ 18,** గార్ల మండల శేరిపురం గ్రామపంచాయతీ లో ని ప్రభుత్వ గిరిజన పాఠశాలను, ప్రభుత్వ పాఠశాల మర్రిగూడెం (ఎస్ ) లను మహ బూబాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి.దేశిరామ్ నాయక్ (డి డి) సందర్శించి బడిబాట లో విద్యార్థుల అడ్మిషన్ అడిగి తెలుసు కున్నారు. 100% విద్యార్థులను నమోదు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థుల సంఖ్య తగ్గితే ఉపాధ్యాయులను సుదూర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై పంపించడం జరుగుతుందన్నారు .తరగతి గదులను, టాయిలెట్, వంట గది, పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. గత నాలుగు సంవత్సరాల నుండి బోర్వెల్ పని చేయకపోవడం, మధ్యాహ్న భోజనానికి విద్యార్థి తాగునీటికి ఇబ్బంది కలుగుతుందని ప్రధానోపాధ్యాయులు గుగులోత్ బాలాజీ, కబ్బాకుల వెంకన్న అధికారికి విన్నవించారు. బోర్వెల్ బాగు చేయించుటకు సానుకూలంగా స్పందించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన వర్క్ ను పరిశీలించారు. ఎస్ సి ఆర్ పి మాలోత్ బుచ్చ నాయక్, తదితర గ్రామ నాయకులు పెద్దలు ఉన్నారు.

## భూవివాదం.కామెర ప్రేమ్ కుమార్ పై దాడి....

**దాడి చేసిన కామెర శంకరయ్య, %డ%కుటుంబ సభ్యులు...**
**చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన..ప్రేమ్ కుమార్ భార్య కామెర కరుణ.**



**చింతల మానేపల్లి :జూన్ 18.** కొమురం భీమ్ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలం బాలాజీ అనుకోడా గ్రామం లో భూవివాదం చోటు చేసుకుంది. బాలాజీ అనుకోడా గ్రామానికి చెందిన కామెర ప్రేమ్ కుమార్ కు బాలాజీ అనుకోడా శివారులో65/270/1, 65/48సర్వే నంబర్లతో కూడిన భూమి కలదు. ఇట్టి భూమిలో 2025జూన్ 12న పత్తి విత్తనాలు వేయగా, యపాలగూడ గ్రామానికి చెందిన కామెర శంకరయ్య %డ%కుటుంబ సభ్యులు అడ్డుతగిలి ప్రేమ్ కుమార్ పై దాడి చేయగా తల పై కొట్టగా రక్తం తో గాయం మైనది.వీరి వల్ల ప్రాణహాని ఉందని, ఇట్టి విషయం పై ప్రేమకుమార్ భార్య కరుణ చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసామనితెలిపారు.

## ఉట్స్ సారంగపల్లి జీపీ కి కేంద్ర /రాష్ట్ర బడ్జెట్ 2019 నుండి 2025 వరకు పనులు చేయకుండా స్వాహ చేసిన వారిపై చర్యలేవి?..

**ఆర్టీ ఐ ధరఖాస్తు ద్వారా సమాచారమివ్వని కార్యదర్శి ధర్మయ్య..**
**జీపీ లో అపరిశుభ్రత,సైడ్రైనేజిలో చెత్త చెదారం**
**శుభ్రత చేయని పారిశుధ్య కార్మికులు...**








**బెజ్జూర్ :జూన్ 18** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం పరిధిలోని ఉట్స్ సారంగపల్లి లో కొన్ని సంవత్సరాలనుండి 2019-2025,వరకు కేంద్ర/రాష్ట్ర బడ్జెట్ జీపీ లో ఎక్కడ కూడా పనులు చేయకుండా నిధులు స్వాహ చేసినట్లు గ్రామస్తులు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీపీ పరిధిలో సలుగుపల్లి, అర్క గూడ,మద్దిగూడ గ్రామాలున్నవి.గత సర్పంచు ఇష్టనుసారంగా వచ్చిన బడ్జెట్ పనులు చేయడకుండా స్వాహ చేశారు.ఇట్టి విషయం పై కార్యదర్శి ధర్మయ్య కు ఆర్టీ ఐ ద్వారా దరఖాస్తు పెట్టిన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. ఒకవ్యక్తి కి ఫోన్ ద్వారా మాట్లాడి ఇస్తాను అంటూ సమయం వృధా చేస్తూ దరఖాస్తు దారున్ని అవమాన పరుస్తున్నారు. జీపీ లో పనులు చేసినట్లు ఎంబిలు లేవని, ఇష్టనుసారంగా వ్యవహరించి బడ్జెట్ ఖాళీ చేసారని గ్రామస్తులు చర్చించు కుంటున్నారు. జీపీ లో 10సంవత్సరాలనుండి వచ్చిన బడ్జెట్ ఏమైంది లెక్కలు చెప్పండి. సమాచారం ఇవ్వండి అంటూ అడిగిన ఇవ్వడం లెదు. ఇందులో కార్యదర్శి పాత్ర ఉన్నట్లు అనుమానంగా ఉంది. జీపీ లో ఎక్కడ వేసినగొంగడి అక్కడే అన్నట్లుంది. గ్రామస్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నేనే నాకేంటి అంటూ మరుగుదొడ్ల బిల్లులు, ఇంకుడుగుంతలా బిల్లులు, జీపీ వచ్చిన బడ్జెట్ స్వాహ చేసిప్రజా ధనాన్ని దోచుకొన్నారు.. జె ఇ ని వివరణ కోరగా నేను ఒక్క ఎం బి పై సంతకం పెట్టాలేదు. నాకేం తెలియదు అంటూ చేతులు ఎత్తేశారు. జీపీ బడ్జెట్ ఏమైనట్లు?. అధికారులకు పిర్యాదు చేసిన, ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగిన ఇవ్వకుండా ఏజెన్సీ జీపీ ఐనా ఈ గ్రామాలు అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా వచ్చిన బడ్జెట్ పై, పనులు ఎక్కడ చేశారు? ఎంబిలు ఎక్కడ? పనులు చేసినట్లు బిల్లులు డ్రా ఏవిదంగా చేశారు? ఎం బి లపై సంతకాలు పెట్టిన జెఇ ఎవరు? బడ్జెట్ ఏ విదంగా స్వాహ చేశారు? మిగులు బడ్జెట్ ఎంత? జీపీ లో ఎదిరించే వారు లేకుంటే బెదిరించే వారి రాజ్యం అన్నట్టుఉంది, అడిగితే సమాధానం ఇవ్వకుండా దాటావేస్తున్న కార్యదర్శి ధర్మయ్య.. 4 లక్షలు డ్రా చేస్తే లెక్కలు చూపకుండా స్వంత గా వాడుకున్నారని గ్రామస్తులు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇందిరమ్మ ఇండ్లలో పూర్తి సర్వే చేయకుండా నిరుపేదలకు అన్యాయం చేశారు. ఉన్నళ్ళ కే ఇండ్లు?. గరిబోళ్ల పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మకమిటీని రద్దుచేసి న్యాయం చేయండి అని మహిళ లు జీపీ ముందు నిరసన తెలిపిన న్యాయం చేయని కార్యదర్శి, ఉన్నత అధికారులు. ఇట్టి విషయలపై ఎంపిడిఓ ను సంప్రదించగ నాపిరియడ్లో ఎం జరుగా లేదని, జీపీ లోనే మరుగుదొడ్డి పూర్తి కాలేదంటే, చుట్టూ గ్రామాల పరిస్థితి సమస్యలు అంత ఇంత కాదు. 10 సంవత్సరాల నుండి కనీసం అర్కగూడ, మద్దిగూడ లో సైడ్ డ్రైనేజి లు నిర్మాణలు చేయలేని పాలకులు, అన్ని సమస్యలే? ఐనా క్షేత్ర స్థాయిలో విచారణ జరపాలని ప్రజాదనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని రికవరీ చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు అక్షరా భ్యాసం



**సిర్పూర్ టౌన్ :జూన్18** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని సొస్పేట్,చిన్న వాడ,(6)బై భీమ్ నగర్, పేట్ మహిళలోని సెంటర్ (9) కేంద్రాల్లో టీచర్లు కల్పన, ఉమా,సాధిఖా బేగం, విమల అమ్మ మాట అంగన్వాడి బాట కార్య క్రమంలో భాగంగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమము ఏర్పాటు చేశారు.వారం రోజుల పాటు జరిగిన ఈ కార్యక్ర మంలో నేతలో ముగియ నున్న సందర్భంగా ఈరోజు అంగన్వాడి చిన్నారులు వారి తల్లిదండ్రులతో లతో కలసి అన్న ప్రసాదం,అక్ష రాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులకు ఓనమాలు దిద్దించారు.అంగన్వాడీ టీచర్లు కల్పన,సాధిఖా బేగం,విమల,ఉమా మాట్లాడుతూ! తెలంగాణ ప్రభుత్వం నూతన విద్య సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా అమ్మ మాట అంగనవాడి బాట కార్యక్రమాన్ని జూన్ 15 నుండి 17వ తేదీ వరకు అంగన్వాడి సేవలో భాగంగా అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహారం - ఆరోగ్య విద్య వంటి సేవలను అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి భోజనంలో ప్రతి బుధవారం బిర్యాని, కోడిగుడ్లు,పోషకాహారాలను చిన్న పిల్లలకు,గర్భిణీ లకు అందజేయడం జరుగుతుందని అన్నారు. మరియు ప్రభుత్వం శిశు సంక్షేమశాఖ ద్వారా శిశువు లు,గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో అన్ని రకాల పోషక ఆహారాలు అందిస్తున్నారని అన్నారు. చిన్నారులను ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగ న్వాడికి కేంద్రాలకు పంపించి సెంటర్లలో ఇచ్చే పోషకాహారం తీసుకునేలా చూడాలని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటా రని అన్నారు.ఈ కార్యక్ర మంలో అంగన్వాడి టీచర్లు కల్పన, సాధిఖా బేగం, ఉమా,విమల హెల్పర్ రాజేశ్వరి,యుక్త వయస్సు గల కిషోర బాలికలు, చిన్నారులు వారి తల్లిదం డ్రులు తదితరులు పాల్గొ న్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం






**మేళ్లచెరువు జూన్ 18** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మేళ్లచెరువు మండల కేంద్రంలోని జరిగిన రామ కృష్ణారెడ్డి ఇంటి వద్ద బుధవారం హుజూర్నగర్ నియోజకవర్గ హుజూర్ నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అరుణ్కుమార్ దేశ్ముఖ్ మాట్లాడుతూ మీ అందరి కృషి శ్రమ తో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకుపోయి అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా బాధ్యత మీదని, గ్రామ,మండల ,జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు అలాగే క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకుపోయి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలాలు, గ్రామాల్లో పార్టీ పునఃనిర్మాణం జరగాలని, అనుబంధ సంఘాలు, యువజన సంఘాలు బలోపేతం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవిరెడ్డి రామ్మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఇరగల రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా మల్లెల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా లకావత్ సైదులు, మల్ రెడ్డి కృష్ణారెడ్డి , రేపాకుల కోటయ్య, జానయ్య, ప్రచార కార్యదర్శిగా పులిచింతల అంజిరెడ్డి, కోశాధికారి మోర్తాల సీతారెడ్డి, మాదారం మాజీ సర్పంచ్ బాల రాజు, అంతయ్య, పస్యరామిరెడ్డి గుగులో శీను తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పెద్దకర్మ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన యువకుడు..



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: జూన్ 18**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని గురుపేట గ్రామానికి చెందిన కోట్రంగె పార్వతీ w/o శంకర్ వీరికి ఇద్దరు పిల్లలున్నారు.పార్వతి దీర్ఘకాల వ్యాధి తో గత 12 సంవత్సరాల నుంచి అప్పుచేసి ఎన్నో హాస్పిటల్లో తిరిగి ఎన్నో ఖర్చు చేసిన విధి వక్రీకరించి 14/6/2025- శనివారం రోజున తుది శ్వాస విడిచారు.రేక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం కావడ్తి పెద్దకర్మ కార్యక్రమం కొరకు ఆర్థిక సహాయం అందించి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకుందాం అని యువకుడు మోర్లే పాండ్ రంగ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.బుధవారం రోజున పెద్దకర్మ దిన కర్మ కొరకు దాతలు అందించిన ఆర్థిక సహాయం మరియు తనకు తోచిన సహాయాన్ని మొత్తం కలిపి 11200 అక్షరాల పదకొండు వేల రెండు వందల రూపాయలు మృతుని కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాలి సంఘం నాయకులు పూలే సేవ సమితి సభ్యులు నికోడే హనుమంతు చౌదరి విజయ్ యువకులు కమలాకర్ విలాస్ సురేష్ బాపురావు చంద్రశేఖర్ సాయి చిలకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన మురికి కాలువల నిర్మాణం చేపట్టండి



**కల్వకుర్తి:జూన్ 18,** కల్వకుర్తి మున్సిపల్ పట్టణం విద్యా నగర్ కాలనీలో బ్రహ్మం గారి దేవాలయం వెనుక భాగంలో ఉన్న మురికి కాలువలతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే చాలు మురికి కాలువ లోకి వరద నీరు చేరడంతో,పొంగి ప్రవహిస్తున్న మురికి నీరు బయటకు వచ్చి కాలి ప్రదేశంలో చేరడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో స్థానికులు అక్కడ నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి, దుర్వాసన వల్ల దోమలు పెరిగి పోయాయి అంటూ వాపోయారు. 1999 సంవత్సర కాలంలో కట్టిన మురికి కాలువలు ఉండటం వల్ల ఈ ప్రధాన సమస్య ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ పట్టణం అంత అభివృద్ధి చెందుతుంటే, ఇక్కడ మాత్రం ఇంకా పాత మురికి కాలువలు నిండి మురికి నీరు నిలిచి ఉంటున్నాయి అని మండి పడ్డారు. అధికారులు స్పందించి నూతన మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని కోరారు. లేని యెడల కాలనీ వాసులు అంత ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై మధు



**గుర్రంపోడు: జూన్ 18** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామపంచాయతీలో రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఎస్ఐ పి. మధు పాల్గొని ప్రమాదాల నివారణ పై గ్రామ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు కే యం రాజు, గ్రామ పోలీసు చంద్రశేఖర్ పురుషోత్తం, మురళి, సత్యం,అధికారి కిరణ్ కోర్టు కానిస్టేబుల్ శ్రవణ్,గ్రామస్తులు గట్టుపల్లి మణిపాల్ రెడ్డి,బైరెడ్డి విజయకుమార్,రంగారాజు, వెంకటేశ్వర్లు, వెంకటాపురం అప్పాలు, మాసిన కొండల్ రెడ్డి, మాసిన వెంకట్ రెడ్డి, పసునూరి కృష్ణయ్య, కేతపల్లి నవీన్,గిరి,వెంకట్ రెడ్డి, గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ధనాపురం గ్రామ దళిత సర్పంచును బహిరంగ ప్రదేశంలో అవమానపరిచిన కూటమి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఎం ఆర్ పి ఎస్

**ఆదోని :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఆదోని ఎంఆర్పిఎస్ టౌన్ కన్వీనర్ వన్నెల మణికంఠ మరియు టౌన్ ఇంచార్జ్ గుమ్మల బాలస్వామిఆధ్వర్యంలో సమావేశ నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యులుగా ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ పి. మనోజ్ మాదిగ, కో ఇన్చార్జ్ బండారి గిడ్డయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎం . బీమా మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి మాదాస్ జగన్ మాదిగ, పాల్గొని వారు మాట్లాడుతూ, కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం లోని ఆదోని మండలం ధనాపురం గ్రామంలో 16 .06. 2025 తేదీన కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలు తెలుసు కోవడానికి "ప్రజల కోసం మీ ప్రార్థసారథి "అనే నినాదంతో ధనాపురం గ్రామంలో ఆంజనేయస్వామి గుడి పరిసర ప్రాంతాల్లో మీటింగ్ నిర్వహించడం జరిగింది. లిఅక్కడ ఉన్న గ్రామ సర్పంచ్ ను ఎమ్మెల్యే డాక్టర్ ప్రార్థ సారథి గారు గ్రామ సర్పంచ్ గారిని పైకి రావలసిందిగా కోరడం జరిగింది. ఆ సందర్భంలో గ్రామ టిడిపి నాయకులు మరియు టిడిపి సీనియర్ నాయకురాలు మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గుడిసె ఆది కృష్ణమ్మ గారు కలుగజేసుకొని వాళ్లు ఎస్సీలు ఎస్సీలు అని బహిరంగ ప్రదేశంలో అవమానకరంగా ఎమ్మెల్యే గారికి చెవి దగ్గర చెప్పడం జరిగింది. అక్కడ ఎమ్మెల్యే గారు సర్పంచ్ ఎస్సీ నా,బీసీ నా ,రెడ్డి నా, కమ్మ నా అని అడగలేదు సర్పంచ్ గారు స్టేజ్ మీద రాయండి అని పిలిచాడు. దానికి సమాధానంగా ఎస్సీలు ఎస్సీలు అని దళిత సర్పంచిని అని అవమానపరిచి ఈ నియోజకవర్గంలో ఉండే రాష్ట్రంలో ఉండే దళితులను మనోభావాలు దెబ్బ తినే విధంగా



అవమానపరిచే విధంగా మాట్లాడిన ధనాపురం గ్రామగ టిడిపి నాయకుడి పై మరియు టిడిపి సీనియర్ నాయకురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పై వారి వారి పార్టీల అధినేతలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పోలీసులు కూడా అట్రాసిటీ యాక్ట్ ప్రకారం బహిరంగ ప్రదేశంలో ఒక దళిత సర్పంచును అవమాన పరిచే విధంగా మాట్లాడినందుకు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది కాబట్టి సుమోటోగా తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. అదేవిధంగా ఎమ్మెల్యే పార్థసారథి గారు నియోజకవర్గ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి, అదే కోవలోనే దనాపురం గ్రామ సర్పంచ్ కూడా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాపతినిది ఎమ్మెల్యేగా మీకు నియోజకవర్గం లో ఎ విధమైన ప్రోటుకాలు ఉంటాదో సర్పంచ్ గారికి కూడా గ్రామంలో అదే విధమైన ప్రోటోకాల్ ఉంటుంది. దాన్ని గమనించి సర్పంచి గారిని పక్కన పెట్టుకొని లేక పైకి రాను అన్న కూడా అక్కడ గ్రామ పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొనిఎమ్మెల్యే గారె కింద దిగి మీటింగ్ జరిపి ఉంటే హుందాతనంగా బాగుం డేది అని ఈ సందర్భంగా తెలియజేస్తు న్నాం.అలా గాకుం డా ప్రజాప్రతినిధులే ఈ విధంగా చేస్తే ప్రజలకు సమాజానికి ఏ మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారు. భారతదేశాని కి స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుసున్న కూడా ఈ విధమైనటు వంటి అంటరానితనం ఇంకా ఉంది అంటే మనం సమాజంలో ఉన్నామా ఇంకా ఎక్కడై నా ఉన్నామా అనీ ఎమ్మార్పీఎస్ తరపున అడు గుతున్నాం. కావున ఆదోని ఎమ్మెల్యే గారు ఈ సంఘటన పైన వివరణ ఇవ్వాలని మరియు దళితులపై ఎస్సీలపై మాకు వివక్షత లేదు అనుకుంటే ఎక్కడైతే అవమానం జరిగిందో ఆ గ్రామంలో ఎమ్మెల్యేగా సార్ గారి మరియు టిడిపి నాయకు రాలు ఆది గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో దళిత సర్పంచు ను మరియు దళితులను ఆలయ ప్రవేశం చేపించాలని ఈ సందర్భం గా డిమాండ్ చేస్తునామ్.దళితులు ఆకలి అయిన భరిస్తాము గానీ అవమానని భరించలేము అని ఈ సందర్భంగా తెలియజేసు_న్నాం లేనిపక్షంలో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయక త్వంలో దళిత సంఘాలను కలుపుకొనిపెద్ద ఎత్తున నిరసన కార్య క్రమాలు జరుపుతామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్ర మంలో టౌన్ కో దత్తు మాదిగ, టౌన్ కోకన్వీనర్ y.సుధాకర్ మాదిగ, మండల ఇన్చార్జ్ హుస్సేన్ అప్ప మాదిగ ఎమ్మెస్పీ నాయ కులు శాంతిరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు అంజినప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు జైమాదిగ జైమందకృష్ణ మాదిగసామాజి కఉద్యమ నమస్కారాలతో ఆదోని నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు

# నేడు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం





**జగిత్యాల :** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం లో ఏఐసీసీ మీనాక్షి నటరాజ్ గారు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా పరిధిలోని కోరుట్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా మండలంలో మీటింగ్ అనంతరం గ్రామ అధ్యక్షులు మండల అధ్యక్షులు బ్లాక్ అద్యక్షుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యుల అంజన్ కుమార్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు వెన్నెముకల లాంటివారని కార్యకర్తలను గుర్తించి నిజమైన కార్యకర్తలను ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీని బలోపితం చేయడానికి నిజమై_న కార్యకర్తలకు ప్రతినిత్యం కల్పించాలని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మీ నాయకత్వంలో స్థానికంగా గెలవాలని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు. పేదలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ దేశానికి మన రాష్ట్రానికి చేసిన కార్యక్ర మాలను కూడా ప్రజల వద్దకు తీసుకుపోయి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా తెలియ జేయడం జరిగింది.అనంతరం కోరుట్ల నియోజకవర్గం మండలం అధ్యక్షు లు. బ్లాక్ అధ్యక్షులు దరఖాస్తుల స్వీకారణ మరియు మెట్టుపల్లి. ఇబ్రహీంపట్నం. మల్లాపూర్ మండలాలు అధ్యక్షులు మరియు బ్లాక్ అధ్యక్షుల కూడాదరఖాస్తుల స్వీకరణ తీసుకోవడం జరిగిం ది.పిసిసి రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీల కులు వైద్యుల అంజన్ కుమార్ మరియు కత్తి వెంకటస్వామి గారి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం నీర్వహిచడం జరిగింది.

# కన్నుల పండుగగాశ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు...

**తిమ్మాపూర్ :** మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ జరిగాయి. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు , అభిషేకం , హెూమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, దేవాలయ కమిటీ బాధ్యులు గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, సల్ల మల్లేశం, ఐతం వెంకన్న, బండి కుమార్, నూనె మధు , కొట్టాల శ్రీనివాస్ , వరాల నరసింగం, వకుళభరణం శ్రీనివాస్, బూట్ల కరుణాకర్, నారాయణ , సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, చిందం అంజి , కొత్తూరి శ్రీనివాస్,




జంగపల్లి వినయ్, ప్రశాంత్, స్వామి, రమేష్, వెంకటేష్ తదితరులతోపాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ మహిళలు , అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నారింజ పండ్లను తిన్న తరువాత వాటి తొక్కలను పడేయకండి.. అనేక లాభాలను పొందవచ్చు..

నారింజ పండ్లను తినడం వల్ల ఎన్ని లాభాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. నారింజ పండ్లను కొందరు నేరుగా తింటే, కొందరు జ్యూస్‌లా తయారు చేసి తీసుకుంటారు. అయితే నారింజ పండ్లు మాత్రమే కాదు వాటి తొక్కలు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. నారింజ పండు తొక్కలతో టీ తయారు చేసి తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నారింజ పండ్లను తిన్న వెంటనే తొక్కను పడేస్తారు. కానీ ఆ తొక్కలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. అవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుక ఇకపై నారింజ పండ్లను తింటే తొక్కను మాత్రం పడేయకండి.చర్మ సంరక్షణకు..నారింజ పండు తొక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, లైమోనీన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ సంబంధ వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండు తొక్కలతో తయారు చేసిన టీని తాగితే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గి కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో చర్మ కణాలు పునరుత్తేజం చెందుతాయి. ఫలితంగా యవ్వనంగా కనిపిస్తారు. కాంతివంతంగా చర్మం మారుతుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. నారింజ పండు తొక్కలను పేస్ట్‌లా చేసి పలు రకాల ఫేస్ ప్యాక్‌లలోనూ ఉపయోగించవచ్చు. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.జీర్ణ సమస్యలకు..నారింజ పండు తొక్కల్లో ఫైబర్



అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అజీర్తిని తగ్గిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ తొక్కల్లో ఉండే విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో శరీరం సీజనల్ వ్యాధులపై పోరాటం చేస్తుంది. దగ్గు, జలుబు, ఫ్లూ వంటివి తగ్గిపోతాయి. ఇన్‌ఫెక్షన్లు, ఇతర రోగాల నుంచి బయట పడవచ్చు. నారింజ పండు తొక్కల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. దీంతో రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీని వల్ల హృదయ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్, గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు.ఆర్థరైటిస్ నొప్పులకు..నారింజ పండు తొక్కలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. అలాగే బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. నారింజ పండు తొక్కలతో తయారు చేసే టీని సేవిస్తుంటే శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపులు సైతం తగ్గిపోతాయి. నారింజ పండు తొక్కల టీ తాగితే ముక్కు దిబ్బడ తగ్గిపోతుంది. శ్వాసమార్గాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా ఆడుతుంది. రాత్రి పూట ఈ టీని సేవిస్తుంటే గురక సమస్య నుంచి విముక్తి కలుగుతుంది. ఈ తొక్కలతో తయారు చేసిన టీని రోజూ తాగుతుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. ఇలా ఈ తొక్కలతో మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# పార్టీ కోసం నిరంతరం కష్టపడే నాయకులకు ముఖ్యమైన పదవులు ఇవ్వాలి



**పత్తికొండ :** పత్తికొండ అసెంబ్లీ నియోజక వర్గం శాసనసభ సభ్యులు కె. ఇ. శ్యాంబాబు గారిలి సమక్షం లో తెలుగుదేశం పార్టీ మద్దికెర మండలం సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ మరియు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె. రామ కృష్ణ పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోతెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల విధి విధానాల గురించి తెలియ జేస్తూ పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలకు ముఖ్యమైన పదవులు ఇవ్వాలని అనుబంధ సంస్థలను మరియు కమిటీలను ఎన్నుకోవాలని మరియు అనుబంధ సంస్థ కమిటీలను వేయడం జరుగుతుంది .సామాజిక సమతుల్యం ప్రకారం అన్ని వర్గాలకు పదవులు కల్పించి మహిళలకు ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలను అభివృద్ధి ప్రజలకు తెలియజేసే అటువంటి కార్యకర్తలను ఎన్నుకోవాలి ఈ కార్యక్రమంలో మద్దికేర మండలం తెలుగుదేశం పార్టీకర్నూల్ పార్లమెంట్ కార్యదర్శి ధనుంజయ యాదవ్ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం: చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

**విజయవాడ:** కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తుం దని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చిన్న కుమా రుడు హర్షిత్ రెడ్డి మండిపడ్డారు. బుధ వారం ఆయన మీడియాతో మాట్లాడు తూ.. మా అన్నపై మొదట హత్య కేసు పెట్టారు. మా నాన్నపై ఫాక్సో కేసు పెట్టారు. కేసుల పేరుతో లుక్



అవుట్ నోటీసులు ఇచ్చి వేధింపులకు గురి చేస్తున్నారు" అని హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు.లిక్కర్ వల్ల మా కుటుంబం మొత్తం నాశనమైంది. మేము లిక్కర్ ఎప్పుడూ పంచ లేదు, విక్రయించలేదు. మాపై తప్పుడు కేసులు పెట్టారు. న్యాయస్థానంలో తేల్చుకుంటాం. మా గన్ మ్యాన్, పీఏ, మా సిబ్బందినీ కూడా బెదిరిస్తున్నారు. లిక్కర్ కేసులో ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నాం.మా వ్యాపార పనుల రీత్యా విదేశాలకు వెళ్తుంటే పారిపోతున్నామని ప్రచారం చేస్తున్నారు. మా పై పెట్టిన అక్రమ కేసులను మేము ధైర్యంగా ఎదుర్కొంటాం.మా అన్నపై కేసు పెట్టారు.. మా నాన్నపై కేసు పెట్టారు. నేను మా అమ్మ మాత్రమే మిగిలి ఉన్నాం. మాపై కేసులు పెట్టినా కూడా మేము సిద్ధంగా ఉన్నాం" అని హర్షిత్‌రెడ్డి చెప్పారు.

# ఈ విత్తనాల గురించి మీకు తెలుసా..? అద్భుతమైన లాభాలను అందిస్తాయి..!



నారింజ, ఎరుపు రంగులో మిక్స్ అయి ఉన్న ఈ విత్తనాలను మీరు ఎప్పుడైనా చూశారా..? వీటినే అన్నాట్టో సీడ్స్ అంటారు. ఈ విత్తనాలను సహజసిద్ధమైన ఫుడ్ కలరింగ్, ఫ్లేవరింగ్ ఏజెంట్‌గా ఉపయోగిస్తారు. అయితే ఈ విత్తనాల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. వీటి ద్వారా మనం పలు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అన్నాట్టో సీడ్స్‌లో అనేక రకాల శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా బిక్సిన్, నోర్‌బిక్సిన్ వంటి కెరోటినాయిడ్స్ ఈ విత్తనాల్లో అధికంగా ఉంటాయి. అందుకనే ఈ విత్తనాలు ఆ రంగులో ఉంటాయి. అన్నాట్టో విత్తనాల్లో టోకోట్రైనాల్స్ ఉంటాయి. ఇది మన శరీరంలో విటమిన్ ఇగా మారుతుంది. టెర్పిన్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా ఈ విత్తనాల్లో అధికంగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.గుండె ఆరోగ్యానికి..ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. వయస్సును వెనక్కి మళ్లించడంలోనూ ఈ విత్తనాలు అద్భుతంగా పనిచేస్తాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. అన్నాట్టో విత్తనాలలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ విత్తనాల్లో ఉండే టోకోట్రైనాల్స్ మన శరీరంలో విటమిన్ ఇ గా మారి రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీంతో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.క్యాన్సర్లు రాకుండా..అన్నాట్టో విత్తనాల్లో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చు. ఈ విత్తనాల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి పలు రకాల బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నవారు లేదా చర్మ సమస్యలు ఉన్నవారు ఈ విత్తనాలను తీసుకుంటే ఫలితం ఉంటుంది. గాయాలు, పుండ్లు కూడా త్వరగా మానుతాయి. ఈ విత్తనాల్లో క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కునేలా చేస్తుంది. కిడ్నీల ఆరోగ్యం కోసం కూడా ఈ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. శరీరంలోని వ్యర్థాలను కిడ్నీలు మరింత సమర్థవంతంగా బయటకు పంపేలా చేస్తాయి.ఎలా తీసుకోవాలి..?అన్నాట్టో విత్తనాల ద్వారా లాభాలు చాలానే ఉన్నాయి. అయితే మరి ఈ విత్తనాలను ఎలా తీసుకోవాలి..? అని చాలా మందికి సందేహం వస్తుంది. ఇక ఈ విత్తనాలను ఎలా తినాలంటే.. వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా మెత్తని పొడిలా చేసి మీరు రోజూ చేసుకునే వంటలపై చల్లి తినవచ్చు. అన్నాట్టో సీడ్స్‌కు చెందిన ఆయిల్ కూడా లభిస్తుంది. దీన్ని కూడా ఉపయోగించవచ్చు. అన్నాట్టో విత్తనాలకు చెందిన ట్యాబ్లెట్లు కూడా లభిస్తాయి. అయితే వీటిని డాక్టర్ సలహా మేరకు వాడుకోవాల్సి ఉంటుంది. ఇలా అన్నాట్టో సీడ్స్‌తో అనేక లాభాలను పొందవచ్చు.ం

# లివర్ క్యాన్సర్... ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త!

ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు. అందుకే ఆరోగ్యం విషయంలో ప్రతీ ఒక్కరికీ సరైన అవగాహన ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో అనే విషయం అందరికీ తెలిసి ఉండాలి. మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన ఆర్గాన్ లో ఒకటి కాలేయం. మన శరీరంలో అనేక ముఖ్యమైన పనులు చేసేదిగా దీనికి గుర్తింపు ఉంది. లివర్ సరిగా పనిచేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం.కాలేయం జీర్ణక్రియకు మూలం ముఖ్యంగా రక్తాన్ని శుద్ధి చేయడం, మన జీర్ణక్రియకు సహాయపడడం వంటి పనులు కాలేయం చేస్తుంది. కాలేయం మన శరీరంలో ఉన్న రక్తంలో ఉన్న మలినాలను శుద్ధి చేయడానికి సహాయపడుతుంది. పైత్య రసాన్ని ఉత్పత్తి చేసి కొవ్వులను జీర్ణం చేయడంలో సహాయం చేస్తుంది. మన జీర్ణక్రియకు కాలేయం దోహదం చేస్తుంది. కాలేయం గ్లూకోస్ ను గ్లైకోజెన్ రూపంలో నిల్వ చేస్తుంది.కాలేయం సరిగ్గా పని చేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తుంది. కాలేయం శరీరంలోని హాని కరమైన పదార్థాలను నిర్వీర్యం చేసి శరీరానికి హాని కలగకుండా కాపాడుతుంది. అటువంటి కాలేయం సరిగ్గా పని చేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే అటువంటి కాలేయానికి కూడా క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉంది. అందుకే మనం కాలేయ ఆరోగ్యంపైన దృష్టి పెట్టాలి. ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి. మంచి జీవన శైలిని అలవర్చుకోవాలి. పెను ప్రమాదాలు రాకుండా చూసుకోవాలి.కాలేయ క్యాన్సర్ లక్షణాలు క్యాన్సర్ మహమ్మారి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకరంగా మారుతున్న తరుణంలో కాలేయ క్యాన్సర్ గురించి తెలుసుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది. కాలేయ క్యాన్సర్ యొక్క లక్షణాలు ప్రారంభ దశలలో గుర్తించడం కష్టంగా ఉండవచ్చు. కానీ కాలక్రమేణా లక్షణాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. కొన్ని కాలేయ క్యాన్సర్ యొక్క సాధారణ లక్షణాలను గమనించినట్లయితే ఇందులో అకస్మాత్తుగా బరువు తగ్గడం ఒకటి ప్రధానంగా కనిపిస్తుంది.

# సక్రమంగా పౌష్టికాహారం అందజేయండి : పి ఓ సింహాచలం



**అల్లూరి :** రంపచోడ వరం డివిజన్ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, సక్రమం గా పౌష్టిక ఆహారాన్ని అందచేయాలని,ఐ టి డి ఏ, పి ఓ, సింహాచలం ఆదేశించారు. రంపచోడవరం మండలం, ఎర్రంపాలెం అంగన్వాడి కేంద్రాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాల న్నారు. చిన్నారులకు చదువుల పట్ల ఆసక్తి పెరిగేలా, విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు.

# చనిపోయిన వారిని పరామర్శించడం తప్ప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి



**కర్నూల్ :** హొళగుంద మండల కేంద్రం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ జగనన్న పల్నాడు జిల్లా సత్తేనపల్లె తాలూకా రెంటపల్ల కు గ్రామం లో పోలీస్ కూటమి నాయకులు ఒత్తిడికి చనిపోయిన వైయస్సార్ సీపీ నాయకుడు నాగమల్లేశ్వరరావు కుటుంబం పరామర్శించటం కోసం వెళ్ళితే జగనన్న చుడానికి వచ్చే కార్యకర్తలు రాకుండ రెంటపాల్ల గ్రామం చుట్టూ చెక్ పోస్టులు పెట్టి కార్యకర్తలు ఇబ్బంది పోలీస్ ఇబ్బంది పెడుతున్నారు ప్రజాస్వామ్యం మనిషి తిరగడానికి కూడా స్వేచ్ఛ లేదా కానిసిం కుటుంబం మాట్లాడినికి కూడా స్వేచ్ఛ లేదా రాష్ట్రము పోలీస్ పెట్టి ఎన్ని రోజులు జగనన్న అడ్డుకుంటారు ఎన్ని చెక్ పోస్టులు పెట్టిన రాష్ట్రము ఉన్న పోలీస్ మెత్తం పెట్టిన జగనన్న మీద ఉన్న అభిమానం అడ్డుకులేరు అదేవిదంగా అరిచేయ్యి అడ్డు పెట్టి సూర్యకిరణాలు ఆపలేరు జగనన్న మీద ఉన్న అభిమానం ఎవరు కూడా అపలేరు అన్నారు

# ఆదోని మండలం 104 బసాపురం లోభారత కమ్యూనిస్టు పార్టీ శాఖ మహాసభలను ఘనంగా జరుపుకోవడం జరిగింది



**ఆదోని :** ముందుగా పార్టీ పతాకాన్ని ఆ గ్రామ శాఖ నాయకులు కరెంటు ఈరన్న ఆవిష్క రించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు ,ఆదోని ఏపీ రైతు సంఘం నియోజ కవర్గపు కార్యదర్శి బి. ఎల్లప్ప వ్యవసాయ కార్మిక సంఘం నాయకు లు కొత్తూరు గంగన్న శేషన్న. 104 బసాపురం గ్రామ శాఖ గుడిసె ఈరన్న భీమన్న పశువులు రామలింగా ఆంజనేయులు ఆనందు గణేష్ మునియప్ప మల్లప్పనాయకులుతదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ లో ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ 99 ఏళ్లు పూర్తిచేసుకుని 100 వ సంవత్సరంలో అడుగు పెడుతున్నటువంటి సందర్భంగా పార్టీ చేసిన ఉద్యమాలను త్యాగాలను బలిదానాలను గుర్తు చేసుకోవడం జరిగింది. దేశ స్వాతంత్ర పోరాటంలో అనేకమంది జైల్లలో నిర్బంధించబడి. ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని రాజ భరణాల రద్దు. బ్యాంకుల జాతీయకరణ కొరకు దున్నే వాడికి భూమి ఇవ్వాలని దేశ స్వాతంత్రానంతరం నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి 4500 మంది యువకమ్యూనిస్టుల బలిదానాల ద్వారా 10 లక్షల ఎకరాల సాగు భూములను పేద ప్రజలకు పంచిన ఘనత ఎర్రజెండాదేనని. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు విస్మరించి మతతత్వ శక్తులను ప్రోత్సహిస్తూ దేశానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నారని మన రాష్ట్రంలో సంవత్సరం క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం మేము అధికారం వస్తేమన రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక తరగతి హోదావిభజన చట్టంలోనిహామీలనుసాధిస్తాం అన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అనుకూలంగా ఉంటూ మన రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని పై విషయాలన్నింటిని కూడా భారత కమ్యూనిస్టు పార్టీ ఆదోని పట్టణ మండల జిల్లా రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్ కాలం వరకువ రూపకల్పన చేస్తామని ఈనెల22వ తేదీన ఆదోనిలో జరుగు పార్టీ మండల మరియు పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది!

# కూటమి ప్రభుత్వం పని గంటల పెంపుకు వ్యతిరేకంగా ఈనెల 20న నిరస ను జయప్రదం చేయండి



**ఆదోని :** కార్మిక సంఘాల పిలుపు ఈరోజు స్థానిక మున్సిపల్ గ్రౌండ్ లో సిఐటియుకార్యదర్శు: పిఎస్ గోపాల్, ఏఐటియుసి కార్యదర్శి, బి వెంకన్న ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వెంకప్ప మీరు మాట్లా డుతూ తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల, కార్మికుల పని గంటల పెంపుని . ఈ సమావేశంలో ఈనెల 20వ తేదీన జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేయాలని ఉద్యోగ, కార్మికులకు పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులు ఇకనుంచి 10 గంటల పని చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసి జీవో జారీ, పై ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకి 24 గంటల్లో 8 గంటల పని, 8 గంటల కుటుంబ సేవలు, 8 గంటల నిద్ర అనేది ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించిన విజయమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. బడా కార్పొరేట్ సేవల్లో తనమునకులైన రాష్ట్ర కూటమి ప్రభుత్వం, కార్మికుల 10 గంటల పెంచడం వలన మహిళలు కూడా రాత్రులు డ్యూటీలో కూడా చేయవచ్చని నిర్ణయాలు చేయడమంటే కార్మికులను వెట్టి చాకిరి , బానిస వ్యవస్థకు కార్మికులను బానిస బతుకులకు తీసుకుపోతారని ప్రశ్నించారు. పగలే మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. 12 వేల ఆదాయం పరిమితి పెట్టి, దిగు ఆదాయం కలిగిన వారికి ఇచ్చామంటున్నారని చెప్పారు. ప్రభుత్వ సర్వే లోపబోయిష్టంగా ఉందని, 12 వేల ఆదాయం ఏపాటిదని, మరలా సర్వే చేసి అర్హులైన వారందరికీ తల్లికి వందనం పథకం అందజేయాలని కోరారు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీవో వలన కార్మికులకు ఉద్యోగులకు ఉద్యోగ అభద్రతాభావం, పని ప్రదేశాల్లో అభద్రతాభావం పెరిగిపోతుందన్నారు. లేబర్ కోడ్ వ్యతిరేకిం చాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు తిప్పన్న, ఐఎఫ్టియు నాయకులు పాల్గొన్నారు.

# 83 శాతం తగ్గిన మావోయిస్టుల హింస

**ఈ మార్పు ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలనా విధానాల ఫలితమే**
**వచ్చే మార్చినాటికి "నక్సల్స్ రహిత భారత్"**
**ఉగ్ర పోరులో ఎన్ఎస్జీ సేవలు భేష్...**
**ఉగ్రవాదంపై ఖచ్చితమైన దాడులకు, హైజాక్ వ్యతిరేక ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్**
**పౌరుల రక్షణ, బాంబ్ నిర్వీర్యం, జాతీయ విపత్తు సహాయక చర్యల్లో ఎన్ఎస్జీ సేవలు అమూల్యం**
**అంతర్గత భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం**
**వికసిత్ భారత్ రాజకీయ నినాదం కాదు.... 140 కోట్ల భారతీయుల కల**
**ఉగ్రవాదం, మత్తుపదార్థాల అక్రమ రవాణా**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**
**హర్యానాలోని మానేసర్ లో ఎన్ఎస్జీ క్యాంపస్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి**
**ఎన్ఎస్జీ సిబ్బంది నివాస భవన సముదాయాల నిర్మాణానికి బండి సంజయ్ శంకుస్థాపన**
**నూతనంగా నిర్మించిన స్టేడియం, స్విమ్మింగ్ పూల్ ప్రారంభం**





**(హర్యానా ) :**
2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం మేరకు తగ్గిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మోదీ ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలన విధానాల ఫలితంగానే ఈ మార్పు వచ్చిందన్నారు. 2026 మార్చి నాటికి "నక్సల్స్-రహిత భారత్" (నక్సల్-ముక్త్ భారత్) లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇది కేవలం ఒక సంకల్పమే కాదని, ఒక ఉద్యమంగా కొనసాగుతోందన్నారు. భారత్‌ను నక్సలిజం, టెర్రరిజం నుండి విముక్తి చేసి శాంతియుత, సుసంపన్న, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. 2047 నాటికి భారతదేశం "వికసిత భారత్" లక్ష్యాన్ని అధిగమించి విశ్వగురు స్థానంలో నిలవాలన్నదే మోదీ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈరోజు హర్యానా రాష్ట్రంలోని మానేసర్ లోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ క్యాంపస్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత శౌర్యస్థల్ వద్ద విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎన్ఎస్జీ వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఎన్ ఎస్జీ నివాస సముదాయాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థానికంగా నిర్మించిన ఎన్ఎస్జీ స్టేడియాన్ని, స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. ఎన్ఎస్జీ సిబ్బంది చేపట్టిన ఆపరేషనల్ డెమో ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రితోపాటు ఎన్ఎస్జీ డైరెక్టర్ జనరల్ బి.శ్రీనివాసన్, ఐజీలు దీపక్ కుమార్ కేడియా(హెడ్ క్వార్టర్స్),మేజర్ జనరల్ ప్రవీణ్ చాబ్రా (ఆపరేషన్స్), మేజర్ జనరల్ వికాస్ చౌదరి(ట్రైనింగ్), ప్రిన్సీ రాణి(ప్రొవిజనింగ్) తదితరులు పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే...నేషనల్ సెక్యూరిటీ గార్డ్ పేరు వినగానే మన కళ్ల ముందు కనిపించేది బ్లాక్ క్యాట్ కమాండోలు వీరత్వమే. అంకితభావం, అసాధారణ నైపుణ్యాలకు ప్రతీక నేషనల్ సెక్యూరిటీ గార్డ్.ఎన్ఎస్జీ చూపిన ధైర్య సాహసాలు దేశమంతా ఎన్నోసార్లు గర్వపడేలా చేసింది. ఉగ్రవాదంపై ఖచ్చితమైన దాడులు, హైజాక్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా పౌరుల రక్షణ, బాంబ్ నిర్వీర్య కార్యకలాపాలు, లేదా జాతీయ విపత్తుల సమయాల్లో చేపట్టే సహాయక చర్యల సమయంలో ఎన్ఎస్జీ అసాధారణ ప్రతిభను చాటుతోంది.ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ప్రయత్నాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతియుత, సుసంస్కృత సమాజాన్ని నిర్మించేందుకు కంకణం కట్టుకుంది. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ మన సక్సెస్ కు ప్రత్యక్ష ఉదాహరణ. పాకిస్తాన్ ప్రేరేపిత పహల్గాం ఉగ్రవాద దాడికి భారత్ ధీటైన జవాబిచ్చింది. మన సైన్యం పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఉగ్రవాదులను మట్టుపెట్టి వారి కుట్రలను కూలదోసింది.మన శక్తి కేవలం ఆయుధాల్లోనో, టెక్నాలజీలోనే లేదు. మన జవాన్ల ధైర్యసాహసాలు, క్రమశిక్షణ, దేశభక్తిలో ఉంటుంది. ఎన్ఎస్జీ కమాండోల శిక్షణ, వారి మానసిక, శారీరక ధృఢత్వం, త్యాగపూరిత సేవాభావం మనందరికీ ప్రేరణ.. ముంబై 26/11 దాడి నుండి ఇటీవలి ఉగ్రవాద చర్యల వరకు ప్రతి సందర్భంలోనూ భారత్ ఉగ్రవాదానికి గట్టి సమాధానమిస్తూ తన ప్రతిభను చాటుతున్న ఎన్ఎస్జీ కి హ్యాట్సాఫ్.ప్రస్తుతం యుద్ధం కేవలం సరిహద్దుల్లోనే కాదు. సైబర్ స్పేస్‌లో, సమాచార రంగంలో, ఇంకా మన పట్టణాల మధ్యలో కూడా జరుగుతోంది. ఉగ్రవాదం, సైబర్ దాడులు, హైబ్రిడ్ వార్ వంటి కొత్త సవాళ్లు మనముందున్నాయి. ముందెన్నడూ లేనంతగా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, ఎన్ఎస్జీ పాత్ర మరింత కీలకంగా మారింది. మీరు కేవలం మన దేశంలోని అంతర్గత భద్రతకు వెన్నెముక గానే కాకుండా, ఆధునిక యుద్ధాలలో ఉత్పన్నమయ్యే సంక్లిష్టతలను సైతం సమర్థంగా సమాధానం ఇచ్చే శక్తిగా నిలుస్తున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న చర్యలు మన సైనికుల ఆత్మవిశ్వాసాన్ని ఎక్కడా తగ్గనివ్వలేదు. భారతదేశం అనేక దశాబ్దాలుగా సరిహద్దు ఉగ్రవాదానికి బాధితురాలే. ఉగ్రదాడులతో ఎందరో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదులు దాడి చేయాలనే ఆలోచన వస్తేనే వణుకుపుట్టేలా చేస్తున్నాం. ఉగ్రవాద నిర్మూలనలో రాజీ లేదు. దేశ భద్రత, గౌరవం ఇవే మాకు ప్రథమ ప్రాధాన్యత. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నవభారత్ నిర్మాణం కోసం అహర్నిశలు కేంద్రం కృషి చేస్తోంది.ఎన్ని సవాళ్లు ఎదురైనా మన ఉక్కు సంకల్పం ముందు అవి నిలబడలేవు. మనవైపు కన్నెత్తి చూసే వాళ్లు, ఇకపై మళ్లీ చూసే పరిస్థితిలో ఉండరనే సంకేతాలను "ఆపరేషన్ సింధూర్" ద్వారా శత్రుదేశాలకు సమర్థవంతంగా పంపించగలిగాం. దేశ ప్రజల భద్రత కోసం అవసరమైన ప్రతీ అడుగును తీసుకుంటుందన్న స్పష్టమైన సందేశం ఇచ్చాం. సశస్త్ర దళాల శ్రేష్ఠత, అంకితభావానికి ఆపరేషన్ సింధూర్ నిదర్శనం. ప్రధానమంత్రి, హోం మంత్రి ఆదేశాల మేరకు అంతర్గత భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ముందడుగు వేశాం. ఆధునిక ఆయుధాల వినియోగం మొదలుకొని, రహస్య దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వరకూ అనేక ఏజెన్సీల సహకారంతో ఒక సమగ్ర వ్యవస్థను సిద్ధం చేశాం.మోదీ ప్రభుత్వం రక్షణ, భద్రతా రంగాలలో ఆత్మనిర్భరతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. అందుకే 2025వ సంవత్సరాన్ని 'రక్షణ సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించినం. తద్వారా సశస్త్ర దళాలను సాంకేతికంగా అభివృద్ధి చేయడంతోపాటు యుద్ధానికి సన్నద్ధంగా తయారుచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్ఎస్జీ దళాలను కూడా కృత్రిమ మేధస్సు (AI), డ్రోన్ టెక్నాలజీ, ఆధునిక ఆయుధ వ్యవస్థలతో సమృద్ధిగా అనుసంధానిస్తున్నాం దీనివల్ల వారు ఏ పరిస్థితిలోనైనా మరింత సమర్థవంతంగా స్పందించగలుగుతారు. ఆత్మనిర్భరత ఒక ఎంపిక కాదు, ఈ కాలానికి అత్యవసరం కూడా. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఆత్మనిర్భరత వైపు దృఢంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రయాణంలో మన కేంద్ర ఆర్మ్‌డ్ పోలీస్ బలగాలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. మా లక్ష్యం దేశాన్ని రక్షించడం మాత్రమే కాదు ౦ మన జవాన్లు, వారి కుటుంబాలకు మెరుగైన భద్రత, గౌరవనీయమైన జీవితం గడిపేలా చూడడం కూడా. ఎన్ఎస్జీతో పాటు భద్రతా బలగాలకు కేంద్రం అన్ని విధాలా అండగా ఉంటుంది. వారి సంక్షేమం కోసం, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం, భద్రమైన భారతదేశ నిర్మాణం కోసం పనిచేస్తోంది. అందులో భాగంగానే ఈ రోజు మానేసర్‌లోని ఎన్ఎస్జీ సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పనకోసం వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఇప్పటికే ఎన్ఎస్జీ ప్రాంగణంలో ప్రపంచ స్థాయి సదుపాయాలు ఉన్నాయి. దీనిని మరింత అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, భారత ప్రభుత్వం వామపక్ష ఉగ్రవాదం (Left Wing Extremism) వంటి తీవ్రమైన సమస్యను మూలాలతో సహా నిర్మూలించేందుకు వేగంగా ముందుకు పోతోంది. 2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం తగ్గింది. హింసలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యలో 85 శాతం తగ్గుదల నమోదైంది. ఈ మార్పు అనేది ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలన విధానాల ఫలితం. 2026 మార్చి నాటికి "నక్సల్స్-రహిత భారత్" (నక్సల్-ముక్త్ భారత్) లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతున్నాం. ఇది కేవలం ఒక సంకల్పం కాదు. ఇది ఒక ఉద్యమం. భారత్‌ను నక్సలిజం, టెర్రరిజం నుండి విముక్తి చేసి శాంతియుత, సుసంపన్న, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే ఉద్యమం. 2047 నాటికి భారతదేశం "వికసిత భారత్" లక్ష్యాన్ని అధిగమించి విశ్వగురు స్థానంలో నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత్ ఆశాజనక పురోగతిని సాధించింది. మనం అభివృద్ధి చెందుతున్న దేశం అనే దృక్పథం నుండి బయట పడి వికసిత దేశంపైపు అడుగులు వేస్తోంది."వికసిత భారత్ 2047" కేవలం ఒక రాజకీయ నినాదం కాదు. ఇది 143 కోట్ల భారతీయుల కలల సంగమం,వారి ఆకాంక్ష. వికసిత భారత్ కేవలం ఆర్థికంగా మాత్రమే శక్తివంతంగా ఉండడమే కాకుండా అక్కడ ఉగ్రవాదం, మత్తుపదార్థాల అక్రమ రవాణా,గందరగోళానికి చోటు ఉండదు. 2047 నాటికి భారతదేశం ఒక సురక్షితమైన, శక్తివంతమైన, సమ్మిళిత దేశంగా మారడం తథ్యం. "రండి...మనమందరం కలిసికట్టుగా ఒక కొత్త భారత్‌ను నిర్మిద్దాం. దేశం సాంకేతికంగా, ఆర్థికంగా శక్తిమంతంగా ఉండటమే కాదు. నైతికతలోను, సాంస్కృతికంగా కూడా ప్రపంచానికి మార్గనిర్దేశం చేసే చర్యల్లో అందరం భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా.

# చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై రగులుతున్న చంద్రగిరి..!

**-శాంతియుతంగా రోడ్డెక్కిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు**
**- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని మండిపాటు**
**- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత**
**- కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు**

**తిరుపతి:** చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై చంద్రగిరి రగులు తోంది.. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. సేవ్ డెమొక్రసీ.. సేవ్ ఏపీ.. వి సపోర్ట్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ముందున్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి అరెస్టులు కూటమి ప్రభుత్వ అరాచకాలకు పారాకాష్టగా భావిస్తున్నామని, అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు.చెవిరెడ్డి అక్రమ అరెస్టును సంఘటితంగా ఎదుర్కొంటామని, ఆయనకు ఏ సబంధంలేని లిక్కర్ స్కాంలో అక్రమంగా అరెస్టు చేసిన చెవిరెడ్డి అతి త్వరలో కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు.అరెస్టులతో చెవిరెడ్డిని భయపెట్టలేరని, ఉధ్యమమే ఊపిరిగా పెట్టుకున్న నాయకుడు చెవిరెడ్డి అన్నారు. అసలు చెవిరెడ్డిని ఎందుకు అరెస్టు చేశారు.. చంద్రగిరి ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నందుకు అరెస్టు చేశారా..? కరోనాలో పార్టీలకు అతీతంగా అందరినీ కాపాడినందుకు అరెస్టు చేశారా..? పండుగలు వస్తే ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకులా కానుకలు పంపించి ప్రజల కళ్లలో ఆనందం చూసినందుకు అరెస్టు చేశారా..? కోట్ల రూపాయలు ఖర్చు చేసి పల్లె ప్రగతిని పరుగులు పెట్టించినందుకు అరెస్టు చేశారా..? దేనికోసం..? సిట్ అధికారులు ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి ఇదంతా చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెవిరెడ్డికి ఆయన కుటుంబానికి అండగా నిలబడి సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**నాయకుని కుటుంబానికి అండగా..**

సిట్ అధికారులు చెవిరెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడంతో ఆ కుటుంబానికి మేమున్నామని భరోసా కల్పించేందుకు చంద్రగిరి నియోజకవర్గంలోని వైఎస్ఆర్‌సీపీ నేతలు,కార్యకర్తలు పెద్ద ఎత్తు



న బుధవారం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఇంటి వద్దనున్న చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీకి, తల్లి మునిరత్నమ్మలకు ధైర్యంచెప్పారు.భాస్కరన్న తిరిగి ఇంటికి వచ్చేంత వరకు తామంతా ఆ కుటుంబానికి అండగా నిలబడతామని, ఆయన కోసం ఎంత వరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. చంద్రగిరిలో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా ఆయన ఆదుకునేవారని, ఇప్పుడు ఆయన కుటుంబానికి వచ్చిన కష్టంకు తాము తోడుగా నిలబడతామని చెప్పారు. చంద్రగిరి ప్రజలు చెవి రెడ్డి చేసిన మేలును ఎన్నటికీమరచిపోరని,చెవిరెడ్డిని అక్రమంగా కేసుల్లో ఇరికించిన వారిభరతం పట్టేరోజులుదగ్గరలో ఉన్నాయన్నారు.

# మహిళలపై,పసిపిల్లలపై,హత్యాచారాలను అరికట్టాలి:చంద్రచర్ల హరి

**అనంతపురం :** బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలపై మహిళలపై, పసిబిడ్డలపై అత్యాచారాలు, హత్యలను ఖండిస్తూ ఈరోజు కలెక్టర్ ఆఫీస్ ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి మహిళలపై పసిపిల్లలపై అత్యా చారాలను ప్రభుత్వం అధికారులు నిరోధించాలని కలెక్టర్ కు మెమోరాండం అందజేయడం జరిగింది.ఈ ధర్నాకు మద్దతుగా ప్రజాస్వామిక వాదులు వామపక్ష, ప్రజా సంఘాలు పాల్గొని తమన్న నిరసన గళాన్ని వినిపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనర్ బాలికల మీద జరిగిన అత్యాచార, హత్య సంఘటనల పై నిరసన చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి, బాధిత కుటుంబాలకు ఏ విధమైన న్యాయం చేస్తుందో ఇంతవరకు వెల్లడించకపోవడం బాధాకర మైన అంశం ఏదేమైనా ప్రభుత్వం వెంటనే స్పందించి హత్యా చారాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేయడం జరిగింది దాడులకు, అత్యాచారాలకు, హత్యలకు కారుకులైన నిందితుల ను కఠినంగా శిక్షించాలిఅత్యాచారాలకు కారణమవుతున్న అశ్లీల చిత్రాలు, నెట్ కంటెంట్లను పాశ్చాత్య విష సంస్కృతిని వెంటనే నిషేధించాలి. ప్రభుత్వం వెంటనే మద్యం నిషేధాన్ని ప్రకటించి అమలు చేయాలి బాధిత కుటుంబాలకు తక్షణ సహాయార్థం ప్రభుత్వం వెంటనే బాధిత కుటుం బాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలిబాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలిప్రభుత్వం వెంటనే వారికి పది ఎకరాల వ్యవసాయ సాగు భూమిని కేటాయించాలిఇంటి స్థలం పక్కా గృహం మంజూరు చేయాలిపై డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనిచేయాలని. మహిళలకు రక్షణ కల్పించాలని విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంముట్టడిచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు సహాయ కార్యదర్శి పీ.కిష్ట పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షు డు వీరనారప్ప. ఐ ఎఫ్ టి యూ జిల్లా కార్యదర్శి సురేష్,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కొడవండ్ల నరేష్, రాయలసీమ విద్యావంతులు వేదిక వెంకటేష్.ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ సాకే హరి,పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి బండారు శంకర్,దావీదుఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు





న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సదాశివ పల్లి శివాలయం వద్ద బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్...



**కరీంనగర్:**కరీంనగర్ నగరపాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలో గల సదాశివ పల్లిలోని శివాలయానికి కేంద్రమంత్రి బండి సంజయ్ బోర్‌వెల్ వేయించారు. శివాలయంకు నీటి సమస్య ఉండడంతో స్థానిక ప్రజలు ఇటీవల ఏడవ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్,బీజేపీ నేత తోట సాగర్ దృష్టికి సమస్యను తీసుక వెళ్లారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి శివాలయానికి బోర్ వెల్ వేయించడానికి తోట సాగర్ కృషి చేశారు. శివాలయానికి వచ్చే భక్తుల నీటి అవసరాల సౌకర్యార్థం అడిగిన వెంటనే బోరు వేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు ఏడవ డివిజన్ సదాశివ పల్లి ప్రజల పక్షాన తోట సాగర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత తోట సాగర్ తోపాటు కోటి నర్సింహ రెడ్డి, రాజశేఖర్, సంపత్, సంజీవ్, శ్రీనివాస్, సతీష్, సంతోష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం కలిగిన వారు సింగనమల తాడపత్రి నియోజకవర్గాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు



**అనంతపురం** :బారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం, సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో అంగవైకల్యం కలిగిన వారికి సింగనమల నియోజకవర్గ పరిధిలోని వారు కూడా తాడిపత్రి నియోజవర్గ పరిధిలో దరఖాస్తు చేయడం జరిగింది. ఆ వికలాంగులు మరియు చెవిటి వారికి వయోవృద్ధులాకు సహాయ పరికరాల పంపిణీ కొరకు దరఖాస్తు చేసుకునేవారికి సహకరించి దరఖాస్తు చేయడం జరిగినది. ఈ దరఖాస్తులు చేతి కర్రలు, వాకర్లు, వీల్ చైర్లు, చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిల్లు మూడు చక్రాల సైకిల్ల కోసం దరఖాస్తు చేయడం జరిగినది. ఈ కార్యక్రమము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఏ ఎల్ ఐ ఎం సి ఓ ద్వారా అంగ వైకల్యం కలిగిన దివ్యాంగులకు అర్హత, అనర్హతలను పరీక్షించి సహాయ పరికరాలు కొరకు ఎంపిక చేసేందుకు, గుర్తింపు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లొమాడ రాము మొద్దుగాళ్ళ గంగాధర్ భీములింగేశ్వర్ రెడ్డి రామ్ రెడ్డి నరసింహారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ ను కలిసిన టిడిపి నాయకులు

**రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్**



**లక్కిరెడ్డిపల్లె :** లక్కిరెడ్డిపల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ క్రాంతి కుమార్ బుధవారం రాజంపేట పార్లమెం టరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ పుష్పగుచ్ఛం అభినందించారు. ఈ సందర్భంగా మండలంలోని భూ సమస్యలు పైన చర్చించారు భూ సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టి కొరత గతిన పరిష్కరించి మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరిస్తానని తాసిల్దారు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్నూతుల నాయకులు శివారెడ్డి బిజెపి వెంకట్రామరాజు , కృష్ణ దిన్నెపాడు సంజవరాజు, ఓబులేసు, రెడ్డి శేఖర్ , షేక్ అహ్మద్, నరేష్, మౌలా, చిన్నప్ప, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్లో ముగ్గురు మావోయిస్టు నేతలు మృతి



**అల్లూరి జిల్లా :** అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం అయిన కొండమదులలో గ్రేహౌండ్స్ మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు నేతలు మృతి చెందారు. ఈ ఎన్కౌంటర్లో AOB స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి ఉదయ్, మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య అరుణ మృతి చెందారు. 3 ఏకే 47 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు

## అర్బన్ నియోజకవర్గంలో టీడీపీ సంస్థాగత ఎన్నికలపై సమావేశం ఎమ్మెల్యే దగ్గుపాటి రాయల్ ఫంక్షన్



**అనంతపురం :**
కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు కర్నూల్ అర్బన్ అథారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరిఅనంతపురం నియోజకవర్గపార్టీ పరిశీల కుడు లక్ష్మీనారాయణ టిడిపి కుమ్మర శాలివా హన సంఘం రాష్ట్ర కన్వీనర్ కుమ్మర పోతుల య్య, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ హాజరు పార్టీ నేతలతో అభిప్రాయలు తీసుకుం టున్న పరిశీలకులుపార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరి కీ న్యాయం జరుగుతుంది ఎమ్మెల్యే దగ్గుపాటి

## రెండు జిల్లాలను కలిపే రోడ్డు దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటున్న ప్రజల దుస్థితి



**అల్లూరు జిల్లా :** అడ్డతీగల, వై రామవరం, రాజ వొమ్మంగి, మండలాల ప్రజలు కాకినాడ జిల్లా వైపు వెళ్లాలంటే సరైన రోడ్డు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతూ నరకాన్ని చవిచూస్తున్నారు. గొంటూ వాని పాలెం నుంచి రమణయ్య పేట వరకు, 10 కిలోమీ టర్ల మేర ప్రధాన రహదారి లోతైన గోతులతో చెరువులను తలపిస్తోంది. ప్రభుత్వాలు మారినా ఈ రహదారి అంశంలో ఏమాత్రం మార్పు రాలేదని ఏజెన్సీ ప్రజలు వాపోతున్నారు. చివరకు ట్రాక్టర్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని, ఈ రూట్ ఇకనైనా బాగు చేయాలని ప్రజలు కోరడమైనది

# అనువంశిక రక్త రుగ్మత 'సికిల్ సెల్ అనీమియా'

**(19 జూన్ "ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం" సందర్భంగా)**

తల్లితండ్రుల నుంచి సంక్రమించే జన్యులోప రుగ్మతగా "సికిల్ సెల్ రక్తహీనత" ప్రమాదకరంగా మారుతోంది. శరీర కణ జాలానికి ప్రాణవాయువు, ఆక్సీజన్‌ను అందించే రక్తంలోని ఎర్ర రక్త కణాలతో కూడిన హీమోగ్లోబిన్ ఉపకరిస్తుంది. ఆక్సీజన్‌ను సరఫరా చేస్తున్న ఎర్ర రక్త కణాలు గుండ్రంగా, మృదువుగా, ఫ్లెగ్జిబుల్‌గా ఉంటూ రక్త నాళాల గుండా సులభంగా ప్రవహిస్తూ, మన ఆరోగ్యానికి పునాదులు వేస్తున్నాయి. సికిల్ సెల్ రుగ్మత బారిన పడిన వ్యక్తుల ఎర్ర రక్త కణాలు దృఢంగా, గట్టిగా, అంటుకునే గుణంతో, సి-ఆకారంలో కొడవలి లేదా సికిల్ ఆకారంలో ఉంటాయి. ఆ సికిల్ కణాలు రక్తనాళాల్లో సులభంగా ప్రవహించకుండా, త్వరగా చనిపోతూ ఉంటాయి. ఇలాంటి సికిల్ సెల్ రుగ్మత ఉన్న వారిలో దీర్ఘకాలిక రక్తహీనత, నొప్పులు, అవయవాలకు హాని,ఇతర తీవ్రమైన అనారోగ్యాలను కలిగిస్తుం ది. దీనినే సికిల్ సెల్ రుగ్మతగా పిలవడం జరుగుతోంది.

**ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం-2025:**

సికిల్ సెల్ రక్త రుగ్మత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, ముందస్తు పరీక్షలతో గుర్తించడం, వ్యాధిగ్రస్తుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం, రోగుల కుటుంబాల్లో ఆత్మ విశ్వాసం పెంచడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఐరాస ఆమోదంతో ప్రతి ఏట 19 జూన్ రోజున "ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం (వరల్డ్ సికిల్ సెల్ అవేర్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం ఇతివృత్తంగా "స్వీయ అనుకూల వాదంతో పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**భారత్‌లో సికిల్ సెల్ భారం:**

భారత గిరిజన తెగల్లో అత్యధికంగా కనిపిస్తున్న సికిల్ సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారుతోంది. 2011 వివరాల ప్రకారం 8.6 శాతం గిరిజన జనాభా లేదా 67.8 మిలియన్ల అభాగ్యులు సికిల్ సెల్ రుగ్మత బారిన పడ్డట్లు స్పష్టం అవుతున్నది. భారతదేశంలో యంపీ, ఛత్తీస్‌ఘడ్, ఝూర?ండ్, ఒడిసా, గుజరాత్, మహారాష్ట్ర లాంటి 17 రాష్ట్రాలు/యూటీల్లో అధికంగా కనిపిస్తున్న సికిల్ సెల్ వ్యాధిగ్రస్థులు కనిపిస్తున్నారు. వ్యాధి తీవ్రతను గుర్తించిన భారత ప్రభుత్వం "జాతీయ సికిల్ సెల్ రక్తహీనత నిర్మూలన మిషన్"ను తీసుకొని 2047 నాటికి ఈ వ్యాధిని నిర్మూలించడానికి పథక రచన చేసి అమలు పరుస్తున్నారు. ఈ మిషన్‌లో భాగంగా 2026 నాటికి 7 కోట్ల గిరిజనులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి కృషి జరుగుతోంది.

**సికిల్ సెల్ వ్యాధికి కారణాలు:**

జన్యువుల్లో మ్యుటేషన్ లేదా ఒకదానితో మరొకటి మార్పు చెందడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తిలో లోపం జరుగుతుంది. తల్లితండ్రులు ఇద్దరిలో ఇలాంటి జన్యు లోపాలు ఉన్నట్లు అయితే వారి సంతానానికి కూడా సికిల్ సెల్ రుగ్మత సంక్రమిస్తుంది. తల్లితండ్రుల్లో ఒక్కరికి మాత్రమే జన్యు లోపం ఉన్నట్లైతో పిల్లల్లో జన్యు లోపాలు కనిపించినప్పటికీ రోగ లక్షణాలు మాత్రం కనిపించకపోవచ్చని తెలుసుకోవాలి. సికిల్ సెల్ వ్యాధులు (హీమోగ్లోబిన్-ఎస్ఎస్, ఎస్ఐ, ఎస్ బీటా-తలసేమియా లాంటివి) పలు రకాలుగా ఉంటాయని, వీటిని త్వరగా గుర్తించడం వల్ల వ్యక్తుల జీవితాల్లో ఆరోగ్యాలను పెంచవచ్చని, ఆరోగ్య సురక్ష గొడుగు పట్టవచ్చని తెలుసుకోవాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## కూచిపూడి కళాకారిణి నిర్వి రెడ్డి ని అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**హుజరాబాద్ :** పట్టణానికి చెందిన ఐదవ తరగతి విద్యార్థిని, కూచిపూడి కళాకారిణి నిర్విరెడ్డి ని బుధవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి సన్మానించారు. తూర్పుగోదావరి జిల్లాలో జూన్ 12 నుండి 15 వరకు జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో నిర్విరెడ్డి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కూచిపూడి పోటీలు నిర్వహించిన రాజమండ్రి శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర నిర్వాహకులు నిర్వి రెడ్డికి ప్రథమ స్థానంలో నిలిచిన సర్టిఫికెట్ తో పాటు, మెమెంటోను ప్రధానం చేశారు . హుజురాబాద్ వాస్తవ్యులైన కూచిపూడి కళాకారుని నిర్విరెడ్డి , ఆమె తల్లిదండ్రులు మహేందర్ రెడ్డి, వినోద లు బుధవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిని కలిశారు . ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కళలో అతి ప్రాముఖ్యమైన కూచిపూడి లో నిర్విరెడ్డి రాణించడం, రాజమండ్రిలో జరిగిన పోటీల్లో ప్రథమ విజేతగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి లో నిర్వి రెడ్డి మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని, భవిష్యత్తులో జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో సైతం పాల్గొని తగిన గుర్తింపు తెచ్చుకోవాలని నిర్విరెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చిదురాల రాణి శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణుపాల్గొన్నారు.

## రేకుర్తిలో జరుగుతున్న భూకబ్జాలకు ఎమ్మెల్యే గంగుల నైతిక బాధ్యత వహించాలి

**ఎమ్మెల్యే గంగుల అనుచరుడు నందేల్లి మహిపాల్, అతడి గ్యాంగ్ పై షీట్లు తెరవాలి**
**భూకబ్జాకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి..పీడీ యాక్ట్ పెట్టాలి**
**భూకబ్జాలకు పాల్పడిన బిఆర్ఎస్ నేతలపై ప్రజలు తిరుగుబాటు చేయాలి**
**రేకుర్తి రెవెన్యూలో మొత్తం సర్వే నెంబర్లు 230ఉండగా.. 231, 232,233 దొంగ సర్వే నంబర్లను సృష్టించిన భూమాఫియా**
**సీపీకి..తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖీల్ పాషా విజ్ఞప్తి**



**కరీంనగర్, :** గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ పట్టణంలో, శివారు ప్రాంతమైన సీతారాంపూర్, రేకుర్తిలో జరిగిన భూ కబ్జాలకు అప్పుడు మంత్రిగా ఉన్న ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ శివారు 18వ డివిజన్ రేకుర్తి కాళోజీ నగర్ ప్రాంతంలో కబ్జాకు గురైన సర్వేనెంబర్ 227లోని భూమిని, తన టీం, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మీడియాతో మాట్లాడారు గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్న హయాంలో శివారు ప్రాంతమైన రేకుర్తి అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ఇక్కడి భూములకు విలువ పెరిగిపోవడంతో ఈ భూములపై కన్నేసిన మంత్రి ప్రధాన అనుచరుడు నందేల్లి మహిపాల్ తో పాటు అతడి గ్యాంగ్ కలిసి ఏకంగా రేకుర్తి రెవెన్యూ పరిధిలో 1955 ఖస్రా పహాని నుండి నేటి వరకు కూడా మొత్తం 230 సర్వే నెంబర్లు మాత్రమే ఉండగా ఈ భూకబ్జా కోర్లు అప్పటి మంత్రి అండదండలతో రెచ్చిపోయి ఏకంగా రెవెన్యూ శాఖ తప్పుడు తోవ పట్టిస్తు 231, 232, 233 సర్వే నెంబర్లను సృష్టించి అందులో దొంగ దస్తావేజులు తయారు చేయించి, 227వ సర్వే నెంబర్ లో షేఖాన్ కుటుంబ సభ్యులకు చెందిన విలువైన భూములను అడ్డదారిలో కబ్జా చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ అంశంపై భూమి యజమాని షేక్ అబూబకర్ ఖాలీద్ రెవెన్యూ అధికారులను సంప్రదించి, సదరు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నందేలి మహిపాల్ దస్తావేజు నకిలీదని గుర్తించి కొత్తపల్లి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా దస్తావేజులను పరిశీలించి నందేల్లి మహిపాల్ బండి పల్లి సురేందర్, బండారి మారుతితో పాటు మరో ముగ్గురిపై 269/2025 ద్వారా కేసు నమోదు చేశారని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు, భూ కబ్జాలు ఒక్కొక్కటిగా బయటికి వచ్చి నందలి మహిపాల్ పై ఎన్నో కబ్జాల కేసులు ఇప్పటికే నమోదయ్యాయని, కబ్జాలు చేస్తే ప్రభుత్వం వీరిపై షీట్లు ఎందుకు తెరవడం లేదని ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడిన వీరందరిపై తక్షణమే పీడియాక్ట్ నమోదు చేయాలని జిల్లా పోలీసు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. మహిపాల్ పై ఎన్నో కేసులు నమోదై సిపి అభిషేక్ మహంతి ఉన్నప్పుడు జైలుకు కూడా వెళ్లి రావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో నుంచి పోయినప్పటికీ ఇంకా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేటర్లు, కిందిస్థాయి నాయకులు మాత్రం ఇంకా తామే అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉంటూ, భూకబ్జాలకు పాల్పడుతుండటం వారిపై నేటికి ఇంకా కేసులు నమోదవుతున్నా, వారి జీవన విధానంలో మార్పు రాకపోవడం సిగ్గుచేట అన్నారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వ్యక్తులైన వదలకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్న పోలీసుల పాత్ర అభినందనీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో పోలీసులను సైతం మజ్జిగ చేసుకుని అధికార దర్పాన్ని ప్రదర్శిస్తూ భూకబ్జాలకు యథేచ్ఛగా పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. ఎండాకాలం పోయాక వానాకాలం వస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలియదేమోనని ఎద్దేవా చేశారు. పేదలపై జులుం చేసే వారిపై, భూకబ్జాలకు పాల్పడే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ప్రజలు తిరగబడి జవాబు చెప్పాలని పిలుపునిచ్చారు.

# రజక వృత్తిదారులకు భద్రత కల్పించాలి

**రజక శిరీష పై దాడి సిగ్గు చేటు రజక వృత్తిదారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య**




**అనంతపురం :** అనంతపురం జూన్ 18 న్యూస్ రజక వృత్తిదారులకు భద్రత కల్పించాలని, రజక శిరీష పై దాడి సిగ్గు చేటు అని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో రజక శిరీష పై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులపై రజక శిరీష అనేమహిళలపై నిన్నట రోజు కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో అర్థ చేసిన అప్పు 80 వేల రూపాయలు కట్టాలని రజక మహిళ శిరీషను చెట్టుకు కట్టేసి కొట్టడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. ఇలాంటి ఆకృత్యాలకు అంతే లేకుండా పోయిందన్నారు. నేడు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పంలో ఒక రజక మహిళను చెట్టు కట్టి తీవ్రంగా హింసించి డబ్బులు వసూలు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు అగ్రవర్ణాలకు జరిగి ఉంటే ఈపాటికి రాష్ట్రమంతా కూడా అల్లాడిపోయేది అన్నారు. అదే రజకులకు ఎస్సీ హోదా ఉంటే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పటిష్టమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ద్వారా బాధ్యులపై కఠినచర్యలుతీసుకొని రజకులపై దాడులుచేయాలంటే ఆలోచించే పరిస్థితిఏర్పడేదిఅన్నారు. ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చిన తెలుగుదేశం పార్టీకి ఎస్సి హోదా గుర్తుకొస్తుందన్నారు. తిరిగి ఎన్నికల ముందు కమిటీ వేస్తారు అది నిర్వీర్యం అయిపోతోందన్నారు. ఇదంతా ఒకపక్క ప్రణాళికతో రజకుల నాలుగు శాతం ఓట్లు దండుకొని రజకులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు భాష రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి. నాగప్ప గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి రఘు రజక వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు టిసి భూషణ రజకగౌరవ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ రజక వృత్తిదాల సమాఖ్య జిల్లా నాయకులు సి.రాజులక్ష్మనారాయణ పాండు మల్ రాయుడు నాగరాజు శీను నరసింహులు మారుతి వెంకటేశు మల్లు తదితరులు పాల్గొన్నారు

## చెక్కభజన కళాకారులను ప్రభుత్వం గుర్తించాలి: చంద్రచెర్ల హరి డిమాండ్



**అనంతపురం :** కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరో వార్షికోత్సవం సందర్భంగా జులై 22వ తేది న నార్పల మండల కేంద్రంలో జరగనున్నాయని ఆ సంఘానికి సంబంధించిన బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశర్ల హరి కరపత్రంలో విడుదల చేయడమైనది ఆవిర్భావ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రచర్ల హరి ని ఆహ్వానించడం జరిగిందని సందర్భంగా చంద్రాచెర్ల హరి మాట్లాడుతూ వందల సంవత్సరాల గల ప్రాచీన కళారూపమై న ఈ చెక్కభజన రామాయణంమహాభారత ఇతిహాసాలను పురాణాలను సంవత్సరాలుగాభారతదేశంలో శ్రమ నుండి పుట్టిన ఆటపాట మాట భాష నృత్యం భజనలు నిజానికి తెలియ జేయడంలో సమస్యలపై గళం విప్పుతూ పదం పాడుతూ గజ్జ కట్టి అడుగులేస్తున్న చెక్కభజన కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి. చెక్కభజన కళాకారులు దేవుడు పాటైనా దేశభక్తి పాటైనా జన చైతన్య గీతమైన ప్రజలకు మానసిక ఆనందమే గాక ఆయా సమస్యలపై పల్లెల్లో అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తూ రాయలసీమలో అనంతపురం సత్య సాయి కర్నూలు కడప చిత్తూరు జిల్లాలో ఉన్న ఎందరో చెక్కభజన గురువులు అనేకమంది కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో వివరిస్తూ ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించి సౌండ్ సిస్టం వాయిద్యాలకు రాయితీ కల్పించాలని వారికి పెన్షన్ మంజూరు చేయాలని ఇళ్ల స్థలాలు తో పాటుగా అనేక ప్రాంతాలకు వెళ్లవలసి ఉంటుంది కావున చెక్కభజన కళాకారులు బస్సు పాసులు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. జులై 22వ తేది నా నార్పల మండల కేంద్రం నందు జరిగే శ్రీ కోదండ రామా చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరవ ఆవిర్భావ దినోత్సవానికి రాయలసీమ వ్యాప్తంగా ఉన్నటువంటి చెక్కభజన కళాకారులు గురువులు మరియు రంగస్థలం కళాకారులు హాజరు కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర అవార్డు గ్రహీత ఎస్ పుల్లయ్య కు ప్రముఖ రంగస్థలం నటులు నరహరి (నరసింహ) మరియు మిగతా చెక్కభజన కళాకారులకు ప్రముఖుల చేత సన్మానం ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుంది. తద్వారా మన సమస్యల పరిష్కారానికి కృషి చేసుకుందామని జిల్లాలో ఉన్న ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చెక్కభజన కళాకారులు శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర నంది అవార్డు గ్రహీత అమ్మలదిన్నె కుళ్లాయప్ప కార్యదర్శి కే మల్లికార్జున డీలర్ రామకృష్ణ, డప్పు కళాకారుడు నాగేంద్ర, రమణ, బెరాకా శ్రీరాములు పాల్గొన్నారు.

# రెడిట్ బ్రాండ్ అంబాసిడర్‌గా సచిన్ టెండూల్కర్

**న్యూఢిల్లీ:** రెడిట్ సోషల్ మీడియా సంస్థకు.. భారత లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ బ్రాండ్ అంబాసిడర్ అయ్యారు. క్రీడా వర్గాల్లో, క్రీడా అభిమానుల్లో తమ ప్లాట్‌ఫామ్‌ను విస్తరించాలన్న ఉద్దేశంతో సచిన్‌ను అంబాసిడర్‌గా నియమించినట్లు తెలుస్తోంది. తన అఫీషియల్ రెడిట్ అకౌంట్ ద్వారా సచిన్ అభిమానులకు అందుబాటులో ఉండాడు. ఆ ప్లాట్‌ఫామ్‌లో యూజర్స్‌తో యాక్టివ్‌గా ఎంగేజ్ అవుతాడు. సబ్‌రెడిట్స్‌తో చర్చల్లో సచిన్ పాల్గోననున్నాడు. పర్సనల్ స్టోరీలు, మ్యాచ్ విశ్లేషణలు, విశిష్టమైన కాంటెంట్‌ను తన ఫ్యాన్స్ సచిన్ షేర్ చేసుకోనున్నారు. భారత క్రికెట్, భారతీయ క్రీడల గురించి రెడిటర్స్‌తో చర్చించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సచిన్ పేర్కొన్నారు. ఫ్యాన్స్‌తో




కొత్త రీతిలో తమ అనుభవాల్ని పంచుకునే అవకాశం వచ్చిందన్నారు.

# రోహిత్ శర్మ రికార్డ్ సమం.. అద్భుత సెంచరీ సాధించిన గ్లెన్ మ్యాక్స్‌వెల్

చాలా రోజుల తర్వాత ఆస్ట్రేలియా డాషింగ్ బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ బ్యాట్‌తో రాణించాడు. తన సత్తా ఏంటో చూపించాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడిన మ్యాక్స్‌వెల్ పేలవ ఫామ్‌తో నిరాశపరిచాడు. దీంతో అతడిని జట్టు నుంచి తప్పించాల్సిన పరిస్థితులు కూడా తలెత్తాయి. అయితే ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ డుతున్న మ్యాక్స్‌వెల్ అద్భుత సెంచరీతో అలరించాడు (ఈ క్రమంలో టీమిండియా స్టార్ రోహిత్ శర్మ రికార్డును సమం చేశాడు.మేజర్ లీగ్ క్రికెట్ లీగ్-2025లో భాగంగా వాషింగ్టన్ ఫ్రీడమ్, లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు కెప్టెన్ అయిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ కేవలం 48 బంతుల్లోనే అద్భుతమైన సెంచరీ సాధించి, జట్టుకు విజయాన్ని అందించాడు. మ్యాక్సీ తన ఇన్నింగ్స్‌లో 13 భారీ సిక్సర్లతో పాటు 2 ఫోర్లు కూడా కొట్టాడు. మొత్తానికి 49 బంతుల్లో 106 పరుగులతో అజేయంగా నిలిచి తన జట్టుకు విజయాన్ని అందించాడు. ఇది మ్యాక్స్‌వెల్ టీ20 కెరీర్‌లో ఎనిమిదో సెంచరీ కావడం



విశేషం. ఈ క్రమంలో మ్యాక్స్‌వెల్.. రోహిత్ శర్మ, జోస్ బట్లర్ సరసన చేరాడు.రోహిత్, బట్లర్, ఫించ్, వార్నర్ కూడా ఎనిమిదేసి టీ-20 సెంచరీలు సాధించారు. అలాగే టీ-20ల్లో 10, 500 పరుగులు, 170 కంటే ఎక్కువ వికెట్లు, 5 కంటే ఎక్కువ సెంచరీల చేసిన ఏకైక ఆటగాడిగా అరుదైన రికార్డును మ్యాక్స్‌వెల్ తన ఖాతాలో వేసుకున్నాడు. టీ-20ల్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా క్రిస్ గేల్ (22) అగ్రస్థానంలో ఉన్నాడు. గేల్ తర్వాత పాకిస్తాన్ బాబర్ ఆజామ్ (11) రెండో స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికాకు చెందిన రౌలీ రూసో, విరాట్ కోహ్లీ తొమ్మిదేసి సెంచరీలతో మూడో స్థానంలో ఉన్నారు.

# ఇంగ్లండ్‌కు సూర్యకుమార్.. స్పోర్ట్స్ హెర్నియాకు ట్రీట్‌మెంట్

**న్యూఢిల్లీ:** టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్..ఇంగ్లండ్‌కు పయనమయ్యాడు. అతను అక్కడ శస్త్ర చికిత్స చేయించుకోనున్నాడు. గజ్జల్లో గాయానికి అతను ట్రీట్మెంట్ తీసుకోనున్నాడు. ఒకవేళ అవసరం అయితే స్పోర్ట్స్ హెర్నియాకు శస్త్ర చికిత్స తీసుకునే అవకాశాలు ఉన్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో.. సూర్యకుమార్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఆ టోర్నీలో అతను ముంబై ఇండియన్స్ తరపున 700 పైగా రన్స్ స్కోర్ చేశాడు. ఆ తర్వాత ఈ మధ్యే ముంబై ప్రీమియర్ లీగ్ టీ20 కూడా ఆడాడతను.అయితే ముంబై టీ20 టోర్నీ ఆడుతున్న సమయంలో.. అతని గజ్జల్లో నొప్పి మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది. వరుసగా బ్రేక్ లేకుండా క్రికెట్ ఆడడం వల్ల కూడా సమస్య అధికంగా అయినట్లు అనుమానిస్తున్నారు. స్పోర్ట్స్ హెర్నియా చికిత్స




కోసం యూకేకు సూర్య వెళ్లినట్లు ఓ బీసీసీఐ అధికారి ద్వారా తెలిసింది. అయితే మళ్లీ ఆగస్టు నెల వరకు టీ20 మ్యాచ్‌లు లేకపోవడంతో.. ఈ సమయంలో ట్రీట్మెంట్ తీసుకోవాలని సూర్య భావించాడు. చికిత్స ముగిసిన తర్వాత బెంగుళూరులోని ఎక్సలెన్సీ సెంటర్‌లో కోలుకునే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు.

# ప్రిన్స్‌కు పరీక్ష!.. భారత టెస్టు జట్టుకు గిల్ 37వ కెప్టెన్

'పాత నీరు పోవాలి..కొత్త నీరు రావాలి' అంటారు. భారత క్రికెట్‌కు ఇది సరిగ్గా సరిపోతుంది. తమ అద్భుత ఆటతీరుకు తోడు మెండైన నాయకత్వ శైలితో దేశ క్రికెట్‌కు వన్నె తెచ్చిన కెప్టెన్లు ఎంతో మంది. తరాలు మారుతున్నా.. తరగని ప్రతిభతో వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంటూ ప్రపంచ క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన వారు ఎందరో! ప్రత్యర్థులకు దీటైన సవాల్ విసురుతూ స్వదేశం, విదేశమన్న తేడా లేకుండా జైత్రయాత్ర కొనసాగించారు. కాలానికి తగ్గట్లు సహచరుల్లో స్ఫూర్తినింపుతూ జట్టుకు విలువైన విజయాలు అందించారు. తమ నాయకత్వ పటిమతో చిరస్మరణీయ విజయాలందించి బాధ్యతల నుంచి వైదొలిగిన ప్రతీసారి అభిమానుల మనసులో ఏదో సందేహం. కానీ వాటిని పటాపంచలు చేస్తూ వారిని మరిపిస్తూ తమదైన శైలితో టీమ్‌ఇండియాను కెప్టెన్లు ముందుకు నడిపిస్తూనే ఉన్నారు. దిగ్గజ త్రయం విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ, అశ్విన్ నిష్క్రమణ వేళ సరిగ్గా ఇదే వెలితి కనిపిస్తున్నది.వారం రోజుల వ్యవధిలో రోహిత్, కోహ్లీ అనూహ్యంగా టెస్టులకు వీడ్కోలు పలికిన సందర్భానికి తోడు అంతకుముందే స్పిన్ మాంత్రికుడు అశ్విన్.. ఆస్ట్రేలియాలో షాకింగ్ రిటైర్మెంట్ నిర్ణయం భారత క్రికెట్‌లో పెనుమార్పు! దేశ క్రికెట్‌లో ఒక రకంగా సంధి దశ. తమ అద్భుత నైపుణ్యంతో టీమ్‌ఇండియాకు లెక్కకు మిక్కిలి చిరస్మరణీయ విజయాలందించిన ఈ దిగ్గజ త్రయం వైదొలిగిన వేళ.. మార్పులకు బోర్డు శ్రీకారం చుట్టింది. అందరి ఊహలకు భిన్నంగా స్పీడ్‌స్టర్ బుమ్రాకు బదులుగా పంజాబీ పుత్తర్ శుభ్‌మన్ గిల్‌కు భారత టెస్టు పగ్గాలు అందించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుంటూ సెలెక్టర్లు, బోర్డు తీసుకున్న నిర్ణయం ఒక రకంగా కొందరిని బాధించినా అతడిని అంగీకరించక తప్పని పరిస్థితి.గంగూలీ నుంచి ధోనీ, ధోనీ నుంచి కోహ్లీ, కోహ్లీ నుంచి రోహిత్ బాధ్యతలు అందుకున్నప్పుడూ ఇలాంటి పరిస్థితే.



నాయకత్వ మార్పిడి టీమ్‌ఇండియాకు కొత్త కాకపోయినా.. దిగ్గజాలు లేని లోటును యువ క్రికెటర్లు ఏమేరకు పూడుస్తారన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ద్వారా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(2025-27) సైకిల్‌లో తొలి సిరీస్ ఆడబోతున్న ఇంగ్లండ్ పేస్ పిచ్‌లపై భారత యువ క్రికెటర్లు తొలుస్తున్నది.ఇదిలా ఉంటే రాహుల్ ద్రవిడ్ టీమూటగట్టుకుంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో టెస్టు సిరీస్ క్లీన్‌స్వీప్.. ఇది చాలాదన్నట్లు ఆస్ట్రేలియాపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ పరాభవం. టీమ్‌ఇండియా టెస్టు టీమ్‌పై తీవ్ర ప్రభావం చూపింది. ఫలితంగా రోహిత్, కోహ్లీ, అశ్విన్ రూపంలో నిష్క్రమణ పర్వం. వీరి లోటును భర్తీ చేసేందుకు యువ క్రికెటర్లు సాయి సుదర్శన్, నితీశ్‌కుమార్‌రెడ్డి, సుందర్, జైస్వాల్ సదా సిద్ధంగా ఉండగా, కెప్టెన్సీతో పాటు బ్యాటర్‌గా గిల్ ఏ మేరకు సత్తాచాటుతాడు అనేది ప్రశ్నగా మారింది. మరో రెండు రోజుల్లో ఇంగ్లండ్‌తో మొదలయ్యే టెస్టు సిరీస్ గిల్‌కు ఒక రకంగా 'లిట్మస్ టెస్టు' లాంటింది.కెప్టెన్ గిల్:దేశవాళీతో పాటు ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహించిన గిల్‌కు అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్‌గా అంతగా అనుభవం లేదు. టీమ్‌ఇండియాకు ఐదు టీ20 మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా వ్యవహరించిన గిల్‌కు ఇంగ్లండ్ టెస్టు సిరీస్ కత్తిమీద సాము లాంటిదే. ఎప్పుడు ఎలా మారుతుందో తెలియని ఇంగ్లండ్ వాతావరణ పరిస్థితుల్లో డ్యూక్ బంతులు చేసే స్వింగ్‌ను తట్టుకోవడం అంతగా అనుభవం లేని భారత బ్యాటర్లకు విషమ పరీక్షే. బజ్‌బాల్‌తో ఇప్పటికే టెస్టు క్రికెట్‌ను దూకుడుగా మార్చేసిన ఇంగ్లండ్‌ను సొంతగడ్డపై నిలువరించాలంటే గిల్ స్థాయికి మించి పోరాడాల్సిందే. దూకుడును మరో స్థాయికి తీసుకెళ్లిన విరాట్‌కోహ్లీని ఇంకా మరిచిపోని భారత అభిమానులు..గిల్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు.రోహిత్ లాంటి స్టయిల్ బ్యాటింగ్‌కు తోడు కోహ్లీ లాంటి దూకుడు గిల్‌లో చూడాలనుకుంటున్నారు. ఓవైపు తన కెప్టెన్సీ నైపుణ్యంతో సెషన్ సెషన్‌కు మారే ఆటతీరును అంచనా వేస్తూ ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ బ్యాటింగ్‌లో రాణించడం గిల్‌కు శక్తికి మించిన పనే! ఇప్పటి వరకు ఇంగ్లండ్‌లో 3 టెస్టులు ఆడిన గిల్ 6 ఇన్నింగ్స్‌ల్లో చేసిన అత్యుత్తమ స్కోరు 28 పరుగులే కావడం గమనార్హం. ఇందులో 42 శాతం స్పిన్నర్ల బౌలింగ్‌లో పరుగులు వస్తే..31 శాతం పేసర్ల నుంచి వచ్చాయి. కీలకమైన పరివర్తన దశలో పగ్గాలు అందుకున్న గిల్‌కు ఇంగ్లండ్ పిచ్‌లు పరీక్ష పెట్టబోతున్నాయి.

## నాకూ ఫ్యామిలీ ఉంది.. డబ్బులు సంపాదించాలి..

# టెస్ట్ క్రికెట్‌పై బుమ్రా ఆసక్తికర వ్యాఖ్యలు

గతంలో టెస్ట్ క్రికెట్ అంటే ఎంతో గౌరవం ఉండేది. సుదీర్ఘ ఫార్మాట్‌లో సత్తా చాటిన వారినే ఉత్తమ క్రికెటర్లుగా పరిగణించేవారు. క్రమం తప్పకుండా టెస్ట్ మ్యాచ్‌లు జరుగుతుండేవి. అయితే ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ దాదాపుగా తగ్గిపోయింది. టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ పెంచేందుకు ఐసీసీ (%×జజ%) ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం పెద్దగా ఉండడం లేదు. ప్రముఖ ఆటగాళ్లు కూడా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించేస్తున్నారు.తాజాగా టీమిండియా స్టార్స్ అయిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కూడా టెస్ట్ క్రికెట్ ఆడేందుకు కాస్త వెనకడుగు వేస్తున్నాడు. త్వరలో ప్రారంభం కాబోతున్న ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండలేనని తేల్చేశాడు. తాజాగా మాజీ ఆటగాడు దినేష్ కార్తీక్‌తో మాట్లాడిన బుమ్రా టెస్ట్ క్రికెట్‌పై తన మనసులో మాటలను బయటపెట్టాడు. టెస్ట్ క్రికెట్ ఆడాలా, వద్దా అనే విషయంలో ప్రతి




ఒక్కరికీ స్వేచ్ఛ ఉండాలని అన్నాడు.'టెస్ట్ క్రికెట్‌ను వదిలేయాలనుకునే వారి నిర్ణయాన్ని గౌరవించాలి. రెడ్ బాల్ క్రికెట్‌లోని ఒత్తిడిని తప్పుకోవడం ఉత్తమం. టెస్ట్ క్రికెట్‌లో బౌలర్లు మరింత ఒత్తిడిని ఎదుర్కొంటారు. బౌలర్లు బ్యాట్ వెనుక దాక్కోలేరు. ఎంతో శ్రమ పడాల్సి ఉంటుంది. మనకూ కుటుంబాలు ఉన్నాయి. వారి కోసం డబ్బులు సంపాదించాలి. ఎవరైనా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తే వారిని జడ్జ్ చేయడం ఆపాలి. అయితే టెస్ట్ క్రికెట్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిస్తే మీకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం లభిస్తుంది' అని బుమ్రా అన్నాడు. కొన్ని రోజుల క్రితం కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్ గురించి ఇలాంటి చేశాడు.

# లండన్‌లోని కోహ్లీ నివాసానికి వెళ్లిన శుభ్‌మన్ గిల్, పంత్

డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో తొలి సిరీస్‌కోసం భారత జట్టు పక్కాగా సిద్ధమవుతోంది. ఇంగ్లండ్‌తో జూన్ 20న జరుగబోయే తొలి టెస్టులో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది శుభ్‌మన్ గిల్ సేన. ఇప్పటికే ఆటగాళ్లంతా ఇంగ్లండ్ చేరుకున్నారు. సిరీస్ ఆరంభానికి సమయం దగ్గరపడుతుండటంతో జట్టు ఆటగాళ్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో లండన్‌లోని భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ నివాసానికి పలువురు స్టార్ క్రికెటర్లు వెళ్లినట్లు తెలిసింది. టెస్ట్ కెప్టెన్ శుభమన్ గిల్, వైస్ కెప్టెన్ రిషభ్ పంత్, పేసర్ మహ్మద్ సిరాజ్‌తో పాటు పలువురు ఆటగాళ్లు కోహ్లీ ఇంటికి వెళ్లినట్లు తెలిసింది. వీరికి కోహ్లీ ఫ్యామిలీ ప్రత్యేక ఆతిథ్యం ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.భారత్, ఇంగ్లండ్‌ల మధ్య ఐదు టెస్టుల సిరీస్‌కు మరో రెండు రోజులే ఉంది. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో ఇరుజట్ల మధ్య తొలి టెస్టు జరుగనుంది. డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో ఇరుజట్లకు ఇది మొదటి సిరీస్. రాహుల్



ద్రవిడ్సారథ్యంలో చివరిసారిగా 2007లో ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ విజేతగా నిలిచిన టీమిండియా.. ఈసారి ట్రోఫీ కొల్లగొట్టాలనే కసితో ఉంది. దాంతో, ఇరుజట్ల మధ్య హోరాహోరీ పోరు ఖాయం అనిపిస్తోంది. ఇక ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లండ్ నుంచి హుటాహుటిన స్వదేశం వచ్చిన గంభీర్ త్వరలోనే జట్టుతో కలవనున్నారు.

# రూ.3 వేలతో ఏడాదంతా ప్రయాణం

## కొత్త ఫాస్టాగ్ పాలసీని తీసుకొచ్చిన కేంద్రం

వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైవేలపై ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కొత్త ఫాస్టాగ్ పాలసీని తీసుకొచ్చింది. అన్ని రహదారులపై ప్రతిసారీ టోల్‌ట్యాక్స్ చెల్లించాల్సిన పనిలేకుండా ఒకేసారి ఏడాదికి చెల్లించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌నుతీసుకొచ్చింది. ఈ పాస్ ద్వారా వాహనదారులు రూ. 3వేలు చెల్లించి ఏడాదంతా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించొచ్చు.ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్‌లో పంచుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ వార్షిక పాస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఏడాదిపాటు లేదా




200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతాయని వెల్లడించారు. కార్లు, వ్యాన్లు వంటి నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ పాస్ యాక్టివేషన్ కోసం త్వరలోనే లింక్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు నితిన్ గడ్కరీ వెల్లడించారు. రాజ్‌మార్గ్ యాప్‌తోపాటు వెబ్‌సైట్లలో ఈ లింగ్‌వస్తుందన్నారు.

# ఎంఎస్‌ఎంఈ పాలసీ హుళక్కే!

హైదరాబాద్, : రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ)లకు సంబంధించిన కొత్త పాలసీని అమలు చేయకుండా ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను డైలమాలోకి నెట్టింది. ఎంఎస్‌ఎంఈ-2024 పాలసీ మార్గదర్శకాల ఫైలును సచివాలయం నుంచి తిరుగు టపాలో మళ్లీ పరిశ్రమల శాఖకే చేరింది. గతంలో బీఆర్‌ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన 'టీఎస్-ఐపాస్' చట్టంలోని అంశాలనే స్వల్ప మార్పులతో కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీలో చేర్చారు. ఇది అమల్లోకి రావాలంటే ప్రభుత్వం తగిన మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులివ్వాలి. కానీ 8 నెలలు దాటినా కాలేదు.ఉద్దేశపూర్వక జాప్యమే?ఎంఎస్‌ఎంఈ పాలసీని అమలు చేస్తే పరిశ్రమలకు అనుమతులు, సబ్సిడీలు ఇవ్వాల్సి వస్తుంది. అందుకే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆ పాలసీని జాప్యం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. నిధుల కొరత వల్ల పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించే పరిస్థితి లేనందునే ఈ విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. రూ. 3 లక్షల్లోపు పెట్టుబడితో చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టుకునేవారికి 'యువ వికాసం' పథకం కింద 60 నుంచి 80% వరకు రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అలా ఆ పథకాన్ని కొంత కాలంపాటు అమలు చేసి ఎంఎస్‌ఎంఈ పాలసీని ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించబోతున్నదని, అందుకే మార్గదం



ర్శకాల ఫైలులో పురోగతి లేదన్న ప్రచారం జరుగుతున్నది. కానీ యువ వికాసానికి, ఎంఎస్‌ఎంఈ పాలసీకి చాలా తేడా ఉన్నది. ప్రభుత్వం ఈ రెండింటికీ ముడిపెట్టి పారిశ్రామిక రాయితీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని పలువురు విమర్శిస్తున్నారు.పడకేసిన పరిశ్రమల శాఖ దేశంలో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో 95 శాతానికిపైగా రూ. 10 కోట్లలోపు పెట్టుబడితో కూడిన ఎంఎస్‌ఎంఈలే. రాష్ట్రంలో ఇలాంటి పరిశ్రమల ఏర్పాటుకు టీజీఐఐసీతోపాటు పరిశ్రమల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. భారీ పరిశ్రమలకు క్యాబినెట్ ద్వారా అనుమతులు మంజూరవుతాయి. కాగా, కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీకి మార్గదర్శకాలు వచ్చేదాకా ప్రస్తుత పాలసీనే కొనసాగించాల్సి ఉంటుంది. అయినప్పటికీ పాత పాలసీకి అనుగుణంగా అనుమతులు ఇవ్వడాన్ని పరిశ్రమల శాఖ అధికారులు నిలిపివేశారు. ప్రోత్సాహకాల్లో చేసిన మార్పులనే కారణంగా చూపుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రామోజీ ఫిలిం సిటీ భయానక ప్రదేశం
## జీవితంలో అక్కడికి వెళ్లనన్న కాజోల్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ అగర్వాల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు సౌత్ లో ఒకటి రెండు సినిమాల్లో మాత్రమే నటించింది. కాకపోతే కాజోల్ నటించిన హిందీ చిత్రాలు తెలుగులో డబ్ అయి దక్షిణాది ప్రేక్షకుల్లోనూ ఆమెకి మంచి గుర్తింపు వచ్చేలా చేశాయి. 1992 నుంచి కాజోల్ బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ వచ్చింది.స్టార్ హీరోలు షారుక్ ఖాన్, అజయ్ దేవగన్ సరసన ఎక్కువ సినిమాలు చేసింది. షారుఖ్ ఖాన్ %-% కాజోల్ ఆన్ స్క్రీన్ పెయిర్ కు అప్పట్లో ఎంత క్రేజ్ ఉండేదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీరి కాంబినేషన్ లో వచ్చిన బాజీగర్, డూప్లికేట్, దిల్ వాలే దుల్హానియా లే జాయేగి, కుచ్ కుచ్ హెూతా హై, కబీ ఖుషి కబీ గమ్, కహెూ నా హెూ, రబ్ నే బనాది జోడి వంటి చిత్రాలు ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయాయి.దక్షిణాది ప్రేక్షకులను 'మెరుపు కలల' అనే చిత్రంతో పలకరించింది. ఇందులో అరవింద్ స్వామి, ప్రభు దేవాలతో కలిసి నటించింది. ఈ చిత్రం తర్వాత చాలా గ్యాప్ తీసుకొని ధనుష్ 'రఘువరన్ బీటెక్ 2' చిత్రంలో కీలక పాత్ర పోషించి ఆకట్టుకుంది. సెకండ్ ఇన్నింగ్స్‌లోను కాజోల్ అదరగొడుతుంది. త్వరలో మా అనే సినిమాతో పలకరించనుంది .జూన్ 24 ఈ చిత్రం థియేటర్స్‌లోకి రానుండగా, ఈ సందర్భంగా పలు ఇంటర్వ్యూలో పాల్గొంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తుంది. తాజాగా హైదరాబాద్ లో ఉన్న రామోజీ ఫిలిం సిటీ గురించి ఆసక్తికర కామెంట్ చేసింది కాజోల్. అదొక భయంకర ప్రదేశమని జీవితంలో మళ్ళీ అక్కడికి వెళ్లాలని అనుకోవట్లేదు అని చెప్పుకొచ్చింది.తాను నటించిన ఓ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరగ్గా.. ఆ సమయంలో తాను నెగిటివ్ వైబ్స్ ఎదుర్కొన్నానని కాజోల్ చెప్పుకొచ్చారు. కొన్ని ప్రదేశాలు భయపెట్టాయి. వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని అనుకున్నారు. జీవితంలోమరోసారి రామోజీ ఫిల్మ్ సిటీ వెళ్లాలనుకోలేదని ఆమె అన్నారు. అంతే కాదు.. రామోజీ ఫిల్మ్ సిటీని ప్రపంచంలోనే అత్యంత భయానక ప్రదేశాలలో ఒకటిగా వర్ణిస్తూ కామెంట్ చేసింది కాజోల్. మరి కాజోల్ ని అంతలా భయపెట్టిన సంఘ టన ఏంటది మాత్రం రివీల్ చేయలేదు. కాగా, ఇక కాజోల్ అజయ్ దేవగణ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే .వీరికి ఇద్దరు పిల్లలున్నారు.

# క్యాన్సర్ బారిన పడిన నటి.. లేటెస్ట్ లుక్ చూసి షాక్



ఎ ప్రముఖ నటి హీనా ఖాన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు.ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటూ ఉంటుంది. ఎంతో సంతోషంగా సాగుతున్న ఆమె జీవితంలోకి అనుకోకుండా క్యాన్సర్ మహమ్మారి వచ్చింది. హీనా గత కొద్ది రోజులుగా బ్రెస్ట్ క్యాన్సర్ స్టేజ్ 3తో పోరాడుతున్న సంగతి తెలిసిందే. చాలా రోజులుగా ఈ సమస్యకు చికిత్స తీసుకుంటుంది. ఎప్పటికప్పుడు తన ఆరోగ్య పరిస్థితి గురించి షేర్ చేస్తుంది. ఇదివరకే కిమోథేరపీ చికిత్స కారణంగా ఆమె జుట్టును కూడా కోల్పోయింది. ఆ తర్వాత తన కనుబొమ్మలను కూడా కోల్పోయింది. ఇందుకు సంబంధించిన ఫోటోలను తన ఇన్ స్టాలో షేర్ చేసింది హీనా ఖాన్.కీమోథెరపీ చికిత్సలో భాగంగా నా కనురెప్పలు రాలిపోయాయి. నా వెంట్రుకలన్నీ రాలిపోయినప్పటికీ ఈ ఒక్క కనురెప్ప నాకు స్ఫూర్తినిస్తుంది. నేను షూట్ కోసం కనురెప్పలు ధరించవలసి వచ్చింది అంటూ కొద్ది రోజుల క్రితం ఓ పోస్ట్ పెట్టింది. ఇక తలపై జుట్టు లేకుండా గుండు చేయించుకున్న ఫోటోను కూడా షేర్ చేసింది. క్యాన్సర్ చికిత్స కారణంగా జుట్టు ఊడిపోతున్నందున గుండు చేయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్ట్‌లో ఆమె ఈ వ్యాధిని ధైర్యంగా ఎదుర్కొంటాను, త్వరలోనే కోలుకుంటాను అని తెలిపారు. అయితే, ఈ పోస్ట్‌పై నెటిజన్లు ఆమెపై విమర్శలు చేయడం ప్రారంభించారు, ముఖ్యంగా ఆమె గోర్లకు నెయిల్ పాలిష్ వేసుకున్నట్లు కనిపించడంతో ఈ సమయంలో అవసరమా అంటూ ట్రోల్ చేశారు. దీనిపై హీనా ఖాన్ స్పందిస్తూ, క్యాన్సర్ చికిత్స వల్ల నా గోర్లు మారిపోయాయి, అందుకే గోర్లకు నెయిల్ పాలిష్ వేసినట్లు చెప్పుకొచ్చారు.తాజాగా హీనా ఖాన్ తన పేజ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో నైట్ డ్రెస్ ధరించి రెండు చిన్న పిలకలు వేసుకొని క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇచ్చింది. ఏడాదిన్నర తర్వాత నా జుట్టుని పిగ్‌టైల్స్‌లో పెట్టాను.నేను నా జట్టుని ఎంత మిస్ అయ్యానో మాటలలో వర్ణించలేను.వెయిటింగ్.. వన్ డే ఎట్ ఏ టైమ్.. ఉఫ్.. చిన్న పిలకలు అంటూ పోస్ట్ పెట్టింది. నెటిజన్లు ఈ నటి పోరాటాన్ని ప్రశంసిస్తూ, వారిని మద్దతు తెలుపుతున్నారు. అయితే, కొంతమంది నెగిటివ్ కామెంట్లు చేయడం చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రోలింగ్ చేయడం తప్పు. ఈ సమయంలో ఆమె ధైర్యాన్ని, పోరాటాన్ని ప్రశంసించాలి, వారి వ్యక్తిగత విషయాలను గౌరవించాలి అని కామెంట్స్ రూపంలో కొందరు నెటిజన్స్ రాసుకొస్తున్నారు.

# పరాజయాల్లో డబుల్ హ్యాట్రిక్



త్రిష కృష్ణన్ కెరీర్ కు ఫుల్ స్టాప్ పడిందని అందరూ అనుకుంటున్న సమయంలో ఫినిక్స్ పక్షిలా ఉవ్వెత్తున పైకి లేస్తూ వస్తోంది. నాలుగు పదుల వయసులోనూ క్రేజీ ప్రాజెక్ట్స్ ను అందిపుచ్చుకుంటూ తన అభిమానులను అలరిస్తోంది. విజయ్ సేతుపతి '96' సినిమాలో కొత్త త్రిషను చూశారు సినీ జనం. ఆమె అభిమానులు సైతం త్రిషలోని ఆ క్యూట్ యాంగిల్ ను చూసి అవాక్కయ్యారు. మళ్ళీ మరోసారి ఆమెను ఆరాధ్యదేవతగా కొలవడం మొదలు పెట్టారు. అలా త్రిష తిరిగి లైమ్ లైట్ లోకి వచ్చేసింది. ఈ మధ్య కాలంలో ఇంత లాంగ్ రన్ కెరీర్ ను ఎంజాయ్ చేసిన హీరోయిన్లు పెద్దంతగా కనబడటం లేదు ప్రముఖ దర్శకుడు మణిరత్నం ) తెరకెక్కించిన 'పొన్నియన్ సెల్వన్' రెండు భాగాలలోనూ త్రిష కీలక పాత్రలను పోషించింది. ఐశ్వర్యారాయ్, ఐశ్వర్య లక్ష్మీ, శోభిత దూళిపాళ్ల తదితరులు ఇందులో నటించినా... వీరందరి కంటే త్రిష పాత్రకే అత్యధిక ప్రాధాన్యం ఆ రెండు భాగాల్లోనూ ఉంది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఘన విజయం సాధించకపోయినా... ఫర్వాలేదనిపించింది. అయితే... ఆ తర్వాత వరుసగా త్రిష పరాజయాలనే చవిచూస్తూ వచ్చింది. 'పొన్నియన్ సెల్వన్ -2' తర్వాత వచ్చిన థ్రిల్లర్ మూవీ 'ది రోడ్' పరాజయం పాలైంది. ఉమెన్ సెంట్రిక్ గా తెరకెక్కిన ఈ సినిమా త్రిషకు ఎలాంటి గుర్తింపు తెచ్చిపెట్టలేదు. ఆ తర్వాత వచ్చిన దళపతి విజయ్ 'లియో' సైతం త్రిషను నిరాశ పర్చింది. విజయ్ కు ఉన్న ఫ్యాన్ బేస్ కారణంగా మూవీకి ఓపెనింగ్స్ వచ్చినా... అది కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. విజయ్ మరో సినిమా 'గోట్'లో త్రిష అతిథిపాత్రలో మెరిసింది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో ఫర్వాలేదనిపించింది కానీ ఆ విజయాన్ని త్రిష ఖాతాలో వేయలేదు. ఇక ఆ తర్వాత మలయాళ చిత్రం 'ఐడెంటిటీ'లో త్రిష కీలక పాత్రను పోషించింది. ఇది కూడా ఎబౌ ఏవరేజ్ మూవీగానే ఉండిపోయింది. దీని తర్వాత అజిత్ హీరోగా నటించిన రెండు సినిమాల్లో త్రిష నటించింది. అందులో మొదటిది 'విడుముయార్చి' కాగా రెండోది 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. బ్యాక్ టు బ్యాక్ వచ్చిన ఈ రెండు సినిమాలు అభిమానులను ఆకట్టుకోవడంలో విఫలమయ్యాయి. దాంతో ఈ యేడాది వచ్చిన మూడు సినిమాలూ త్రిషకు బ్యాడ్ ఎక్స్ పీరియన్స్ నే ఇచ్చాయని చెప్పాలి.ఈ యేడాది త్రిష నటించిన నాలుగో చిత్రంగా ఇటీవలే 'థగ్ లైఫ్' వచ్చింది. కమల్ హాసన్ తోనూ, శింబుతోనూ గతంలో త్రిష సినిమాలు చేసింది. అలానే మణిరత్నం తోనూ 'పొన్నియన్ సెల్వన్' చేసింది. అయితే ఈ అందరూ మళ్లీ కలిసి చేసిన 'థగ్ లైఫ్' కూడా ఘోర పరాజయం పాలైంది. దాంతో త్రిష ఫ్లాప్స్ లో హ్యాట్రిక్ పూర్తి చేసినట్టు అయ్యింది. ఈ యేడాది ఆమెకు ఇది వరుసగా నాలుగో పరాజయం.సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. షూటింగ్ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమా ఇప్పటికే విడుదల కావాల్సింది కానీ ఆలస్యమైపోయింది. ఎప్పుడు విడుదల అయ్యేది ఇంకా మేకర్స్ రివీల్ చేయలేదు. మరి 'విశ్వంభర' తో త్రిష తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతుందో లేదో చూడాలి.

# యష్ గొప్ప మనసు.. ఆమెకోసం షూటింగ్
## లోకేషన్‌ని ముంబైకి షిఫ్ట్ చేసిన నటుడు



'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్?' (%ుశీఞఱ%). యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే యష్ బర్త్‌డే పీక్ అంటూ గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికగా నయనతారతో పాటు బాలీవుడ్ నటి కియారా అద్వానీ నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా చేస్తున్నప్పుడే కియార గర్భవతి కావడంతో.. తాను చేస్తున్న అన్ని సినిమాల షూటింగ్‌లను వరుసుగా కంప్లీట్‌గా చేసుకుంది ఈ భామ.. భవిష్యత్తులో కూడా ఏ ప్రాజెక్ట్‌ను ఒకే చేయలేదు.అయితే కియార గర్భవతి కావడంతో..'టాక్సిక్?' సినిమాలో తన పార్ట్ షూటింగ్ త్వరగా పూర్తవ్వడం కోసం యష్ తన లోకేషన్‌ని బెంగళూరు నుంచి ముంబైకి షిఫ్ట్ చేసుకున్నడంటా.. దీంతో మేకర్స్ కియారా %-% యష్‌ల మధ్య వచ్చే సన్నివేశాలను త్వరగా షూట్ చేసి కంప్లీట్ చేసినట్లు శాండల్‌వుడ్ మీడియా చెప్పుకొచ్చింది. అయితే ఒక నటి కోసం తన షూటింగ్ లోకేషన్‌నే మార్చిన యష్‌పై ప్రశంసలు వెల్లువెత్తుత ున్నాయి. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# ఒకే కారులో విజయ్ దేవరకొండ, రష్మిక
## ఇంత కన్నా ఏం ఆధారాలు కావాలి







టాలీవుడ్‌లో హాట్ రూమర్ కపుల్‌గా నిలిచారు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా. వీరిద్దరు కలిసి గీత గోవిందం (2018) , డియర్ కామ్రేడ్ (2019) చిత్రాలలో నటించారు. ఈ సినిమాల సమయంలో వారిద్దరి మధ్య ప్రేమ పుట్టిందని, త్వరలో పెళ్లి చేసుకోవడం ఖాయం అని జోస్యాలు చెబుతున్నారు. వారి రిలేషన్ గురించి ఎన్ని ప్రచారాలు జరుగుతున్నా ఇంతవరకు స్పందించింది లేదు. అయితే రష్మిక ఇటీవల 'కుబేర' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ గురించి మాట్లాడుతూ, నేను అతని దగ్గర ఉన్నవన్ని తీసుకుంటాను అని చెప్పి అభిమానులలో అనేక సందేహాలు కలిగించింది.ఇక ఇదిలా ఉంటే తాజాగా విజయ్ దేవరకొండ, రష్మిక ఒకే కారులో ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు పక్కనే పక్కనే కూర్చొని కనిపించారు. ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ఈ దృశ్యం కెమెరాకి చిక్కింది. ముంబై ఎయిర్‌పోర్టు వద్ద వీరిద్దరూ ఒకే కారులో ప్రయాణించటం కెమెరాల కంటపడడంతో వీడియో వైరల్ అయింది. తొలుత విజయ్ ఎయిర్‌పోర్టు నుంచి బయటకు రాగా, కొంత సేపటికే రష్మిక కూడా అదే కారులో ఎక్కి కూర్చున్నారు. దీంతో ఇద్దరి మధ్య రిలేషన్ ఉన్నట్టు మళ్లీ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లు అయ్యింది.ఇటీవలి కాలంలో పలు ఈవెంట్లకు వీరిద్దరూ ఒకే చోట కనిపించడం, ఒకరిపై మరొకరు ప్రశంసలు కురిపించడం వంటి ఘటనలు ఇప్పటికే సినీవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాగా, రష్మిక నటించిన తాజా చిత్రం 'కుబేర' జూన్ 20న విడుదల కానుంది.మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా రష్మిక ముంబై వెళ్లి ఉంటుంది. ఇక విజయ్ దేవరకొండ కూడా తన తదుపరి చిత్ర పనులతో బిజీగా ఉండగా, ఆ మూవీ పనుల కోసం ముంబై వెళ్లాడా అని ముచ్చటించుకుంటున్నారు. ఏది ఏమైన తొలిసారి వీరిద్దరు ఇలా జంటగా కనిపించడంతో ఆ పిక్స్, వీడియోలు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి.

# మానుషి సినిమా వివాదం.. సెన్సార్ బోర్డుపై కేసు
## వేసేందుకు వెట్రిమారన్‌కు అనుమతినిచ్చిన హైకోర్టు



నేషనల్ అవార్డు విన్నర్.. తమిళ దర్శకుడు వెట్రిమారన్ నిర్మాణంలో వస్తున్న 'మానుషి' సినిమా ప్రస్తుతం వివాదం ఎదుర్కోంటున్న విషయం తెలిసిందే. వెట్రిమారన్ నిర్మించిన ఈ సినిమాకు జి. రవీంద్రనాథ్ దర్శకత్వం వహించారు. ఆండ్రియా జెరెమియా ప్రధాన పాత్రలో నటించారు. అయితే ఈ సినిమా విడుదలకు సంబంధించి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించింది. కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు ఉన్నాయని, వాటిని తొలగిస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని సెన్సార్ బోర్డు పేర్కొంది.అయితే సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వెట్రిమారన్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సెన్సార్ బోర్డు తన సినిమాపై నిరంకుశంగా వ్యవహరిస్తోందని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కేసులో వెట్రిమారన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, సినిమాకు సెన్సార్ బోర్డు ఆమోదం నిరాకరించడం భావ ప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమని తెలిపారు. కొన్ని సీన్లను అభ్యంతరకరంగా భావించి, వాటిని తొలగించమని అడగడం సృజనాత్మక స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని వాదించారు. అయితే ఈ పిటిషన్‌ని విచారించిన మద్రాస్ హైకోర్టు వెట్రిమారన్‌కి అనుకులంగా తీర్పునిచ్చింది. ఒకవేళ సెన్సార్ బోర్డు మానుషి సినిమాకు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరిస్తే.. వెట్రిమారన్ సెన్సార్ బోర్డుపై కేసు వెసుకోవచ్చని సంచలన తీర్పును వెలువరించింది. మరోవైపు ఈ కేసును తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా వేసింది.సాధారణంగా సెన్సార్ బోర్డు ఆమోదించకపోతే, దర్శక నిర్మాతలు రివైజింగ్ కమిటీని ఆశ్రయిస్తారు. అక్కడ కూడా ఫలితం లేకపోతే, ట్రిబ్యునల్ కు వెళ్తారు. అయితే, వెట్రిమారన్ నేరుగా హైకోర్టును ఆశ్రయించడంతో కేసు మరో మలుపు తిరిగింది. మరోవైపు ఈ కేసు తీర్పు సినిమా రంగంలో సెన్సార్ షిప్ నిబంధనలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# సందీప్ కిషన్ ఇంట్లో విషాదం. నానమ్మ కన్నుమూత



తెలుగు యువ నటుడు సందీప్ కిషన్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన నానమ్మ శ్రీపాదం ఆగ్నేసమ్మ (88) సోమవారం అర్ధరాత్రి కన్నుమూశారు. విశాఖపట్నంలోని జ్ఞానాపురం, సిరిల్ వీధిలో నివసించిన ఆగ్నేసమ్మ, ఒక రిటైర్డ్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ఎంతోమంది పేద పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, వారికి అండగా నిలిచారు. స్థానికంగా ఆమెకు మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. మంగళవారం విశాఖపట్నంలోని సెయింట్ పీటర్స్ కేథడ్రల్ చర్చి సెమెట్రీలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సందీప్ కిషన్ హాజరై తన నానమ్మకు కడసారి నివాళు లర్పించారు. సందీప్ కిషన్ తన మామ, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఛోటా కే నాయుడుతో కలిసి అంతిమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నానమ్మ పాడె మోసిన సందీప్ కిషన్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.నానమ్మ మరణంపై సందీప్ కిషన్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా భావోద్వేగ పోస్ట్ పంచుకున్నారు. "నిన్న మేము మా నానమ్మను కోల్పోయాము. మా తాతయ్య కృష్ణం నాయుడు షిప్ ఆర్కిటెక్ట్ అయితే, నానమ్మ ఆగ్నెస్ వైజాగ్‌లో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. 1960ల నాటి వారి మతాంతర ప్రేమ ఒక సినిమా కథలాంటిది. లవ్ యూ నానమ్మ అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, సినీ ప్రముఖులు, అభిమానులు సందీప్ కిషన్‌కు ధైర్యం చెబుతూ సంతాపం తెలియజేస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861